www.andhrajyothy.com
viziayanagaram
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16
విజయనగరం
గురువారం 3 ఆగస్టు 2017





జిల్లాలో 1.25 లక్షల మరుగుదొడ్లు

- 336 గ్రామ పంచాయతీల్లో నిర్మాణం
- అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు
- కలెక్టర్ వివేక్ యాదవ్

16లో

- పట్టణంలో భారీ వర్షం
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- ఇళ్లలోకి వర్షపు నీరు
- మార్కెట్‌లోకి భారీగా చేరిన వరద

విజలనగరం



చేపల మార్కెట్‌లో చేరిన వరదనీటిలో వ్యాపారుల పాట్లు



మార్కెట్ రోడ్డులో పార్కింగ్‌లో ఉంచిన వాహనాలు మునిగిన దృశ్యం



వృద్ధురాలి తిప్పలు

విజయనగరం (ఆంధ్రజ్యోతి)

విజయనగరం...వి‘జల’నగరంగా మారింది. బుధవారం కురిసిన భారీ వర్షంతో పట్టణం జలమయమైంది. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. ఎక్కడికక్కడే నీరు నిలిచిపోయింది. కాలువలు పొంగిపొర్లాయి. మురుగు నీరు రహదారులపై ప్రవహించింది. భారీ వర్షం.. వరి నారుకు ఊపిరినివ్వగా.. పట్టణ ప్రాంతాలు, పల్లపు ప్రాంతాల్లో ఉండే జనానికి మాత్రం ఇబ్బందులు సృష్టించింది. వర్షం అధికంగా కురిసినప్పుడల్లా జిల్లాలో విభిన్న పరిస్థితులు సాక్షాత్కరించడం పరిపాటిగా మారింది. ముఖ్యంగా విజయనగరం పట్టణం - మిగతా 14లో

లక్ష్యం కోసం చదవండి!

- మార్కులు, ర్యాంకుల కోసం కాదు
- సివిల్స్ మూడో ర్యాంకర్ గోపాలకృష్ణ

16లో



విద్యార్థినుల అదృశ్యం



అదృశ్యమైన విద్యార్థినులు(ఫైల్)

- ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఘటన
- నలుగురు బాలికల ఆచూకీ కోసం ముమ్మర గాలింపు
- కొత్తవలసలో కలకలం

(కొత్తవలస రూరల్)

వియ్యంపేటలోని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల-కళాశాల(బాలికల)లో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న నలుగురు విద్యార్థినులు అదృశ్యమయ్యారు. పోలీసులు, కళాశాల సిబ్బంది తెలిపిన వివరాల మేరకు... కె.దమయంతి, ఆర్.హర్మిల దేవి, పి.లావణ్య, ఎస్.స్వాతి అనే విద్యార్థినులు ఈ గురుకుల పాఠశాలలో చదువుతూ...ఇక్కడి హాస్టల్‌లో ఉంటున్నారు. బుధవారం ఉదయం నుంచి వీరు కళాశాలలో కనిపించడం లేదు. దీంతో సంబంధిత అధ్యాప కులు, సిబ్బంది ఉలిక్కిపడ్డారు. విద్యార్థినుల ఇళ్ల వద్ద, వారి బంధువుల ఊళ్లలో వెదికారు. సాయంత్రానికి తిరిగి వస్తారేమోనని ఎదురు చూశారు. అయినా విద్యార్థినుల జాడ లేకపోవడంతో కళాశాల ప్రిన్సిపాల్ టీఎం.ఫ్లోరెన్సీ, ఉపాధ్యాయులు కలిసి కొత్తవలస పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఐ లలిత, ఎస్‌ఐలు నీలకంఠం, ప్రశాంత్‌కుమార్‌లు - మిగతా 14లో

పేదల నెత్తిన బండ

- వంట గ్యాస్ సబ్సిడీ ఎత్తివేత
- ప్రతి నెలా రూ.4 పెంపు
- తొమ్మిది నెలల తర్వాత పూర్తిగా రాయితీ ఎత్తేయనున్న కేంద్రం
- పేద, మధ్య తరగతి ప్రజలపై భారమే



(శృంగవరపుకోట)

వంట గ్యాస్ (ఎల్‌పీజీ) సిలిండర్లపై రాయితీని ఎత్తివేయాలని కేంద్రం నిర్ణయించింది. ఒకే సారి కాకుండా ప్రతి నెలా ధర పెంచుతూ.. కొన్నాళ్లలో రాయితీకి స్వస్తి పలకనుంది. వచ్చే మార్చి నాటికి రాయితీని తొలగించేలా సిలిండర్ ధరను ప్రతి నెలా రూ.4 పెంచాలని కేంద్రం చమురు సంస్థలను ఆదేశించింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి ధర్మేంద్ర పధాన్ సోమవారం లోక్‌సభకు తెలిపారు. రాయితీ పూర్తిగా తొలగే వరకు లేదా - మిగతా 14లో

ఉద్యోగపర్వం సమస్యలపై.. నిరసన గళం



నిరసన ప్రదర్శన చేస్తున్న మున్సిపల్ వ్యాయామ ఉపాధ్యాయులు (ఫైల్‌ఫొటో)

● ఫ్యాపిటో ఆధ్వర్యంలో నేడు ధర్నా
● నాలుగు మున్సిపాల్టీల్లోని కార్యక్రమానికి హాజరు కావాలి: ప్రతినిధులు

(విజయనగరం టౌన్)

దీర్ఘకాలికంగా ఉన్న తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ ఉపాధ్యాయులు ఉద్యమ బాటపడుతున్నారు. అందుకు ఈ నెల మూడో తేదీ ముహూర్తంగా నిర్ణయించారు. ప్రభుత్వానికి, జిల్లా విద్యా శాఖాధికారులకు సమస్యలు పరిష్కరించాలని విన్నవించినా, స్పందించకపోవడం పట్ల ఈ నిర్ణయం తీసుకున్నామని ఉపాధ్యాయుల నుంచి వినిపిస్తోంది. మున్సిపల్ ఉపాధ్యాయులకు సంబంధించి ఉపాధ్యాయ సంఘాలు గతంలో కూడా కొన్ని డిమాండ్లు పెట్టినా అవి పరిష్కారానికి నోచుకోలేదు. అలాగే వారి కోసం ప్రత్యేక కార్యక్రమాలేవీ చేపట్టలేదు. దీనిపై ఏ ఒక్క సంఘమో కాకుండా ఉపాధ్యాయులు ఐక్యకార్యచరణ సమితి (ఫ్యాపిటో) ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే ఈ నెల మూడో తేదీన జిల్లాలోని నాలుగు మున్సిపాల్టీల్లో (విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, సాలూరు) ఉదయం 10.30 గంటలకు ఆయా మున్సిపల్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించి, ఆయా మున్సిపల్ కమిషనర్‌లకు వినతిపత్రాలు సమర్పించాలని నిర్ణయించారు. ఆగస్టు నెల తొలి వారంలో ప్రారంభించిన ఈ నిరసన కార్యక్రమాలను దశల వారీగా నిర్వహించేందుకు నిర్ణయించారు. అప్పటికీ ప్రభుత్వం సమస్యలపై స్పందించకపోతే భవిష్యత్తులో ఉద్యమాన్ని తీవ్రతరం చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. జిల్లాలో నాలుగు మున్సిపాల్టీలకు సంబంధించి మున్సిపల్ ఉపాధ్యాయులు సుమారు మూడు వేల వరకూ ఉన్నారు. వీరంతా వేర్వేరు ఉపాధ్యాయ సంఘాల్లో ఉన్నప్పటికీ సమస్యల పరిష్కారానికి సమష్టిగా జరుగుతున్న ధర్నాకి ఉపాధ్యాయులందరూ హాజరయ్యేలా ఫ్యాపిటో ఏర్పాట్లు చేస్తోంది..

డిమాండ్లు ఇవి..

మున్సిపల్ ఉపాధ్యాయులకు సంబంధించి పలు సమస్యలు దీర్ఘకాలికంగా ఉన్నప్పటికీ, ప్రస్తుతం కొన్ని ప్రధాన సమస్యలు పరిష్కారం కోరుతూ ఫ్యాపిటో నిరసన గళం విప్పుతోంది. అవి ఇలా..

- మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలి.
- మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీసు రూల్స్‌ని కొనసాగించాలి.
- పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులకు సంబంధించి పదోన్నతులు కల్పించాలి.
- ఏకీకృత సర్వీసు రూల్స్‌ని అమలు చేయాలి.
- మున్సిపల్ స్కూల్స్ పర్యవేక్షణకు మున్సిపల్ విద్యాశాఖాధికారులు, ఉప విద్యాశాఖాధికారులను నియమించాలి.
- మున్సిపల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గెజిటెడ్ హోదా కల్పించాలి.
- జీపీఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలి. ప్రధాన డిమాండ్లతో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఫ్యాపిటో సమావేశం

మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల మూడో తేదీ నుంచి దశల వారీగా నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలకు ఉపాధ్యాయుల ఐక్య కార్యచరణ సమితి (ఫ్యాపిటో) ప్రణాళిక సిద్ధం చేసింది.. ఈ మేరకు విజయనగరంలో బుధవారం ప్రత్యేకంగా సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో ఫ్యాపిటో ప్రతినిధులు ఎ.సదాశివరావు, కె.శేషగిరి, కె.శ్రీనివాసరావు, డి.ఈశ్వరరావు, బుకారీబాబు, బి.శ్రీనివాసరావు, ఆర్.లక్ష్మణరావు, అడ్డూరి పైడితల్లితో పాటు పలువురు ఫ్యాపిటో ప్రతినిధులు పాల్గొన్నారు.. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో ఉన్న ఉపాధ్యాయులతో పాటు, వివిధ ఉపాధ్యాయ సంఘాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న వారికి సమాచారం అందించారు. ఉదయం 10.30 గంటలకు ఆయా మున్సిపల్ కార్యాలయాల్లో జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు..

సమస్యలు పరిష్కరించాలి ..



మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి. దీర్ఘకాలికంగా పలు సమస్యలతో మున్సిపల్ ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలోని విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, సాలూరు మున్సిపాలిటీల్లో మూడు వేలకు పైగా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వీరంతా సమస్యల పరిష్కారానికి దీర్ఘకాలికంగా ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటై మూడేళ్లు కావస్తున్నా, సమస్యలు మాత్రం యథాతథంగా ఉన్నాయి. వాటి పరిష్కారం కోరుతూ ప్రభుత్వానికి విన్నవించాం. అయినా సమస్యలు పరిష్కారం కాలేదు. ఈ నేపథ్యంలోనే ఈ నెల మూడో తేదీ నుంచి నిరసన కార్యక్రమాలు చేపడుతున్నాం. దశల వారీగా మరిన్ని కార్యక్రమాలు నిర్వహణకు ఫ్యాపిటో ప్రణాళిక సిద్ధం చేసింది. జిల్లాలో గురువారం నిర్వహించే ధర్నాలో ఉపాధ్యా యులు పాల్గొని విజయవంతం చేయాలి..

- డి.ఈశ్వరరావు, ఫ్యాపిటో ప్రతినిధి

మీటరు రీడింగ్‌పై అవగాహన అవసరం

విశ్రాంత ఎలక్ట్రికల్ ఇంజనీర్ కృష్ణమూర్తి



(దాసన్నపేట)

విద్యుత్ మీటరు రీడింగ్ నమోదుపై వినియోగదారులు అవగహన కలిగి ఉండాలని ఈపీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ ఎం.కృష్ణమూర్తి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారుడు - మీటరు రీడర్ ఒప్పందంతో ప్రతి నెల తక్కువ రీడింగ్ రికార్డు చేయిస్తే కొన్ని నెలల తర్వాత కరెక్టు రీడింగ్ తీసే సందర్భాల్లో ఎక్కువ రీడింగ్ రావచ్చని చెప్పారు. ఎంఆర్‌ఐతో అప్‌లోడ్ చేసినవి బయటపడుతుందని తెలిపారు. ఎంఆర్ఐ డేటా కరెక్టుగా నెలవారీ రీడింగ్ వస్తే కరెక్టు రీడింగ్ ఉన్న వినియోగదారునికి మాల్‌ప్రాక్టీసు కింద కేసు నమోదు చేసి చలానా విధించవచ్చని తెలిపారు. డీపీఈ స్క్వాడ్ ద్వారా బిల్లులోని రీడింగ్, మీటరులోని ప్రస్తుత రీడింగ్ పరిశీలించి ఇటువంటి తప్పుడు రీడింగ్ ఉన్న వినియోగదారులపై ఫిర్యాదు నమోదు చేస్తారన్నారు. అన్ని ఎలక్ట్రానిక్ మీటర్లు ఇన్‌ఫ్రారెడ్‌మీటర్లతో సహా సైన్‌వేవ్ సాంప్లింగ్ ప్రిన్సిపల్స్‌తో పని చేస్తాయని తెలిపారు. ప్రతి సైన్‌వేవ్‌లో నాలుగు సాంప్లిస్‌తో మీటరు రీడింగ్ నమోదు చేస్తాయన్నారు. వినియోగదారుల ఇళ్లలోని గాని సర్వీసు లైన్స్‌లో గాని ఫాల్ట్ కండీషన్‌లో మీటర్లు అధిక వినియోగం నమోదు చేయవచ్చని, ఒక్కోసారి ఆగిపోతాయని చెప్పారు. ఎలక్ట్రానిక్ మీటరు పీసీబీలో పంపడం వల్ల కూడా అధిక రీడింగ్ వస్తుందన్నారు. అత్యధిక రీడింగ్ నమోదైనవి ఈ కారణంగా వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఇటువంటి ఫిర్యాదు మీటర్లు ఎంఆర్ఐ ఆప్‌లోడ్‌తో నిర్ధారించవచ్చని చెప్పారు. ఎంఆర్ఐ అప్‌లోడ్ కాకపోయినా ఎంఆర్‌టీ ల్యాబ్‌లో పరిశీలించి మీటరు పనితీరును నిర్ధారించి తప్పుడు మీటరును మార్చాల్సి ఉంటుందన్నారు. మీటరు లోపం ఉందని నిర్ధారణయితే మీటరు చాలెంజ్ ఫీజు, వంద రూపాయలు తిరిగి వినియోగదారుడు తరువాత బిల్లులో మినహాయించాలని తెలిపారు. మీటరు బాగా పని చేసినా గత నెలలో గాని , మీటరు కొత్తగా పెట్టిన తర్వాత వచ్చిన రీడింగ్ గాని ప్రాతిపధికన వినియోగదారునికి మీటరు ఆగిన కాలానికి బిల్ అసెస్ చేసి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఆ విధంగా వినియోగదారునికి న్యాయం జరిగేలా చూడాలని విశ్రాంత ఇంజనీర్ కృష్ణమూర్తి తెలిపారు.

ఆర్టీసీ చార్జీలు తగ్గాయోచ్..



మెట్రో బస్సుల్లో ప్రయాణించే వారికి అవకాశం

మెట్రో సర్వీసులకు వర్తింపు

మొత్తం 25 బస్సుల్లో ప్రయాణికులకు అవకాశం

విజయనగరం టౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ ఆర్టీసీ) కనీస ఛార్జిని తగ్గిస్తూ ఆ సంస్థ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. నెక్ రీజియన్ పరిధిలో విజయనగరం పట్టణానికి ఇది వర్తింపజేశారు. విజయనగరం పట్టణం నుంచి విశాఖకు వెళ్లే 20 మెట్రో బస్సులు, స్టీల్‌ప్లాంట్ నుంచి విజయనగరం పట్టణానికి వచ్చే బస్సులు, దీంతో పాటు ఐదు సిటీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు ఈ కనీస ఛార్జిని వర్తింపచేయనున్నారు. ప్రస్తుతం ఆర్టీసీలో కనీస ఛార్జి ఎనిమిది రూపాయలు ఉండగా, దీన్ని ఐదు రూపాయలు చేశారు. ఈ నేపథ్యంలో ప్రయాణికుడిపై మూడు రూపాయిల భారం తగ్గింది. ఉదాహరణకు విజయనగరం పట్టణం నుంచి విశాఖపట్టణం బయలుదేరే మెట్రో బస్సులో ప్రయాణించే వారికి విజయనగరం పట్టణంలోని వై జంక్షన్‌కు వెళ్లాలంటే కనీస ఛార్జి రూ.8 చెల్లించాల్సి ఉండేది. దీనిని రూ.ఐదుకు తగ్గించారు. అలాగే విజయనగరం పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి కోట, రింగురోడ్డు రైతుబజారు, కొత్తపేట నీళ్ల ట్యాంకు తదితర ప్రాంతాలకు సంబంధించి కనీస ఛార్జిని కూడా రూ. ఐదుగా నిర్ణయించినట్టు సమాచారం.. అయితే ఈ తగ్గింపు మిగతా బస్సులకు కూడా వర్తింప చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

పీడీ, భాషా పండితుల ఆప్‌గ్రేడేషన్ జాబితా సిద్ధం

డీఈవో అరుణకుమారి



విజయనగరం కలెక్టరేట్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పీఈటీలకు పదోన్నతిపై పీడీలుగా, అదే విధంగా భాషా పండి తుల అప్‌గ్రేడేషన్‌కు సంబంధించి అర్హులైన జాబితాను డీఈవో వెబ్‌సెట్‌లో పొందుపర్చామని జిల్లా విద్యాశాఖాధికారి అరుణకుమారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పీఈటీలకు, భాషా పండితులకు దీనిపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా గురువారం సాయంత్రం ఐదు గంటలులోగా తమ కార్యాలయానికి తెలియజేయాలని ఆమె కోరారు. అభ్యంతరాలు ఉంటే పరిశీలిస్తామని చెప్పారు.

నిరుపేద నిజాయితీ!

● దొరికిన పర్సు అప్పగింత



పర్సు ఇచ్చిన దీనమ్మకు రూ.2వేలు అందజేస్తున్న వైద్యాధికారి

రామభద్రపురం: సాలూరు పీహెచ్‌సీలో వైద్యాధికారిగా పని చేస్తున్న బంకురు అప్పలనాయుడు బాడంగి వెళ్తుండగా, స్థానిక బైపాస్ జంక్షన్ వద్ద ఉన్న చర్చి వద్ద పర్సును బుధవారం పోగొట్టుకున్నారు. ఈపర్సు సమీపంలో ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన దీనమ్మకు దొరికింది. వెంటనే ఆమె దానిని స్థానిక పోలీసుస్టేషన్‌లో అప్పగింగించింది. ఈ పర్సులో రూ. 9100 నగదుతో పాటు వైద్యాధికారికి చెందిన ఐడీ కార్డు, క్రెడిట్, డెబిట్‌కార్డులు ఉన్నాయి. ఐడీ కార్డు ఆధారంగా ఫోన్ చేయగా అప్పలనాయుడు పోలీస్ స్టేషన్‌కు వచ్చి తీసుకున్నారు. దీనమ్మ నిజాయితీని ఆయన మెచ్చుకుని పోలీసుల సమక్షంలో రూ. 2 వేలు బహుమతిగా అందజేశారు. దీనమ్మను పలువురు అభినందించారు.

వేర్వేరు ఘటనల్లో ముగ్గురి దుర్మరణం



విద్యుదాఘాతానికి మృతి చెందిన రాము, స్తంభం మీద పడి చనిపోయిన బోడయ్య, రోడ్డుపై వార్డెన్ మృతదేహం (ఇన్‌సెట్లో) త్రినాథ్ (ఫైల్)

కురుపాం/ గుమ్మలక్ష్మీపురం: రోడ్డు ప్రమాదంలో దోరజమ్ము గిరిజన సంక్షేమ వసతి గృహ అధికారి త్రినాథ్ (54) మృతి చెందారు. బుధవారం గుమ్మలక్ష్మీపురం మండలంలోని తన స్వగ్రామం కొత్తగూడ నుంచి విధులకు ఆయన దొరజమ్ము హాజరవుతుండగా, మూలిగూడ జంక్షన్ వద్ద తాను ప్రయాణిస్తున్న బైక్ అదుపు తప్పింది. దీంతో ఆయన తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాద సమయంలో మృతుడు హెల్మెట్ ధరించి ఉన్నా ప్రయోజనం లేకపోయింది. భార్య పద్మావతి ఇరిడి గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా పనిచేస్తున్నారు. కురుపాం ఎస్‌ఐ వి.బాలాజీరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మూలిగూడ జంక్షన్‌లో రెండు నెలల్లో ముగ్గురి మృతి..

మూలిగూడ జంక్షన్ వద్ద గత రెండు నెలలుగా జరిగిన రహదారి ప్రమాదాల్లో ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. ఇటీవల ఎస్‌ఐ బాలాజీరావు ప్రమాద సూచికలు ఏర్పాటు చేశారు. ఆర్‌అండ్‌బీ అధికారులతో చర్చించి మూడు వైపులా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయించారు. అయినా ప్రమాదాలకు చోటుచేసుకుంటుండటం విశేషం.


విద్యుత్ స్తంభం కూలి....

పాచిపెంట: విద్యుత్ స్తంభం కూలి పాచిపెంటకు చెందిన మడ్డు బోడయ్య(35) బుధవారం మృతిచెందాడు. మండలంలోని మోసూరు పంచాయతీ సురగడవలస గ్రామంలో కాలువ పైపులైన్ పనులు చేస్తుండగా విద్యుత్ స్తంభం బోడయ్యపై మీద పడింది. గాయపడిన ఆయనను సాలూరు ఆసుపత్రికి తరలించి వైద్యమందించారు. అక్కడ నుంచి విజయనగరం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. స్థానిక ఎస్‌ఐ సన్యాసినాయుడు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య సత్యవతి, కుమారుడు గణపతి ఉన్నారు.

విద్యుదాఘాతానికి...

వేపాడ : మండలంలోని కృష్ణారాయుడుపేటలో బుధవారం విద్యుదాఘాతంతో ఒక వ్యక్తి మృతి చెందారు. గ్రామస్థులు, పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన దేవుపల్లి రాము (58) ధాన్యం గాలికి పోసేందుకు వీలుగా ఫ్యాన్‌కు ఇంట్లో నుంచి విద్యుత్ కనెక్షన్ ఇస్తుండగా చేతిలోని వైరు జారి కాలిపై పడింది. దీంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడిక్కడే మృతి చెందారు. ఆయనను కాపాడేందుకు ప్రయత్నించిన కిల్లి దేముడుకు స్వల్ప గాయాల య్యాయి. మృతుడు భార్య ఇచ్చిన ఫిర్యాదుపై వల్లంపూడి పోలీసులు కేసునమోదు చేశారు. మృతుడికి ఒక కుమారుడు ఉన్నాడు.


గుర్తుతెలియని మృతదేహం..



వృద్ధుని మృతదేహం

గుర్ల: మండలంలో చుక్కపేట జంక్షన్ వద్ద ఎండ తీవ్రతకు తట్టుకోలేక బుధవారం గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెం దాడు. విజయనగరం నుంచి నెలిమర్ల వరకు టిక్కెట్ మృతుడి జేబులో లభ్యమైంది. ఆయన నెలిమర్ల దిగవలసి ఉన్నప్పటికీ గుర్ల మండలం చుక్కపేట జంక్షన్ వరకు వచ్చినట్లు తెలుస్తోంది. రోడ్డు పక్కన ఎండకు తట్టుకోలేక సొమ్మసిల్లి పడిపోవడంతో స్థానికులు నీరు అందించి సపర్యలు చేసినా ఫలితంలేకపోయింది. మృతుడికి 70 ఏళ్లుంటాయి. రంగుల లాల్చీ తెలుపు రంగు పంచె ధరించారు. గుర్ల , నెలిమర్ల మండలాలకు చెందిన వ్యక్తి అయి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు.

గుండెపోటుతో ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ మృతి



మృతి చెందిన జేఈ రామకృష్ణ

బొబ్బిలి రూరల్: మండలంలోని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈగా పనిచేస్తున్న ఎం.రామకృష్ణ(57) మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందారు. స్థానికులు అందించిన వివరాలి ఇలా ఉన్నాయి. పట్టణంలోని ఓ కాలేజీ సమీపాన లాడ్జిలో కొన్నేళ్లుగా ఆయన ఉంటున్నారు. ఆయన బుధవారం తెల్లవారు నిద్ర నుంచి లేవకపోవడంతో లాడ్జీ నిర్వాహకులు తలుపులు తట్టారు. ఎప్పటికీ తెరుచుకోకపోవడంతో తలుపులు బద్దలకొట్టి చూస్తే ఆయన మృతి చెంది ఉండటాన్ని గమనించారు. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే ఆయన చనిపోయినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఇతనికి భార్య ర మ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరు విశాఖలో ఉంటున్న తెలిసింది. జేఈ మృతికి మండల సిబ్బంది, ఎంపీడీవో సంతాపం వ్యక్తంచేశారు. బుధవారం కలెక్టర్ అధికారుల సమావేశం రద్దు చేశారు.

అంగన్‌వాడీ చిన్నారులకు పుస్తకాల పంపిణీ

పార్వతీపురం టౌన్: పట్టణంలోని 24, 25వ వార్డులకు చెందిన అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పట్టణ శ్రీవిశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ఉమా మహేశ్వరరావు, సతీమణి రమాదేవి ఉచితంగా పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రీస్కూల్ చిన్నారులకు హైదరాబాద్‌కు చెందిన వసుధ ఫౌండేషన్ సహకారంతో పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసినట్టు చెప్పారు.


పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

గృహనిర్మాణాలు వేగవంతం చేయండి

● లబ్ధిదారులకు కలెక్టర్ సూచన

పులిగుమ్మి (పార్వతీపురం): గృహ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ వివేక్ యాదవ్ లబ్ధిదారులకు సూచించారు. బుధవారం పులిగుమ్మిలో గృహ నిర్మాణాలను, గతంలో నిర్మించిన మరుగుదొడ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన గృహాల్లోకి కలెక్టర్ వెళ్లి ఎంత ఖర్చయిందని లబ్ధిదారులను ప్రశ్నించగా సుమారు రూ. 7 లక్షలు అయ్యిందని చెప్పారు. బాగానే కట్టుకున్నారని లబ్ధిదారుడిని అభినందించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలించి వేగవంతంగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఏఈ అనంతరావును ఆదేశించారు. ఆర్డీవో బి.సుదర్శనదొర, జడ్పీ సీఈవో అనిత, తహసీల్దార్ రఫీ పాల్గొన్నారు.


లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వివేక్‌యాదవ్

బెస్ట్ ఎవైలబుల్ పాఠశాలకు అదనపు సీట్లు మంజూరు

పార్వతీపురం: ఉత్తమ విద్య అందించే పాఠశాలల్లో అదనంగా 50 సీట్లును గిరిజన సంక్షేమశాఖ కమిషనర్ మంజూరు చేసినట్టు డీడీ వి.నారాయణుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10న 3,5,8 తరగతుల్లో ప్రవేశాలకు ఎంపిక నిర్వహించనున్నట్టు చెప్పారు. గిరిజన విద్యార్థినీ విద్యార్థులు ఎంపిక ప్రక్రియకు హాజరుకావాలని ఆయన కోరారు.

11 నుంచి సహస్ర చండీ యాగం

పార్వతీపురం: స్థానిక శ్రీవిద్య సర్వమంగళాదేవి పీఠంలో ఈ నెల 11వ తేదీ నుంచి వచ్చే నెల 9వ తేదీ వరకు కాత్యాయినీ తంత్రార్గత ప్రోక్త హోమ చండీ యాగం నిర్వహించనున్నట్టు పీఠాధిపతి మురపాక కాళిదాసుశర్మ బుధవారం చెప్పారు. ఈ కార్యక్రమానికి అరుణాచల అన్నపూర్ణేశ్వరి పీఠాధిపతి స్వామి శివానందం, కామాక్షిదేవి పీఠాధిపతి ముద్దు సత్యనారాయణ హాజరవుతారని చెప్పారు. ఈ అవకాశాన్ని భక్తులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

వర్షాలు కురవాలని ఆంజనేయస్వామికి పూజలు

పార్వతీపురం: వర్షాలు కురవాలని ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు బుధవారం కృష్ణపల్లిలో గల వీరాంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు బాగా కురిస్తే రైతుల చేతికి పంటలు వస్తాయని అన్నారు. వర్షాలు కురవాలని కోరుతూ ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

గ్యాస్ సమాచారం

పార్వతీపురం పెంటపాటి కామరాజు గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బుధవారం వరకు బుక్ చేసుకున్న కొమరాడ మండలం, గుమ్మలక్ష్మీపురం మండలం, పార్వతీపురం మండలం బాలగొడబ పట్టణ వినియోగదారులకు గురువారం గ్యాస్ సరఫరా అవుతుంది. ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేయదలచిన వారు 9666023456 నెంర్‌కు ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవాలి. ఫిర్యాదులు, సలహాలు కోసం గ్యాస్ ఏజెన్సీ ల్యాండ్ లైన్ 08963-221425, 221345 నెంబర్లను సంప్రదించాలి.

సినిమా గైడ్

వెంకటేశ్వర కళామందిర్ ------- ఫిదా
పద్మశ్రీ ----------------- -నిన్నుకోరి
సౌందర్య ------------ గౌతమ్‌నంద

అంగన్‌వాడీల కుదింపు విరమించుకోవాలి


మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

పార్వతీపురం టౌన్: పట్టణాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను కుదించాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన 3211 జీవోను రద్దు చేయాలని కోరుతూ కార్యకర్తలు బుధవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ డివిజన్ కార్యదర్శి జీవీ రమణ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను కుదించడంతో గర్భిణిలు, బాలింతలు, పిల్లలు అంగన్‌వాడీ సేవలకు దూరమవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రాలు దూరంలో ఉండటం వల్ల సేవలు అందడం కష్టమవుతుందని అన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ సేవలను దూరం చేస్తే ఉద్యమ పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

తల్లిపాలు బిడ్డకు అమృతం

పార్వతీపురం టౌన్: తల్లిపాలు బిడ్డకు అమృతం వంటిదని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శకుంతల అన్నారు. పట్టణంలోని 24, 28 వార్డుల్లో తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా గర్భిణిలు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భం ధరించిన మహిళ రోజుకు నాలుగు పూటలా పౌష్టికాహారం తీసుకోవడంతో బిడ్డ ఎదుగుదలకు ఉపయోగపడుతుందన్నారు. బాలింతలు బిడ్డకు రోజుకు ఎనిమిది సార్లు పాలు ఇవ్వడంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు తల్లిపాలు విశిష్టతపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని కోరారు.


తల్లిపాల విశిష్టతను తెలుపుతున్న సూపర్‌వైజర్ శకుంతల

కారు ఢీకొని దంపతులకు గాయాలు

పార్వతీపురం టౌన్: కారు ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. వీరభద్రాపురం గ్రామానికి చెందిన కండేన కృష్ణమూర్తి, అతని భార్య సరోజని మోటార్ సైకిల్‌పై గరుగుబిల్లి మండలం బురదవెంకటాపురం వెళుతుండగా తోటపల్లి వైపు నుంచి పార్వతీపురం వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భార్యా భర్తలకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్సను అందించిన అనంతరం అత్యవసర చికిత్స కోసం వీరిని విశాఖ కేజీహెచ్‌కు తరలించారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

పెంచిన కనీస వేతనాలు చెల్లించండి

పార్వతీపురం టౌన్: పెంచిన కనీస వేతనాలను వెంటనే చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి గొర్లి వెంకటరమణ కోరారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మేనేజర్ అప్పలరాజుకు ఒప్పంద కార్మికుల సమస్యలను వివరించారు. 151 జీవో జిల్లాలోని బొబ్బిలి, సాలూరు మున్సిపాల్టీల్లో అమలు చేసి పార్వతీపురంలో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. పారిశుధ్య కార్మికులకు వెయ్యి రూపాయలు, డ్రైవర్‌లకు రూ. 4 వేలు, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ. 4 వేలు పెంచినప్పటికీ చెల్లించకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పౌరసంక్షేమ సంఘం కార్యదర్శి పాకల సన్యాసిరావు, అప్పికొండ గోపి పాల్గొన్నారు.


మేనేజర్‌కు సమస్యలు వివరిస్తున్న వెంకటరమణ

చోరీకి విఫల యత్నం

పార్వతీపురం టౌన్: కొత్తబెలగాంలో వెంపల నాగేశ్వరరావు ఇంట్లో బుధవారం కొంత మంది చోరీకి యత్నించారు. పట్టణ ఎస్ఐ ఎం.రాజేష్‌కు ఆ వార్డు కౌన్సిలర్ గొల్లు వెంకటరావు సమాచారం అందించగా సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఇంటి యజమాన్ని ఎస్ఐ విచారించగా డబ్బు, బంగారం బీరువాలో సురక్షితంగా ఉన్నాయని తెలిపారు. సంఘటనకు సంబంధించి భిన్న కోణాల్లో పరిశీలిస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.


ఇంటి యజమానితో మాట్లాడుతున్న ఎస్ఐ

పింఛన్‌ల కోసం పండుటాకుల నిరీక్షణ

పార్వతీపురం టౌన్: ప్రభుత్వం పింఛన్‌లు పంపిణీలో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పండుటాకులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి నెల 1 నుంచి 5వ తేదీలోపే పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉందని ప్రభుత్వం గడువు విధించడంతో వార్డుల్లో పింఛన్‌దారులు సిబ్బంది వచ్చే వరకు గుడుల వద్ద, రామమందిరాల వద్ద గంటల కొద్ది నిరీక్షణ చేస్తున్నారు. స్థానిక 6వ వార్డుతో బుధవారం పింఛన్‌లు పంపిణీ చేసే సిబ్బంది ఆలస్యంగా రావడంతో వృద్ధులు, వికలాంగులు నానా ఇబ్బందులు పడ్డారు. ప్రతీ నెల ఇదే పరిస్థితి ఎదురవుతుందని వారు వాపోతున్నారు. ఇక నుంచైనా సిబ్బంది సకాలంలో వచ్చి పింఛనర్లను ఇబ్బంది పెట్టకుండా చూడాలని కోరుతున్నారు.


నవదుర్గా ఆలయం వద్ద పింఛన్‌ల కోసం వేచి ఉన్న వృద్ధులు

ఎట్టకేలకు కరుణించిన వరుణ దేవుడు

పార్వతీపురం టౌన్: ఎట్టకేలకు వరుణదేవుడు కరుణించాడు. బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో భారీ వర్షం కురిసింది. చాలా రోజులుగా వర్షం కురవకపోవడంతో తీవ్రమైన ఎండలతో ప్రజలు నానా బాధలు అనుభవిస్తున్నారు. ఎండా కాలాన్ని తలపించి విధంగా ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. గత 15 రోజులుగా పగటి పూట ఉష్ణోగ్రతలు 36 డిగ్రీల దాటి పోతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మరో రెండు రోజుల పాటు ఉత్తరాంధ్ర జిల్లాలకు భారీ వర్షసూచన ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతుండడంతో పట్టణ ప్రజలు ఊరట చెందుతున్నారు.


పట్టణంలో వర్షం కురుస్తున్న దృశ్యం

ఘనంగా పింగళి జయంతి

సోంపురం(వేపాడ) : సోంపురం జడ్పీ పాఠశాలలో బుధవారం జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం ఎం.శంకరరావు ఆధ్వర్యంలో సిబ్బంది, విద్యార్థులు పింగలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ పింగళి గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడే గాక ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త, బహుభాషా కోవిదుడని కొనియాడారు. అనంతరం పింగళి జీవితచరిత్రపై విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రవిశంకర్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థికి బహుమతి అందజేస్తున్న హెచ్‌ఎం

44 పాఠశాలలకు క్రీడా పరికరాల పంపిణీ

లక్కవరపుకోట: ఎల్.కోట మండలంలోని 44 పాఠశాలలకు క్రీడా పరికరాలను ఎంఈవో సీహెచ్ కూర్మారావు బుధవారం ఎమ్మార్సీ భవనంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యత పెంచేందుకు ఏడు రకాల క్రీడా పరికరాలను ప్రభుత్వం అందజేసిందన్నారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని క్రీడల్లో రాణించాలని సూచించారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వండి

సీతానగరం: మండలంలోని 44 రెవెన్యూ గ్రామాల్లోని కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని మండల కౌలు రైతు సంఘం సభ్యులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం ప్రతినిధి అప్పారావు మాట్లాడుతూ మండలంలో రెండు వేల మంది కౌలు రైతులు జీవనం సాగిస్తున్నారన్నారు. గుర్తింపు కార్డులతో పాటు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్ ప్రారంభమైనా ఇంతవరకు రైతులకు రుణాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనలే తప్ప రైతులకు సాయం చేసింది శూన్యమని ఆరోపించారు. ఇచ్చిన హామీలే తుంగలోతొక్కిన పరిస్థితి ప్రస్తుత ముఖ్యమంత్రికే దక్కిందని ఆయన ఎద్దేవా చేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గిరిజన విద్యార్థి


ఎంపికైన హేమంత్

పార్వతీపురం: రాష్ట్రస్థాయి అండర్-14 విభాగంలో ఈ నెల 4వ తేదీ వరకు గూడూరులో నిర్వహించనున్న వాలీబాల్ పోటీలకు గిరిజన విద్యార్థి ఆరిక హేమంత్ ఎంపికైనట్టు పీఈటీ వాసుదేవరావునాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే వాలీబాల్ బృందంలో హేమంత్ పాల్గొంటారని తెలిపారు.

కళాకారులకు స్ఫూర్తి బళ్లారి

● రంగస్థల నటుడు శంకరరావు

దాసన్నపేట: రంగస్థల నటులు, కళాకారులకు బళ్లారి రాఘవ స్ఫూర్తి ప్రదాతని నటుడు కురుమెళ్ల శంకరరావు అన్నారు. బళ్లారి రాఘవ జయంతిని పురస్కరించుకుని ఎలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలో పలు స్వచ్ఛంద సంస్థల బుధవారం శంకరరావును ఘనంగా సత్కరించారు. తొలుత రాఘవ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ 1972లో రంగస్థల ప్రదర్శనలు ఇచ్చారన్నారు. అరణ్యపర్వం నాటకానికి దర్శకత్వం వహించడమే గాకుండా దేశవ్యాప్తంగా 150 సార్లు ప్రదర్శన ఇచ్చారని చెప్పారు. ఉత్తమ దర్శకునిగా పలు అవార్డులు పొందారని చెప్పారు. రంగస్థల కళాకారులను ప్రోత్సహిస్తున్న ఇచ్చేలా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఉషోదయ టాకర్స్ క్లబ్ ప్రతినిధులు రూ.500 ఆర్థికసాయాన్ని శంకరరావుకు అందించారు. కార్యక్రమంలో ఎలయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్, ఉషోదయ టాకర్స్ క్లబ్ వ్యవస్థాపకుడు నాలుగెస్సుల రాజు, వాకర్స్‌క్లబ్ గవర్నర్ కింతలి ఎర్నాయుడు, శ్రీరామమూర్తి, ఈపు విజయ్‌కుమార్, ఎస్. ఎస్.నాయుడు, కేవీ రమణమూర్తి పాల్గొన్నారు.


శంకరరావును సన్మానిస్తున్న సంస్థ ప్రతినిధులు

ప్రీ స్కూల్స్‌కి వ్యతిరేకంగా ధర్నా

విజయనగరం టౌన్: విజయనగరం పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాలు విలీనం చేస్తూ ప్రీ స్కూల్స్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ మున్సిపల్ కార్యాలయం వద్ద బుధవారం అంగన్‌వాడీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నా చేశారు. ఈ ధర్నానుద్దేశించి అంగన్‌వాడీ యూనియన్ నాయకులు టీవీ రమణ, బి.పైడిరాజులు మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాల విలీన ప్రక్రియను వెంటనే ఆపాలన్నారు. దీనివల్ల ప్రయోజనం కన్నా, నష్టమే ఎక్కువని చెప్పారు. మూడు అంగన్‌వాడీ కేంద్రాలను ఒకటిగా చేయడం వల్ల విద్యార్థుల సంఖ్య తగ్గుతుందన్నారు. భవిష్యత్‌లో అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులను తగ్గించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఉందని దీన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.

ఇష్టారాజ్యంగా వాహనాల పార్కింగ్

విజయనగరం రూరల్: జిల్లా కేంద్రంలోని రవాణాశాఖ కార్యాలయంలో నో పార్కింగ్ బోర్డు వద్దే వాహనచోదకులు ద్విచక్ర వాహనాలు నిలుపుదల చేస్తున్నారు. నాలుగు నెలల కిందట రవాణా శాఖాధికారులు కార్యాలయం ఆవరణలో ఈ బోర్డులు పెట్టారు. వాహనాలను అడ్డదిడ్డంగా ఉంచడం వల్ల కార్యాలయం పనిమీద వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులూ పట్టించుకోవడంలేదు, వాహన చోదకులూ ఆలోచించడంలేదని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపాలని కోరుతున్నారు. బుధవారం నుంచి కార్యాలయం వెలుపల వాహనాలు పెట్టేలా చర్యలు చేపడతామని ఇన్‌చార్జి ఆర్టీవో కనకరాజు తెలిపారు.

ఇళ్ల బిల్లుల చెల్లింపులో జాప్యం తగదు

● కలెక్టర్ వివేక్‌యాదవ్

నిడగల్లు (సీతానగరం): ఎన్‌టీఆర్ గృహాల లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు చెల్లించాలని కలెక్టర్ వివేక్‌యాదవ్ తెలిపారు. బుధవారం మండలంలో


లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వివేక్‌యాదవ్

ఆయన పర్యటించారు. నిడగల్లులో గృహాల పనితీరును పరిశీలించారు. శ్లాబు వేసిన లబ్ధిదారులకు వెంటనే బిల్లులు చెల్లించాలని ఆదేశించారు. శ్లాబు లెవెల్ వరకు పనులు చేసిన లబ్ధిదారులకు ఇంతవరకూ ఎంత చెల్లించారో అడిగి తెలుసుకున్నారు. పెదబొగిల పంచాయతీ పరిధిలోని అప్పయ్యపేట ప్రాథమిక పాఠశాల ఆవరణలో అంగన్‌వాడీ భవనం పనులను పరిశీలించారు. ఈ గ్రామానికి రెండవ అంగన్‌వాడీ కేంద్రం భవన నిర్మాణానికి స్థలాన్ని తక్షణమే సమకూర్చి వారం రోజుల్లో పనులు ప్రారంభించాలని ఆదేశించారు. సువర్ణముఖి ఒడ్డున చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో ఉత్పత్తి చేస్తున్న వర్మీ కాంపోస్టును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పార్వతీపురం ఆర్డీవో సుదర్శనదొర, ఎంపీడీవో


వర్మీకంపోస్టును పరిశీలిస్తున్న కలెక్టర్ వివేక్‌యాదవ్

శంకరరావు, ఈవోపీఆర్డీ పార్థసారథి, తహసీల్దార్ అప్పారావు, ఏవో ఉమామహేశ్వరనాయుడు, ఏపీవో హరనాథ్, నిడగల్లు సర్పంచ్ మంగమ్మ, తాతబాబు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

బూర్జ (సీతానగరం): బూర్జలో అమ్మకానికి నిల్వ చేసిన రూ. 3,185 విలువ గల గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ డి.సాయికృష్ణ తెలిపారు. బుధవారం ఉదయం సర్పారావు అచ్చుతరావు పాపులో గుట్కాలను నిల్వ చేసి అమ్మకాలు చేస్తున్నాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ ఆకస్మిత తనిఖీ చేసి గుట్కా ప్యాకెట్లతో పాటు అచ్చుతరావును అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.


పట్టుబడిన గుట్కా ప్యాకెట్లతో ఎస్ఐ సాయికృష్ణ

ఆదివాసీల హక్కుల ఉల్లంఘన

● గిరిజన ఐక్యవేదిక కన్వీనర్ వెంకటరావు

రింగురోడ్డు: రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ, గిరిజనుల హక్కులను అణచివేస్తోందని గిరిజన ఐక్యవేదిక కన్వీనర్ అలుగు వెంకటరావు తెలిపారు. గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రభుత్వం ఉల్లంఘిస్తోందన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గిరిజన ఐక్యవేదిక సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర మంత్రివర్గంలో గిరిజనులకు సముచిత స్థానం కల్పించలేదన్నారు. జిల్లాలో గిరిజన భవనం, సలహామండలి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతంలో ఎంతో మంది యువతీ యువకులు చదువుకొని నిరుద్యోగులుగా ఉన్నారని, వీరికి ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఐటీడీఏ పరిధిలో ఖాళీగా ఉన్న పోస్టులను గిరిజన నిరుద్యోగ అభ్యర్థులతో నింపాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు ప్రభుత్వం మాటలే తప్ప చేతల్లేవని ఆరోపించారు. పార్వతీపురం యువజన శిక్షణ కేంద్రంలో విద్యార్థినులపై మేనేజర్ అసభ్యకరంగా ప్రవర్తించారని, ఆయనపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ప్రభుత్వం తరఫున ఘనంగా నిర్వహించాలని, ఆరోజు గిరిజన ఉద్యోగులకు సెలవు ప్రకటించాలని కోరారు. గిరిజనులపై ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం విజయవాడలో గిరిజన సంఘాల ప్రతినిధులు, ప్రజలతో ధర్నా నిర్వహిస్తున్నామని చెప్పారు.

దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి

బలిజిపేట: దివ్యాంగ పిల్లలు ఇతర పిల్లల కంటే తక్కువ కాదని, వారిలో ఆత్మ విశ్వాసం నింపి ఇతర పిల్లలతో సమానంగా అన్ని రంగాల్లో ముందుకు నడిపించేందుకు సహకరించాలని సర్వశిక్ష అభియాన్ ఐఈఆర్‌టీసీ రవికుమార్ సూచించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల్లో బుధవారం ప్రత్యేకావసరాలు గల పిల్లలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కస్తూర్బా పాఠశాల్లో పిల్లలతో పాటు ఇతర పిల్లలను కలిపి సహిత క్లబ్‌ను ఏర్పాటు చేశారు. రానున్న కాలంలో దివ్యాంగులైన పిల్లలు సాధారణ పిల్లలతో సమానంగా అన్ని రంగాల్లో ముందుకు నడిచేందుకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేకాధికారి హరిత, భవిత సిబ్బంది పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న రవికుమార్

గ్యాస్ ధర తగ్గించాలని రాస్తారోకో

బలిజిపేట: అధికారంలోకి వస్తే అన్ని రకాల ధరలు తగ్గిస్తామని చెప్పిన బీజేపీ, టీడీపీ ప్రభుత్వాలు ధరలు పెంచి పేదలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని సీపీఎం నాయకులు విమర్శించారు. పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. సబ్సిడీలను ఎత్తివేయాలనే దురుద్దేశంతో మోదీ ప్రభుత్వం అంచలంచెలగా గ్యాస్ రేటును పెంచుతుందన్నారు. బీజేపీ గద్దెనెక్కిన నుంచి ఏదో ఒక విధంగా ప్రజలపై పన్నులు భారం మోపుతూనే ఉందని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 14.5 శాతం రైల్వే చార్జీలు పెంచిందని అన్నారు. ఆ తరువాత స్వచ్ఛభారత్ పన్నుపేరుతో మరో 14 శాతం వడ్డించిందని, ఇటీవల ఎస్‌జీటీ ఇలా చెప్పుకుంటూపోతే ఏదో ఒక రూపంతో ప్రజలను దోచుకోవడమే ధ్యేయంగా పెట్టుకుందని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వంజరాపు సత్యంనాయుడు, గేదెల సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు గేదెల జగ్గారావు, వై.మన్మధరావు, సుధ పాల్గొన్నారు.



బలిజిపేటలో ఆందోళన చేస్తున్న సీపీఎం కార్యకర్తలు

సబ్సిడీ ఇవ్వాలి

సీతానగరం: వంట గ్యాస్‌కు సబ్సిడీ వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినదాలు చేశారు. మండల సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

అక్రమాలపై విజి'లెన్స్'

● టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు ● పాలకవర్గ సభ్యుల ఫిర్యాదుకు స్పందించిన ఎస్పీ సురేష్‌బాబు
● విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఈ విద్యాసాగర్, ఏఈ శామ్యూల్‌కు ఆదేశాలు జారీ



కమిషనర్ శ్రీనివాసరావు సమక్షంలో దర్యాప్తు నిర్వహిస్తున్న విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

పార్వతీపురం టౌన్: పట్టణంలోని 13, 18, 21వ వార్డుల్లో మున్సిపల్ పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులు లేకుండా నిర్మితమైన అక్రమ కట్టడాలపై సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు కనీసం చర్యలు చేపట్టలేదని అధికార పార్టీకి చెందిన పాలకవర్గ సభ్యులు, కొంతమంది వ్యక్తులు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ సురేష్‌బాబుకు కొన్ని రోజుల క్రితం ఫిర్యాదు చేశారు. దీనికి ఎస్పీ సురేష్‌బాబు స్పందించి వెంటనే ఫిర్యాదుపై దర్యాప్తు నిర్వహించాలని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఈ విద్యాసాగర్, ఏఈ శామ్యూల్‌కు ఆదేశించారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎస్. శ్రీనివాసరావు సమక్షంలో టీపీవో అమర్‌నాథ్‌తో పాటు సంబంధింత అధికారులను, ఆయా వార్డుల్లో ఫిర్యాదులు ఇచ్చిన కట్టడాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను డీఈ విద్యాసాగర్, ఏఈ శామ్యూల్ పరిశీలించారు.

ఎస్పీకి తుది నివేదికలు..

డీఈ విద్యాసాగర్ విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, పట్టణంలోని కొంతమంది వ్యక్తులు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ సురేష్‌బాబుకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 13, 18, 21వ వార్డుల్లో నిర్మించిన కట్టడాలకు అనుమతులు ఇచ్చారా లేదా..? ప్లాన్ ఎప్రూవల్ ఉందా.. లేదా..? అన్నదానిపై రికార్డులను పరిశీలించామని చెప్పారు. ఫిర్యాదుకు సంబంధించి సమగ్ర దర్యాప్తు నిర్వహించి తుది నివేదికలను ఎస్పీకి అందజేస్తామన్నారు.

రోజు రోజుకు పెరుగుతున్న ఫిర్యాదులు

మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి అమర్‌నాథ్‌పై రోజు రోజుకు ఫిర్యాదులు పెరుగుతున్నాయి. పాలకవర్గ సభ్యుల నుంచి పట్టణంలోని కొంతమంది ప్రైవేటు వ్యక్తులు అమర్‌నాథ్‌ను టార్గెట్ చేశారని భోగట్టా.

సభ్యులపై టీపీవో అనుచిత ప్రవర్తన..

టీపీవో అమర్‌నాథ్ కూడా పాలకవర్గ సభ్యుల పట్ల ఈ మధ్య కాలంలో అనుచితంగా ప్రవరిస్తున్నట్లు సమాచారం. గత సాధారణ సమావేశంలో వైస్‌ఛైర్మన్ బెలగాం జయప్రకాష్‌నారాయణ, సంబంధిత పాలకవర్గ సభ్యులతో భవనాల నిర్మాణాలు, అనుమతులకు సంబంధించి టీపీవో వాదనకు దిగారు. అప్పటి నుంచి టీపీవోను ఇంటికి సాగనంపేందుకు పాలకవర్గ సభ్యులు పక్కాగా నిర్ణయించుకున్నట్లు సమాచారం. అంతే కాకుండా టీపీవోపై పట్టణంలోని కొంతమంది భవన నిర్మాణదారులు గుట్టుగా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు ఫిర్యాదులు చేశారు.

అభివృద్ధి పనుల నాణ్యతలపై నివేదిక

పట్టణంలోని వివిధ ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఏడు రహదారులు, కాలువల నిర్మాణాలతో పాటు డంపింగ్‌యార్డు రక్షణ గోడ నిర్మాణ నాణ్యతకు సంబంధించి గతంలో ఇచ్చిన ఫిర్యాదులపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దర్యాప్తు నిర్వ హించారు. ఆ దర్యాప్తుకు సంబంధించి ఎస్పీ సురేష్‌బాబుకు సంబంధింత అధికారులు నివేదికలు అందజేశారు.

బాలల రక్షణ చట్టం ఉల్లంఘించిన వారిపై చర్యలు

దాసన్నపేట: బాలల రక్షణ చట్టాన్ని (2016) ఉల్లంఘించి.. మెరకముడిదాం మండలం భీమవరంలో సామంతుల గిరి (15)ని కొట్టి, వేధించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని న్యాయవాది కేవీ రమణ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదురుగా ఉన్న దళిత బహుజన శ్రామిక్‌యూనియన్ జిల్లా శాఖ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో న్యాయవాది రమణ మాట్లాడారు. సామంతుల గిరి అన్నయ్య ఈ ఏడాది మే నెలలో అదే గ్రామానికి చెందిన శిర్లి రూప అనే అమ్మాయిని తీసుకుని వెళ్లిపోయాడు. దీంతో వారు ఎక్కడ ఉన్నారో చెప్పాలని సామంతులు గిరితో పాటు, అతని తల్లి సరస్వతిని (55)లను చిత్రహింసలకు గురి చేశారని న్యాయవాది



మాట్లాడుతున్న న్యాయవాది రమణ

ఆందోళన వ్యక్తం చేశారు. అన్న చేసిన తప్పిదానికి అభం శుభం తెలియని 15 ఏళ్ళ సామంతుల గిరిని, అతని తల్లిని 42 రోజుల పాటు కొట్టారని.. అడవి పందుల వేటకు వినియోగించే కుక్కలు ఉండే శాలలో రాత్రి వేళల్లో కట్టారని వాపోయారు. ఈ విషయమై బుదరాయవలస పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందన్నారు. ఎస్పీకి ఈ విషయమై ఫిర్యాదు చేశామన్న విషయం తెలియడంతో వీరిని బంధించిన శాల నుంచి విడుదల చేశారని తెలిపారు. గ్రామానికి చెందిన యువతిని తీసుకుపోయిన నిందితుడు సామంతుల శ్రీనును అదుపులోకి తీసుకుని జైలులో పెట్టారు. కనిపించలేదని చెబుతున్న శిర్ల రూప తిరిగి ఇంటికి చేరుకుంది.. అయినప్పటికీ అమాయకుడైన బాలుడిని, అతని తల్లిని పాశవికంగా చిత్ర హింసలకు గురి చేశారు. వారిని అరెస్టు చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని న్యాయాన్ని పరిరక్షించాలని న్యాయవాది రమణ డిమాండ్ చేశారు. ఈ విలేఖరుల సమావేశంలో బాలుడు సామంతుల గిరి, అతని తల్లి సరస్వతి పాల్గొన్నారు.

జీపు బోల్తా.. ఒకరి మృతి

● 17మంది గిరిజనులకు గాయాలు ● వీరిలో ఏడుగురి పరిస్థితి విషమం

శృంగవరపుకోట: జీపు బోల్తా పడి 17 మంది గిరిజనులు గాయపడ్డారు. ఇందులో ఏడుగురు పరిస్థితి విషమంగా ఉండగా.. ఒకరు మృతిచెందారు. విశాఖపట్నం జిల్లా అనంతగిరి మండలం పెదదెప్పు దగ్గర జరిగిన ఈ ప్రమాదంలో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం శృంగవరపుకోట సామాజిక ఆసుపత్రికి తీసుకొచ్చారు. పరిస్థితి విషమంగా ఉన్నవారినందరిని విశాఖ కేజీహెచ్‌కు మెరుగైన చికిత్స నిమిత్తం పంపించారు. విశాఖ జిల్లా అనంతగిరి మండలం కాశీపట్నం సంతకు బుధవారం వచ్చిన ఎన్ఆర్.పురం సమీప గ్రామాల వాసులు తిరిగి వెళ్లేందుకు కాశీపట్నంకు చెందిన బోలేరా పిక్‌ఆప్ వాహనాన్ని ఎక్కారు. అయితే వీరు ప్రయాణిస్తున్న వాహనం ఎన్ఆర్.పురం సమీపంలోని పెదదెప్పు వద్ద బోల్తా పడింది. అక్కడికక్కడే జంజ వలస గ్రామానికి చెందిన గిరిజనురాలు కోటపర్తి సొప్పమ్మ(55)మృతి చెందారు. గాయపడిన కొటపర్తి పైడమ్మ, కోటపర్తి పెదసీతయ్య, లక్షమ్మ, తమ్మయ్య,



ఎస్.కోట సీహెచ్‌సీలో క్షతగాత్రులు

కోటపర్తి సీతయ్య, సోము రంగయ్య, సోముల పోలమ్మ, జన్ని రవి, కోనపోలు రాధమ్మ, జన్ని పెంటయ్య, సామల కొండమ్మ, ఎన్.సీతమ్మ, జాదర తమ్మయ్య, సామల గంగమ్మ, బడ్నోల లక్మన్న, ఎన్.లక్మణ్ణ, కోటపర్తి గంగులు గాయపడ్డారు. వీరందరిని ఎస్.కోట, కొత్తవలస, గంట్యాడ, అనంతగిరి మండలాలకు చెందిన 108 వాహనాల్లో శృంగవరపుకోట సీహెచ్‌సీకి తీసుకొచ్చారు. ఇక్కడ వైద్యురాలు లక్ష్మి చికిత్స అందించారు. తీవ్రంగా గాయపడిన ఏడుగురిని కేజీహెచ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు.

4 నుంచి రాష్ట్రస్థాయి చెస్‌పోటీలు

బొబ్బిలి: రాష్ట్రస్థాయి 43 స్టేట్ అండర్-15 చెస్ చాంపియన్-2017 పోటీలు తన తండ్రి స్వర్గీయ ఆర్‌వీజీకే రంగారావు జ్ఞాపకార్థం ఈనెల 4 నుంచి 6 వరకు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్టు మాజీ మున్సిపల్ ఛైర్మన్ టీడీపీ యువ నాయకుడు ఆర్‌వీఎస్‌కేకే రంగారావు (బేబినాయన) తెలిపారు. దీనికి సంబంధించిన కరపత్రాలను ఆయన బొబ్బిలి కోటలో బుధవారం విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి రంగారావు వివిధ క్రీడల్లో ప్రావీణ్యం ఉన్న వ్యక్తి అని ఆయన జ్ఞాపకార్థం బొబ్బిలి రోటరీక్లబ్ ఆఫ్ టైగర్స్ విజయ నగరం జిల్లా చెస్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. బొబ్బిలి లో జరిగే పోటీల్లో రాష్ట్రస్థాయిలో ఎనిమిది మంది బాలురు, నలుగురు బాలికలను ఎంపిక చేస్తామని తెలిపారు. ఇక్కడ ఎంపికైన వారిని జాతీయస్థాయి పోటీలకు పంపిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు కాశీ విశ్వేశ్వరరావు స్థానిక రోటరీక్లబ్ సభ్యులు చంద్రకిశోర్, గెంబలి శ్రీనివాసరావు, అభిమాని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రెడ్డి రాజగోపాలనాయుడు, లంక వాసుదేవరావు, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను విడుదలచేస్తున్న బేబినాయన

రూ.16వేలు విలువైన గుట్కా పట్టివేత



పోలీసుల అదుపులో గుట్కా విక్రయదారులు

భోగాపురం: మండలంలోని గుడివాడ, చెరుకుపల్లి గ్రామాల్లో సుమారు రూ.16వేలు విలువగల గుట్కాలు పట్టుకుని ముగ్గురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐలు తారకేశ్వర రావు, మహేష్ బుదవారం తెలిపారు. గుడివాడ గ్రామంలో గ్రామానికి చెందిన తోటకూర లక్ష్మణ్, తగరపువలసకు చెందిన గంటా వెంకటరమణలు రూ.15వేలు విలువ గల గుట్కా పేకట్లు తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు. అలాగే చెరుకుపల్లి గ్రామంలో గుట్కా అమ్మకాలు చేస్తున్న జోగుల పైడిరాజును అదుపులోకి తీసుకుని రూ.1000 విలువ గల గుట్కాను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

బిచ్చగాడు మృతి

భోగాపురం: మండలం వనుంపేట సమీపంలో బిచ్చగాడు(50) మృతి చెందినట్లు స్థానిక పోలీసులు బుధవారం తెలిపారు. మృతుడు బిచ్చమెత్తుకొంటూ తిరిగేవాడని మృతి చెందినట్లు గుర్తించి స్థానికులు సమాచారం ఇవ్వడంతో అక్కడకు వెళ్లి పరిశీలించామన్నారు. అయితే బిచ్చగాడు కావడంతో స్థానిక పంచాయతీ వారికి సమాచారం అందించి మృత దేహాన్ని పూడ్చారని ఎస్ఐ మహేష్ తెలిపారు.

గజపతి జిల్లా ఎస్పీకి వీడ్కోలు

ఒడిశా

పర్లాకిమిడి: గజపతి జిల్లా ఎస్పీ సుశీల్‌కుమార్‌పాణిగ్రాహి మంగళవారం పదవీవిరమణ చేయడంతో బుధవారం పోలీసులు ఘనంగా వీడ్కో లు పలికారు.రాణిపేట ఎస్పీ కార్యాలయం నుంచి పర్లాకిమిడి మీదుగా పలాస రోడ్డులో గల ఫారెస్టు బంగ్లా వరకు ఊరేగించారు.ఈకార్యక్రమంలో జిల్లాలోని డీఎస్పీలు, ఐఐసీలు, 1000మందికిపైగా రిజర్వ్ పోలీసులు పాల్గొన్నారు. కాగా ఇన్‌చార్జి ఎస్పీగా మహ్మద్ అలం బాధ్యతలు చేపట్టారు.

పర్లాకిమిడిలో ఊరేగింపు..



ఎస్పీ సుశీల్‌కుమార్‌పాణిగ్రాహిని ఊరేగిస్తున్న దృశ్యం

దుకాణాలపై దాడులు

పర్లాకిమిడి: పర్లాకిమిడిలో పలు తాగునీటి ప్యాకెట్ల దుకాణాలపై ఆహారశాఖ అధికారులు బుధవారం దాడులు జరిపారు. పలు దుకాణాల్లో విక్రయిస్తున్న వాటర్‌ప్యాకెట్లను స్వాధీనం చేసుకొన్నామని, వాటి నమూనాలను పరీక్షలకు పంపిస్తామని ఫుడ్ ఇన్‌స్పెక్టర్ స్మిత ఖడంగ తెలిపారు. వాటర్ ప్యాకెట్లపై ఐఎస్ఐ గుర్తు లేకపోవడం, తయారు చేసిన తేదీ ముద్రించకపోవడం తదితర అంశాలను గమనించామని చెప్పారు. దాడుల్లో అదనపు జిల్లా వైద్యాధికారి పీకేపాత్రో పాల్గొన్నారు.

108లో గర్భిణులకే ప్రాధాన్యం

● మహిళల ఆరోగ్యంపై అందరం బాధ్యత తీసుకోవాలి
● గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి మోటివేటర్ల నియామకం
● ప్రభుత్వ పథకాల అమలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులతో కలెక్టర్ సమీక్ష


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ వివేక్‌యాదవ్

విజయనగరం (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని 108 వాహనాల్లో గర్భిణులను ఆసుపత్రులకు తీసుకెళ్లేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు కలెక్టర్ వివేక్‌యాదవ్ చెప్పారు. దీనిపై 108 సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు. బుధవారం ఆయన మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణుల ఆరోగ్యంపై కుటుంబసభ్యులతో పాటు వైద్య, ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమ శాఖలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, స్థానిక సంస్థల ప్రతినిధులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఆశ, ఏఎన్ఎంల ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా ఆయా వ్యాధుల మందులు అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లాలో ఈ ఏడాది సాలూరు, విజయనగరంల్లో రెండు కేసులే నమోదైనప్పటికీ, ప్రజల్లో అవగాహన కలిగించాలన్నారు.

1.25లక్షల మరుగుదొడ్లు నిర్మించాలి

జిల్లాలో అక్టోబరు 2 నాటికి 1.25 లక్షల మరుగుదొడ్లు నిర్మించాలని సంకల్పించిన దృష్ట్యా అన్ని మండలాల్లోనూ ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులకు మరుగుదొడ్ల మంజూరు, సామగ్రి సమకూర్చుకోవాలన్నారు. ఈ నెల 5కల్లా మరుగుదొడ్ల అనుమతుల మంజూరు పూర్తికావాలన్నారు. గ్రామాల్లో మోటివేటర్లను నియమించనున్నట్టు చెప్పారు. మరుగుదొడ్ల నిర్మాణానికి అవసరమైన నిధులను ఒక్కింటికి రూ.6000 వంతున స్త్రీనిధి ద్వారా తీసుకోవాలన్నారు.

ఇళ్ల జాబితాలు అందించండి

వనం-మనంలో భాగంగా మొక్కలు నాటేందుకు గోతుల్ని తవ్వేబాధ్యత శ్రమశక్తి సంఘాలకు అప్పగించాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల మంజూరుకు వచ్చే రెండేళ్లకు లబ్ధిదారుల జాబితా సోమవారం నాటికి అందజేయాలని గృహ నిర్మాణ సంస్థ ఏఈలకు ఆదేశించారు.

తట్టు రుబెల్లా వ్యాధుల నిర్మూలనకు చేపట్టిన కార్యక్రమాల్లో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మీకోసం, జన్మభూమి, 1100, ప్రజా పరిష్కార వేదిక, రైతుసేవలో రెవెన్యూ శాఖ తదితర కార్యక్రమాల్లో భాగంగా అందే వినతుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి సత్వరం వాటిని పరిష్కరించాలన్నారు.

ఉపాధిలో గరిష్ట వేతనం అందించండి

ఉపాధి పనుల్లో వేతనదారులకు అందుతున్న సగటు వేతనం కొన్ని మండలాల్లో చాలా తక్కువగా ఉంటోందని కలెక్టర్ అన్నారు. దీనిపై ఆయా మండలాల అధికారులు శ్రద్ధ వహించి ఆయా వేతనదారులకు గరిష్ట స్థాయిలో వేతనం అందించేలా వారిలో అవగాహన కల్పించాలన్నారు. ఉపాధి నిధులతో చేపట్టిన అంగన్‌వాడీ భవనాలు, శ్మశాన వాటికలు, ఆటస్థలాల నిర్మాణంపై కలెక్టర్ సమీక్షించారు.

సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఆర్ఎస్ రాజ్‌కుమార్ హౌసింగ్ పీడీ రమణమూర్తి, డ్వామా ఇన్‌చార్జి పీడీ రామచంద్రరావు, జడ్పీ ఇన్‌చార్జి సీఈవో అనిత , గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ రమణమూర్తి, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శ్రీలత, డీఎంహెచ్‌వో పద్మజ తదితరులు పాల్గొన్నారు.

గంటలోనే..

● ఐదేళ్ల సమస్యను పరిష్కరించిన రైల్వే శాఖ
● కొత్తవలస రైల్వేస్టేషన్‌లో ఫుట్ ఓవర్‌బ్రిడ్జి నిర్మాణం


సిద్ధమైన ఫుట్‌ఓవర్ బిడ్జి

కొత్తవలస వాసులను ఐదేళ్లుగా వేధిస్తున్న ఫుట్‌ఓవర్ బ్రిడ్జి(ఎఫ్‌వోబీ) సమస్యకు అధికారులు ఎట్టకేలకు పరిష్కారం చూపారు. వారు తలచుకుంటే ఏ సమస్యనైనా చిటికలో పరిష్కరించగలరనడానికి నిదర్శనమే ఈ ఎఫ్‌వోబీ నిర్మాణం. కొత్తవలస రైల్వేస్టేషన్ వద్ద గంటలోనే ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మించి ఔరా అనిపించారు.

(కొత్తవలస)

కొత్తవలస రైల్వేస్టేషన్‌లో 4, 5 ప్లాట్‌ఫాంలకు సంబంధించి కేవలం గంట వ్యవధిలోనే ఫుట్‌ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేసి రైల్వే ఆధికారులు రికార్డు సృష్టించారు. రైల్వేస్టేషన్‌లో ఈ ప్లాట్‌ఫాంలకు మీదకు వెళ్లాలంటే ప్రయాణికులు రైల్వేలైన్‌లు దాటుకుని వెళ్లాల్సి ఉండేది. దీంతో ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని ప్రయాణికుల నుంచి చాలాకాలంగా డిమాండ్ ఉంది. ఈ సమస్యపై అనేకసార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా హామీలు మాత్రమే ఇచ్చేవారు. ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో జిల్లా వ్యాప్తంగా రైల్వేస్టేషన్లలోని సమస్యలపై కథనం ప్రచురించడం.. అందులో ఈ విషయం ప్రస్తావించడం జరిగింది. దీంతో అధికారులు ఆగమేఘాల మీద స్పందించారు.

భారీ క్రేన్ సాయంతో..

బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు విశాఖ నుంచి భారీ క్రేన్‌ను తీసుకొచ్చారు. అప్పటికే ఫుట్‌ఓవర్ బ్రిడ్జికి సంబంధించిన స్టైర్ కేసును, బ్రిడ్జికి సంబంధించి ప్లాట్‌ఫాంను సిద్ధం చేసి ఉంచారు. 10 గంటల వరకు 4, 5 ప్లాట్‌ఫాంలపైకి రైళ్ల రాకపోకలను నిషేధించారు. విద్యుత్ సౌకర్యాన్ని నిలిపేశారు. ఒకటో ప్లాట్‌ఫాంపైనే భారీ క్రేన్‌ను ఉంచి ఉంచారు. ఇక్కడ నుంచే నాలుగైదు ప్లాట్‌ఫాంలకు సంబంధించిన బ్రిడ్జి పనులు మొదలు పెట్టి పూర్తి చేశారు. మూడో ఫ్లాట్‌ఫాం వరకు ఉన్న ఫుట్‌ఓవర్ బ్రిడ్జిని 4, 5 ప్లాట్‌ఫాంలకు సంబంధించిన ఫుట్‌ఓవర్ బ్రిడ్జికి అనుసంధానం చేయడంతో పని పూర్తయింది. అనంతరం రైళ్ల రాకపోకలకు అధికారులు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. బ్రిడ్జి ఏర్పాటు సందర్భంగా రైల్వేశాఖకు చెందిన ఉన్నతాధికారులు, సిబ్బంది భారీగా వచ్చారు. పనులన్నీ చకచకా చేసేయడం.. ఎన్నో ఏళ్లుగా ఉన్న ఈ సమస్య ఒక్కసారిగా పరిష్కారం కావడంతో ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేశారు.


అన్నపూర్ణ, ప్రకృతి వ్యవసాయ నమూనా స్టాల్‌ను పరిశీలిస్తున్న బృందం

రాష్ట్రస్థాయిలో అన్నపూర్ణ అమలు

తోటపల్లి (గరుగుబిల్లి) : అన్నపూర్ణ పంటల నమూనా రాష్ట్రస్థాయిలో అమలుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్టు డిజిటల్ గ్రీన్ సంస్థ రీజనల్ మేనేజర్ పీకే నంద (హైదరాబాద్) అన్నారు. బుధవారం ఆయన తోటపల్లి ప్రకృతి ఆదిదేవో భవన సముదాయంలో జట్టు స్వచ్ఛంద సంస్థ అమలుచేస్తున్న ప్రకృతి వ్యవసాయం, అన్నపూర్ణ పంటల నమూనాల స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ పారినాయుడు బృంద సభ్యులకు.. ఈ ప్రాంతంలో అమలు పరుస్తున్న పథకాలను తెలియపర్చారు. ప్రకృతి వ్యవసాయం, అన్నపూర్ణ పంటల సాగు విధానం, పంటలు, దిగుబడులు, యాజమాన్య పద్ధతులు, తెగుళ్ల నివారణ, చిరుధాన్యాల పంటలు సాగుపై వివరించారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే వాటిపై గ్రామస్థాయి నుంచి అవగాహన కల్పించేందుకు డాక్యుమెంటేషన్ రూపొందించి రైతులు పూర్తిస్థాయిలో సాగు చేసుకునేలా చిత్రం ద్వారా వివరిస్తామని తెలిపారు. ఈ విధానాలతో ఆరోగ్యకరమైన పంటలు పండిస్తూ ఆహార భద్రతను సాధించగలిగే పరిస్థితిని రైతులకు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు.

కార్యక్రమంలో సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ అర్చన, అసిస్టెంట్ ప్రోగ్రామ్ మేనేజర్ కమలాకర్, ఎంకేఎస్‌పీ ప్రాజెక్టు కోఆర్డినేటర్ మార్కొండ నూకనాయుడు, సిబ్బంది జి.మురళీమోహన్, అన్నపూర్ణమ్మ, ఎం.గౌరీశంకరరావు, ప్రభోద్ తదితరులు పాల్గొన్నారు.

(శృంగవరపుకోట)

● ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్టు శనివారం కొత్తవలస పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఆ లారీని పట్టుకున్నారు. మరుక్షణం నుంచి ప్రజా ప్రతినిధులతో పాటు ఉన్నతాధికారుల ఒత్తిడి ఎక్కువైంది. కానీ ఆ రోజంతా లారీని స్టేషన్‌లోనే ఉంచారు. తరువాత ఏమైంది ఏమో స్టేషన్‌లో లారీ కనిపించలేదు.

● జూలై 22 ఉదయం ఎస్.కోట ఆకుల డిపో వద్ద ఇద్దరు యువకులు ఇసుక లారీని అడ్డగించారు. పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఆ లారీనీ స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో పెద్ద డ్రామా నడిచింది. చర్యలు తీసుకునేందుకు తహసీల్దార్‌కు లేఖ రాశారు. జీవో ప్రకారం పోలీసులు చర్యలు తీసుకోవచ్చని తహసీల్దార్ బదులిచ్చారు.

ఈ ఉదంతాలను బట్టి చూస్తే ఇసుక సిండికేట్‌లో విభేదాలతోనే లారీలు పట్టుబడుతున్నాయి. ఇసుక సిండికేట్‌లోని వ్యాపారులు ఫిర్యాదు చేస్తేనే పోలీసులు వాటిని పట్టుకుంటున్నారు. ఎస్.కోట నుంచి నిత్యం వందకు పైబడి లారీలతో ఇసుక తరలిస్తున్నారు. ఎక్కడ ఎవరు అడ్డగించిన 2016 మార్చిలో అప్పటి విశాఖ కలెక్టర్ యువరాజ్ ఈ

ఇసుక సిండికేట్‌లో విభేదాలు

● వ్యాపారుల ఫిర్యాదుతో చిక్కిన లారీలు



గోస్తనీ నుంచి తరలించేందుకు సేకరించిన ఇసుక

జిల్లా పరిధిలోని కాశీపట్టణం రీచ్ నుంచి ఇసుకను తవ్వుకునేందుకు నేషనల్ హైవే అథారిటీకి ఇచ్చిన ఉత్తర్వులను చూపిస్తుంటారు. అయితే ఇసుక సిండికేట్ వ్యాపారుల్లో ఒకరిపై ఒకరికి పడని సందర్భంలో ఈ అక్రమ దందాపైన పోలీసులకు సమాచారం ఇస్తున్నారు. ఈ సమయంలో పట్టుబడిన లారీల యజమానులు ఈ ఉత్తర్వులను చూపించినప్పటికీ వదలకపోవడం గమనార్హం. సరైన పత్రాలు లేవని, అతివేగంగా వాహనాన్ని నడుపుతున్నారంటూ కేసులు నమోదు చేస్తున్నట్టు తెలుస్తోంది. పట్టుబడిన లారీ గురించి ఏం చేశారని అడిగితే మాత్రం రెవెన్యూ అధికారులకు లేఖలు రాస్తున్నామని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నడుచుకుంటున్నామని పొంతన లేని సమాధానాలు చెప్పడం పరిపాటిగా మారింది. ఇదిలా ఉంటే అయితే పోర్టు, నేషనల్ హైవే అథారిటీ పేరుతో తరలిస్తున్న ఇసుకంతా స్థానికంగానే విక్రయిస్తున్నారు. కాగితంలో విశాఖకు తీసుకెళ్తున్నట్టు ఉన్నప్పటికీ పెందుర్తి, కొత్తవలస, లక్కవరపుకోట తదితర ప్రాంతాల సమీపంలోనే అన్‌లోడ్ జరుగుతోంది. ఇసుక తవ్వకాల్లో ఉన్న ఆంక్షలను చూపిస్తూ సామాన్యునికి అందని ధరకు విక్రయిస్తున్నారు. గతంలో యూనిట్ ధర రూ.1000 ఉంటే ఇప్పుడు రూ.3వేల వరకు పలుకుతోంది. అందరికీ మామ్ముళ్లు ఇవ్వాల్సి రావడంతో ధర పెంచుతున్నామని ఇసుక వ్యాపారులు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. అయితే లారీలతో తరలుతున్న ఇసుకను చూస్తూ ఉరుకుంటున్న అధికారులు ట్రాక్టర్లను మాత్రం పట్టేస్తున్నారు. ట్రాక్టర్లను తిరగనివ్వకపోవడంతో స్థానికంగా ఇసుక కొరత కనిపిస్తోంది. గృహ నిర్మాణాలు, అభివృద్ధి పనులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



● చంద్రన్న బీమా.. పేదలకు ధీమా.. ● నిరుపేదలను ఆదుకుంటున్న పథకం
● జిల్లాలో 3,841 కుటుంబాలకు రూ.42.51 కోట్లు పరిహారం
● అసంఘటిత కార్మికులకు భరోసా కల్పిస్తున్న వైనం

ఆపన్నులకు.. ఆసరా!



'రెక్కాడితే గాని డొక్కాడని' అసంఘటిత కార్మికులకు 'చంద్రన్న బీమా' పథకం ఆసరాగా నిలుస్తోంది. ముఖ్యంగా నిరుపేద కుటుంబాలకు ఈ పథకం ద్వారా ఎంతో లబ్ధి చేకూరుతోంది. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉండేవారు ఆకస్మికంగా మృతి చెందితే ఆ కుటుంబం రోడ్డున పడాల్సిందే. కనీసం దహన సంస్కారాలకు కూడా ఖర్చు పెట్టలేని కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. ఇటువంటి కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 'చంద్రన్న బీమా' పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకంలో చేరినవారు సహజంగా చనిపోయినా, ప్రమాదవశాత్తు మృతి చెందినా, పూర్తి/పాక్షిక అంగవైకల్యం పొందినా పరిహారం పొందవచ్చు. తద్వారా ఈ పథకం పేద కుటుంబానికి పెద్దన్నగా నిలుస్తోంది. ఇప్పటి వరకు జిల్లాలో 3,841 కుటుంబాలకు ఈ పథకం కింద లబ్ధి చేకూరింది.

(శృంగవరపుకోట)

జిల్లా జనాభా 23.44 లక్షలు. ఇందులో అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్నవారే ఎక్కువ. వ్యవసాయ కూలీలు, భవన నిర్మాణ కూలీలు, జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలు అత్యధికం. ఇటువంటి కుటుంబాల్లో కుటుంబ పెద్ద కోల్పోయినా, అంగవైకల్యంతో మంచానికే పరిమితమైనా ఆ కుటుంబ పరిస్థితి దయనీయంగా మారుతోంది. సహజంగా చనిపోయినా కనీసం దహన సంస్కారాలకు కూడా ఖర్చు పెట్టలేని కుటుంబాలు చాలా ఉన్నాయి. ఇలాంటి వారిని ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం బృహత్తరమైన చంద్రన్న బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ఇప్పటికే ఎన్నో పేద కుటుంబాలకు ఆసరగా నిలిచింది. పథకం ద్వారా సహజ మరణానికి రూ.30వేలు, ప్రమాదవశాత్తు చనిపోయినా, పూర్తి అంగవైకల్యానికి గురైనా రూ.5లక్షలు, పాక్షిక అంగవైకల్యానికి రూ.3,62,500 లబ్ధి పొందవచ్చు. పేద కుటుంబాలను ఆదుకునేందుకు ఈ పథకాన్ని 2016 అక్టోబర్ 2న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టారు. అప్పటి నుంచి జిల్లాలో 3,841 కుటుంబాలకు రూ.42,51,90,000 బీమా పరిహారం అందింది. సహజంగా చనిపోయిన వారికి సంబంధించి 3,178 కుటుంబాలకు రూ.9,53,40,000, ప్రమాదవశాత్తు మరణించిన వారికి సంబంధించి 648 కుటుంబాలకు రూ.32.40కోట్లు, మూడు పూర్తి అంగవైకల్యానికి రూ.15 లక్షలు, 12 పాక్షిక అంగవైకల్యానికి రూ. 43.50 లక్షలు బీమా పరిహారం ప్రభుత్వం అందించింది. అయితే



చంద్రన బీమా చెక్కులు అందిస్తున్న ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

శృంగవరపుకోట మండలంలో 126 సహజ మృతులకు, 11 ప్రమాద మరణాలు, ఒక పూర్తి అంగవైకల్యం, ఒక పాక్షిక అంగవైకల్యానికి పరిహారం పొందడంలో ముందుంది. మున్సిపాల్టీల్లో విజయనగరంలో ఎక్కువ మంది బాధితులు ఉన్నారు. ఇక్కడ 262 సహజ మరణాలు, 23 ప్రమాద మరణాలు, ఒక పాక్షిక అంగవైకల్యానికి బీమా పరిహారం లభించింది.

రోడ్డున పడేయకుండా..

అసంఘటిత కార్మికుని మరణం/అంగవైకల్యం ఆ కుటుంబాన్ని ఒక్కసారిగా రోడ్డున పడేస్తుంది. ఇటువంటి కుటుంబాలకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు చంద్రన్న బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. వెలుగుశాఖ ద్వారా బాధిత కుటుంబాలకు తొందరగా ఆదుకునే బాధ్యత అప్పగించింది. అలాగే 9వ తరగతి నుంచి ఇంటర్, ఐటీఐ చదువుతున్న విద్యార్థులకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ.1200 చొప్పున ఉపకారవేతనాలు అందిస్తుంది.

వీరంతా అర్హులే...

వ్యవసాయ కూలీలు, జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలు, భవన నిర్మాణ కార్మికులు, ఇతర చేతి వృత్తులకు చెందిన వారితోపాటు ప్రభుత్వ పథకాల్లో పని చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది, విద్యావలంటీర్లు, ఆశ వర్కర్లు, ఆరోగ్యమిత్ర, బీమామిత్ర, 108, 104, వైద్య ఆరోగ్య శాఖలో రూ.15వేలు లోపు జీతంతో పనిచేస్తున్న కాంట్రాక్టు సిబ్బంది ఈ పథకంలో చేరవచ్చు. మార్కెట్ యార్డులు, గోదాంలు, పరిశ్రమలు, షాపుల్లో పనిచేస్తున్న హమాలీలు, ఓడరేవులు, రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్‌ల్లో పనిచేసే వారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్పొరేషన్, ప్రైవేట్ గోదాంల్లో పని చేస్తున్నవారంతా అసంఘటిత కార్మికులే. ఆటో, టాక్సీ, లారీ, బస్సు తదితర మోటారు రంగంలో పనిచేస్తున్న వారు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేట్ ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లు, క్లినిక్‌ల్లో పనిచేసే వారు కూడా ఈ పథకంలో చేరవచ్చు. వర్కింగ్ జర్నలిస్టు చట్టం కిందకు రాని పత్రికా విలేఖరులు, టీవీల్లో పనిచేసే రిపోర్టర్లు, కెమెరామెన్లు తదితరులంతా అసంఘటిత కార్మికులే. ఇలాంటి వారందరి సామాజిక భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ పథకాన్ని రూపొందించారు.

క్లెయిమ్‌ల పరిష్కారం ఇలా..


ప్రజా సాధికారక సర్వేలో అధికారులు ఇంటింటికి వెళ్లి అసంఘటిత కార్మికుల వివరాలను నమోదు చేస్తారు. సహజ, ప్రమాద మరణం, అంగవైకల్యం పొందినప్పుడు క్లెయిమ్‌లు పరిష్కారానికి మహిళ సమైక్యల ద్వారా పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తాయి. జిల్లా కాల్ సెంటర్‌కు ఈ క్లెయిమ్‌ల సమాచారం అందిన వెంటనే.. సదరు వివరాలను 15రోజుల లోపల అన్ని పత్రాలను సేకరించి బీమా కంపెనీలకు అందిస్తాయి. బీమా కంపెనీలు వాటిని పరిష్కరించి నేరుగా బాధితుల బ్యాంకు ఖాతాకు నగదు జమచేస్తారు.

కావాల్సిన పత్రాలు...

- పాలసీదారుని బీమా పాలసీ ధ్రువీకరణ పత్రం
- పంచాయతీ కార్యదర్శిచే జారీ చేయబడిన మరణ ధ్రువీకరణ పత్రం
- ప్రమాద మరణానికి ఎఫ్ఐఆర్, పంచనామా, పోస్టు మార్టమ్ పత్రాలు.
- ప్రమాదంలో అంగవైకల్యం సంభవిస్తే ప్రభుత్వ సివిల్ సర్జన్ జారీ చేసిన సర్టిఫికేట్, ఎఫ్ఐఆర్ పత్రాలు.
- నామినీ పేరుమీద బ్యాంకు ఖాతా పాస్‌బుక్, జిరాక్స్ కాపీ.







సహజ మరణానికి బీమా మొత్తం పెంచే యోచన...

అసంఘటిత రంగ కార్మికులకు చంద్రబాబు ప్రభుత్వం మరో వరాన్ని ఇవ్వబోతోంది. ఎవరైనా సహజమరణానికి గురైతే వారి కుటుంబానికి 'చంద్రన్న బీమా' ద్వారా ఇంతవరకూ రూ.30వేలు ఇచ్చేవారు. ఇకపై దీన్ని రూ.2లక్షలకు పెంచే యోచనలో ప్రభుత్వం ఉంది. దీంతో ఈ పథకానికి సంబంధించిన పూర్తి విధివిధానాలను ఆగస్టు 15న అధికారికంగా ప్రకటించనున్నట్టు తెలుస్తుంది. దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచి 'చంద్రన్న బీమా'ను విస్తృతపర్చి అసంఘటిత రంగ కార్మికులకు మరింత మేలు చేకూర్చేలా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది.



జోరున వర్షం



అరె.. టెంట్ పడిపోతోందే!



తప్పదు పయనం..



మోకాలిలోతు నీటిలోనూ కూరగాయల కొనుగోలు

నగరం జలమయం



మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ఎదుట నిలిచిన వర్షం నీరు

వాహనచోదకుడి పాట్లు



నీటి పాట్లు

● మునిగిన లోతట్టు ప్రాంతాలు ● వరదను తలపించిన పురపాలక కార్యాలయం రోడ్డు
● రెండు గంటల పాటు స్తంభించిన జనజీవనం ● నీటితో కళకళలాడుతున్న చెరువులు

విజయనగరం పట్టణంలో బుధవారం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం 1.15 గంటల వరకూ ఎండ తీవ్రత, ఉక్కబోత మధ్య పట్టణవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మధ్యాహ్నం 1.30 గంటల నుంచి వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకున్నాయి. ఎలాంటి గాలులు, మెరుపులు, ఉరుములు లేకుండా రెండు గంటల పాటు ఏకధాటిగా భారీ వర్షం కురిసింది.. దీంతో విజయనగరంలో ఎటూ చూసినా వర్షం నీరే.. మున్సిపల్ కార్యాలయం, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద మోకాల్లోతు నీరు నిలిచిపోయింది. దీంతో అటువైపు రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. కాలువల్లో నీరు రోడ్లపై ప్రవహించింది.. లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరు ఎక్కడికక్కడే నిలిచిపోయింది. శివారు కాలనీల్లో పరిస్థితి దయనీయంగా మారింది.. మంగళ, బుధవారాల్లో కురిసిన వర్షంతో పట్టణంలోని పెద్దచెరువు, ఇతర చెరువుల్లో నీరు భారీగా చేరింది. వర్షంతో వరుసగా రెండో రోజూ వ్యాపారులకు ఇబ్బంది ఎదురయింది. ఫుట్‌పాత్, తోపుడు బళ్ల వ్యాపారులకు నష్టం వాటిల్లింది. -విజయనగరం టౌన్



భళా...

పాలిథిన్ కవర్‌తో రక్షణ



ఈ రోజుకి వ్యాపారం ఇంతే..!



బతుకుపోరు



జాగ్రత్త సుమా...!

వృద్ధుల సంక్షేమానికే 'వృద్ధమిత్ర'

● సంఘంలో గుర్తింపు, గౌరవం పెంచేలా చర్యలు ● పోలీస్ స్టేషన్లలో కో ఆర్డినేటర్ల నియామకం
● వృద్ధులకు అందాల్సిన సేవలపై అవగాహన ● ఉచిత వైద్య శిబిరాలతో పోలీసుల చేయూత



ఎస్పీ పాలరాజు

విజయనగరం క్రైం: ప్రజలతో పోలీస్‌శాఖ మమేకమయ్యేలా చేపడుతున్న చర్యల్లో భాగంగా వృద్ధమిత్ర పేరుతో మరో కార్యక్రమాన్ని ఎస్పీ పాలరాజు రూపొందించారు. జిల్లాలోని సీనియర్ సిటిజన్లందరికీ చట్టపరంగా ఎలాంటి హక్కులున్నాయో అవగాహన కల్పించడమే లక్ష్యంగా కార్యక్రమం చేపడుతున్నారు. ఇందులో భాగంగా వృద్ధుల హక్కులపై ఓ పుస్తకాన్ని ప్రచురించి అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని వృద్ధులందరికీ అందజేస్తున్నారు. ఎస్పీ ఆదేశాలతో ఇప్పటికే జిల్లాలోని 43 పోలీస్ స్టేషన్లలో వృద్ధులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. చట్టం కల్పించే హక్కులను వారికి వివరిస్తున్నారు. ప్రతి కుటుంబంలో వృద్ధులు తమ అనుభవాలను, క్రమశిక్షణను భావితరాల వారికి అందజేసే వారసత్వ సంపదగా గుర్తించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. వృద్ధులకు సేవ చేయడం పోలీసుల నైతిక బాధ్యత మాత్రమే కాదని, చట్టపరమైన బాధ్యతన్నారు. రాత్రి పూట గస్తీ తిరిగే ప్రాంతాల్లో నివసించే వృద్ధులను బీటు కానిస్టేబుళ్లు కలిసి వారి యోగ క్షేమాలు తెలుసుకునేలా త్వరలో చర్యలు చేపట్టే ఆలోచనలో ఉన్నట్టు తెలిపారు. వృద్ధులకు సహాయపడేందుకు వీలుగా ఇప్పటికే ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో వృద్ధమిత్ర కో ఆర్డినేటర్లను నియమించారు. పోలీస్ స్టేషన్‌లో ఏదైనా సహాయం కావాల్సివస్తే ఈ కో ఆర్డినేటర్‌ను ఫోన్‌లో సంప్రదించేలా చర్యలు చేపట్టారు. వృద్ధుల అవసరాలను బట్టి వృద్ధమిత్ర కో ఆర్డినేటర్ వారికి సహాయం అందించనున్నారు. అంతేకాకుండా వృద్ధులకు ఏటీఎం కౌంటర్లు, ఆసుపత్రుల్లో ప్రత్యేక క్యూలను ఏర్పాటు చేసేలా ఆలోచిస్తున్నారు. వారి వ్యక్తిగత ఆరోగ్య, సామాజిక సంబంధాలకు సంబంధించి చట్టం కల్పించిన హక్కుల పై పోలీస్‌శాఖ అవగాహన కల్పిస్తుంది. వృద్ధుల గౌరవాన్ని పెంచే విధంగా పోలీసులు వ్యవహరించి, ఆదర్శంగా నిలవాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో కేవలం వృద్ధులకు ఉద్దేశించి ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసే ఆలోచనలో ఎస్పీ ఉన్నారు. ఈ మేరకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.



వృద్ధమిత్ర పుస్తకం అందిస్తున్న దృశ్యం

యాజమాన్య పద్ధతులతో నారుకు రక్షణ

● వాతావరణానికి అనుగుణంగా సాగు ● పంటలు కాపాడే ఎరువులు వాడాలి ● పొలం పిలుస్తోందిలో వ్యవసాయ శాఖ జేడీ లీలావతి

గంట్యాడ: మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటలు వేసుకోవాలని వ్యవసాయ శాఖ జాయింట్ డైరక్టర్ లీలావతి అన్నారు. బుధవారం గంట్యాడ మండలంలోని కొర్లాం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో వరి నారును ఆమె రైతులు, అధికారులతో కలిసి పరిశీలించారు. వర్షాభావం దృష్ట్యా ఎండిపోతున్న వరినారు రక్షించుకోవడానికి యాజమాన్య పద్ధతులు పాటించాలని ఆమె రైతులకు సూచించారు. ఒక లీటరు నీటిలో పది గ్రాములు యూరియా, పది గ్రాములు పొటాష్ పిచికారీ చేయాలన్నారు. అనంతరం గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పంటలకు అనవసరంగా ఎరువులు వాడవద్దన్నారు. నత్రజని, సూపర్ పాస్పేట్ వంటి కాంప్లెక్స్ ఎరువులు, జింక్ వేయడం మంచిదని చెప్పారు. యూరియాను అధిక మోతాదులో వాడకూడదని చెప్పారు. వేపపూత గల యూరియాను వాడడం వల్ల పంటలకు ఉపయోగంతో పాటు భూమి కూడా సారవంతమవుతుందని చెప్పారు.

15 వరకు నాట్లు వేసుకోవచ్చు...

జిల్లాలోని వరిసాగు చేసే రైతులు ఈ నెల 15 వరకునాట్లు వేసుకోవచ్చని జేడీ స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్‌కు అన్ని పంటలకు కలిపి 1,92,000 హెక్టారులో సాగు చేస్తున్నారని, ఇప్పటి వరకూ 54 వేలు హెక్టార్లలో పంటలు వేశారని తెలిపారు. లక్షా 18 వేలు హెక్టారులో వరి సాధారణ విస్తీర్ణం కాగా, ఇప్పటి వరకు 9వేల హెక్టారులో నాట్లు వేశామని చెప్పారు. ఈనెల 15 తేదీ వరకూ జిల్లాలో వర్షం పడకుంటే ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేందుకు రైతులకు అవగాహన కల్పిస్తామని చెప్పారు. తేలికపాటి వరి విత్తనాలైన 1001, 1010 వంటి రకాలతో పాటు ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా చర్యలు చేపడతామన్నారు. అప్పటి వరకూ నారును రక్షించుకోవాలని సూచించారు.



కొర్లాం గ్రామంలో వరినారును పరిశీలిస్తున్న జేడీ లీలావతి, అధికారులు, రైతులు

కిరోసిన్ లేకపోతే ఇంజిన్లు ఎందుకు?



కిరోసిన్ ఇంజిన్ విషయమై జేడీతో మాట్లాడుతున్న రైతులు

గతంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోని రైతులకు కిరోసిన్ ఇంజన్లు ఇచ్చారని, ఇప్పుడు కిరోసిన్ సరఫరా చేయడం లేదని కొర్లాం గ్రామానికి చెందిన రైతులు కరక శ్రీనివాసరావు, కోళ్ల కొండలరావు, ఆదినారాయణ తదితరులు జేడీ లీలావతి దృష్టికి తీసుకువెళ్లారు. తెల్లరేషన్ కార్డులకు కిరోసిన్ సరఫరా చేయడం లేదని చెప్పారు. కిరోసిన్ ఇంజిన్లు ఉపయోగం లేకుండా పోయిందని చెప్పారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఎండిపోతున్న వరి నారును ఇంజన్లు ద్వారా తడుపుదామంటే కిరోసిన్ దొరకడం లేదని వాపోయారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి గ్రేష్ హర్షలత, వ్యవసాయ శాఖ ఏఎస్‌వో శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు చప్ప కృష్ణ, రంభ సత్యారావు, పల్లి వెంకటరావు, చప్ప సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

మూలకు చేరిన యంత్ర పరికరాలు

దత్తిరాజేరు: నిరుపేద రైతు కుటుంబాలు, ఎస్సీ, ఎస్టీ రైతులకు వ్యవసాయ సాగుకు తక్కువ ఖర్చుతో సాగు చేసేందుకు ఉపయోగపడాల్సిన యంత్ర పరికరాలు మూలకు చేరాయి. దత్తిరాజేరు మండలంలోని టి.భూర్జివలస, తిమిటేరు, భూపాలరాజపురం, పోరలి, దాసుపేట గ్రామాల్లో రైతులకు 2009లో 90శాతం రాయితీపై యంత్ర సాగు పరికరాలైన ట్రాక్టర్, సీడ్‌డ్రిల్, రోట్‌వేటర్‌ను వ్యవసాయశాఖ, పరపతి సంఘాల ద్వారా అందజేశారు. రైతులు వాటిని వినియోగించకపోవడం, నిర్వహణ ఖర్చులను సొసైటీకి, వ్యవసాయ శాఖకు అందించకపోవడంతో అధికారులు ఆయంత్రాలను ఆధీనంలోకి తెచ్చుకుని సొసైటీ వద్ద ఉంచారు. నాలుగేళ్లుగా ఆ పరికరాలు వినియోగంలో లేకపోవడంతో తుప్పుపట్టాయి. ఈ విషయమై ఏడీఏ అన్నపూర్ణ దృష్టికి తీసుకువెళ్లగా వాడుకలోకి తెచ్చేలా చూస్తామన్నారు.



నిరుపయోగంగా వ్యవసాయ పరికరాలు

ఆధ్యాత్మికం

వినాయక నవరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం

● భూమిపూజ చేసిన తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు హైమావతి



భూమి పూజ చేస్తున్న హైమావతి దంపతులు

శృంగవరపుకోట : శృంగవరపుకోట ఆకులడిపో వద్ద వినాయక నవరాత్రుల ఉత్సవాలకు గాను తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు శోభా హైమవతి, అప్పలరాజు దంపతులు బుధవారం భూమి పూజ చేశారు. మూడేళ్లుగా ఇక్కడ నవగణేష్ ఉత్సవకమిటీ ఏర్పాటు చేసి శోభా హైమావతి పెద్ద ఎత్తున ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా నవరాత్రులను భారీగా చేసేందుకు కమిటీ నిర్ణయించింది. ఈమేరకు టీడీపీకి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పట్టణ పరిధిలోని ఇతర వర్గాల సహకారంతో ఉత్సవాలను నిర్వహించేందుకు కమిటీ సిద్ధమైంది. ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, ఎంపీపీ రెడ్డి వెంకన్న, రాష్ట్ర డీలర్ల సంఘం అధ్యక్షుడు బుగత వెంకటేశ్వరరావు, సర్పంచ్ అంబటీ లక్ష్మి తదితరుల సమక్షంలో శాస్త్రోక్తంగా భూమిపూజ చేశారు. కార్యక్రమంలో వేపాడ ఎంపీపీ దాసరి లక్ష్మి, ఎస్.కోట సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ కనిశెట్టి ఈశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు జీఎస్ నాయుడు, తలారీ సర్పంచ్ రెడ్డి భవానీ, టీడీపీ నాయకులు రాయవరపు చంద్రశేఖర్, కోణదం మల్లేశ్వరరావులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల్లో రక్షిత నీటికి రూ.10 కోట్లు

గుమ్మలక్ష్మీపురం: పార్వతీపురం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలోని మారుమూల గిరిజన గ్రామాల్లో రక్షిత నీటి పథకాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గిరిజన సబ్‌ప్లాన్ నిధులు కేటాయించారు. గిరిజన ప్రాంతాల్లో రోగాల ఉధృతి నేపథ్యంలో కొండ శిఖర గ్రామాల్లో రక్షిత నీటి పథకాల నిర్మాణాలకు రాష్ట్ర వ్యాప్తంగా 699 గ్రామాలను గుర్తించారు. ఇందుకు గాను రూ.105 కోట్లు టీఎస్పీ నిధులు మంజూరు చేశారు. ఇందులో భాగంగా పార్వతీపురం ఐటీడీఏకు సుమారు రూ.10 కోట్లు నిధులు రానున్నాయి.

బీజేపీ మహిళామోర్చా బలోపేతానికి కృషి

● త్వరలో జిల్లా కమిటీల ఏర్పాటు ● పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లండి ● పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి పావని

దాసన్నపేట: జిల్లాలో బీజేపీ మహిళామోర్చా బలోపేతానికి కృషి చేస్తానని ఆ పార్టీ మహిళామోర్చా రాష్ట్ర కార్యదర్శి కోరాడ పావని అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రెడ్డి పావని అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళా మోర్చా కమిటీలను జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేస్తామన్నారు. పార్టీ బలోపేతానికి మహిళలు కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర కార్యదర్శి పాకలపాటి శ్రీదేవి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందని తెలిపారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. జిల్లా అధ్యక్షురాలు రెడ్డి పావని మాట్లాడుతూ ప్రధాని మోదీ మహిళా సంక్షేమం కోసం పలు పథకాలు ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. మహిళలు అక్షరాస్యులయ్యేలా చూడాలని కోరారు. బీజేపీలో చేరేందుకు ఎంతోమంది మహిళలు ముందుకువస్తున్నారని, వారిని చేర్చుకోవాలని సూచించారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం చేయాలని ఆమె సూచించారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి రేణుసింగ్, పి.ప్రమీళారాణి, సుభద్ర, జి. శాంతి, లావణ్య, సరస్వతీ, ఉమా, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి పావని

గ్యాస్ సబ్సిడీ ఎత్తివేస్తే ఉద్యమం

● సీపీఎం డివిజన్ కార్యదర్శి శంకరరావు ● విజయనగరంలో నిరసన ర్యాలీ

దాసన్నపేట: గ్యాస్ సబ్సిడీ ఎత్తివేత నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణం ఉపసంహరించుకోవాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి రెడ్డి శంకరరావు డిమాండ్ చేశారు. సబ్సిడీ ఎత్తివేతకు నిరసనగా బుధవారం ఎల్‌బీజి భవన్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్సు వరకు ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్, నిత్యావసర సరుకులు ధరలు పెంచడమే ప్రధాని మోదీ చెప్పిన మంచి రోజులా అని ప్రశ్నించారు. గ్యాస్ ధరలు, నిత్యావసర సరుకుల ధరలను పెంచడమే కాకుండా ప్రతి నెలా గ్యాస్ ధర నాలుగు రూపాయలు చొప్పున సంవత్సరానికి రూ.50లు పెంచడం దారుణమన్నారు. రేషన్ డిపోల్లో కిరోసిన్‌కు కోత విధిస్తూ గ్యాస్ కనెక్షన్లు ఇస్తున్నామని అందరూ వాడుకోవాలని చెప్పడం సమంజసం కాదన్నారు. రాష్ట్రంలో కృష్ణ, గోదావరి బేసిన్‌లో లభిస్తున్న గ్యాస్‌ను మోదీ తన సొంత రాష్ట్రానికి తీసుకుపోయి రాష్ట్ర ప్రజల పై మాత్రం గ్యాస్ ధరలు పెంచి భారం వేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో లభిస్తున్న గ్యాస్‌ను కారుచౌకగా కార్పొరేట్ కంపెనీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు కట్టబెట్టి ఇక్కడ ప్రజల నెత్తిపై భారం మోపుతున్నారని విమర్శించారు. గ్యాస్ సబ్సిడీ ఎత్తివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోకుంటే పోరాటం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు టి.వి.రమణ, పి.రమణమ్మ, రాకోటి ఆనంద్, పుణ్యవతి, బి.రమణ, తదితరులు పాల్గొన్నారు.



విజయనగరంలో ర్యాలీ చేస్తున్న సీపీఎం నాయకులు

బీసీ జాబితాలో చేర్చండి

దాసన్నపేట: కాపు, తెలగ, బలిజ కులాలను బీసీ జాబితాలో చేర్చాలని జిల్లా తెలగ సంక్షేమ సంఘ అధ్యక్షుడు అంట్యాకుల శంకరరావు ప్రభుత్వాన్ని కోరారు. కాపు సంఘ రాష్ట్ర నాయకుడు ముద్రగడ పద్మనాభం నిర్వహించతలపెట్టిన పాదయాత్రకు పవన్‌కళ్యాణ్ మద్దతు పలకాలన్నారు. బుధవారం సంఘం ఆధ్వర్యంలో సిద్ధాబత్తుల వీధి రామమందిరం వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు మాటలు విని మోసపోవద్దని పవన్‌కల్యాణ్‌కు హితవు పలికారు. 2014లో పాదయాత్ర నిర్వహించిన సందర్భంగా చంద్రబాబు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. కాపు, ఒంటరి, తెలగ, బలిజ, కులాలను తక్షణం బీసీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా తెలగ సంక్షేమ సంఘ గౌరవాధ్యక్షుడు పెద్ది లక్ష్మీనారాయణ, సంఘ ప్రతినిధులు ముంగం నారాయణరావు, పిడుగు మురళి, తదితరులు పాల్గొన్నారు.

‘ఫోర్బ్స్’ ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానం ఎవరిది?

1. ‘మ్యాన్ బుకర్ ప్రైజ్-2017’ ఎంపిక జాబితాలో నిలిచిన భారత రచయిత్రి అరుంధతిరాయ్ రచించిన పుస్తకం?
ఎ) ద షేప్ ఆఫ్ ద బీస్ట్
బి) ద చెక్‌బుక్ అండ్ ద క్రుయిజ్ మిస్సైల్
సి) ద మినిస్ట్రి ఆఫ్ అట్ మోస్ట్ హ్యాపీనెస్
డి) బ్రోకెన్ రిపబ్లిక్

2. ప్రధాని రేడియో ప్రసంగాలను పొందుపరుస్తూ ఇటీవల వెలువడిన ‘మన్ కి బాత్ ఎ సోషల్ రెవల్యూషన్ ఆన్ రేడియో’ను రచించింది?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) ఎ.సూర్యప్రకాశ్
సి) కె.సి.మాథుర్ డి) రాజేష్ జైన్

3. మానవ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం?
ఎ) ఆగస్టు 2 బి) జూలై 30
సి) జూలై 25 డి) ఆగస్టు 8

4. డిఆర్‌డిఒ రూపొందించిన తొలి స్వదేశీ మానవరహిత యుద్ధ ట్యాంక్?



ఎ) వైజయంతి
బి) మిథుల
సి) మంత్ర
డి) ఫారత్

5. డిఆర్‌డిఒకు సంబంధించి సరైనది?
ఎ) డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్
బి) స్థాపన - 1958 సి) డైరెక్టర్ - క్రిస్టోఫర్
డి) పైవన్నీ

6. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో పురుషుల విభాగంలో అత్యుత్తమంగా 8వ ర్యాంక్ ఎవరిది?
ఎ) సాయిప్రణీత్ బి) పారుపల్లి కశ్యప్
సి) కిదాంబి శ్రీకాంత్ డి) అజయ్ జయరాం

7. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన మహిళల ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా 5వ ర్యాంక్ పొందినది?
ఎ) సైనా నెహ్వాల్ బి) సయాలి గోఖలే
సి) పి.వి.సింధు డి) గుత్తా జ్వాలా

8. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వందేమాతరం తప్పనిసరిగా ఆలపించాలని ఇటీవల ఏ హైకోర్టు తీర్పునిచ్చింది?
ఎ) మద్రాస్ హైకోర్టు బి) అలహాబాద్ హైకోర్టు
సి) కేరళ హైకోర్టు డి) ముంబై హైకోర్టు

9. ఆసియా నోబెల్‌గా పరిగణించే రామన్ మెగసెసె అవార్డుకు సంబంధించిన సరైనది?
ఎ) 1958 నుంచి ప్రదానం బి) విభాగాలు - 6
సి) తొలి భారత గ్రహీత - ఆచార్య వినోబా భావే (1958) డి) పైవన్నీ

10. అండర్ 19 ఆసియా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు 2018లో ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఇండోనేషియా బి) ఇండియా
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

11. ఇటీవల మరణించిన ఎన్.ధరంసింగ్ ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
ఎ) పంజాబ్ బి) హర్యానా సి) కర్ణాటక డి) మహారాష్ట్ర

12. దేశంలోనే తొలిసారిగా ‘ఆన్ గో’ అనే మొబైల్ ఆధారిత టికెట్ వ్యవస్థను ప్రవేశపెట్టిన మెట్రో రైలు?
ఎ) కోల్‌కతా మెట్రో బి) ఢిల్లీ మెట్రో
సి) బెంగళూరు మెట్రో డి) ముంబై మెట్రో

13. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజి ఇటీవల 'India Quake' అనే మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. సిస్మోలసిజి అంటే?
ఎ) భూకంపాల అధ్యయన శాస్త్రం
బి) మృత్తిక అధ్యయన శాస్త్రం
సి) వాతావరణ అధ్యయన శాస్త్రం
డి) జనాభా అధ్యయన శాస్త్రం

14. ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం?
ఎ) జూలై 29 బి) జూలై 30
సి) జూలై 28 డి) ఆగస్టు 7

15. ఆసియాభివృద్ధి బ్యాంక్ గవర్నర్స్ బోర్డుకు భారత తరపున ఇటీవల ఎవరు నామినేట్ అయ్యారు?
ఎ) శక్తికాంత్ దాస్
బి) సుభాష్ చంద్రగార్గ్
సి) అమితాబ్ కాంత్
డి) అరవింద్ సుబ్రమణియం



ఎస్.మహిపాల్ రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

16. ఆసియాభివృద్ధి బ్యాంక్‌కు సంబంధించి సరైనది?
ఎ) స్థాపన - 1966
బి) ప్రధాన కార్యాలయం - మనీలా (ఫిలిప్పీన్స్)
సి) సభ్య దేశాలు - 67
డి) పైవన్నీ

17. కార్గిల్ విజయానికి గుర్తుగా జూలై 26న విజయ్‌దివస్‌గా నిర్వహిస్తారు. అయితే కార్గిల్ విజయం కోసం సైన్యం చేపట్టిన కార్యక్రమం?
ఎ) ఆపరేషన్ పరాక్రమ్ బి) ఆపరేషన్ విజయ్
సి) ఆపరేషన్ రాహత్
డి) ఆపరేషన్ సంకటమోచన్

18. బెంగాల్ ప్రభుత్వం అందించే ‘మహానాయక్ సమ్మాన్-2017’ అవార్డు గ్రహీత?
ఎ) శరద్ పవార్ బి) విరాట్ కోహ్లి
సి) శకుంతల బారువ డి) లతా మంగేష్కర్

19. ‘ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్-2021’కి ఆతిథ్యం ఇవ్వనున్న దేశం?
ఎ) క్యూబా బి) ఇండియా సి) మంగోలియా డి) టర్కీ

జికె అండ్ కరెంట్ అఫైర్స్

20. దేశంలోనే తొలిసారిగా ప్రైవేటు రంగ సంస్థ రిలయన్స్ నిర్మించిన గస్తీ నౌకలు?
ఎ) భారతి, కోకిల బి) శచి, శృతి
సి) భారతి, సింధు డి) సింధు, సాగరిక

21. 'CANDI' అనే పేరుతో బెంగళూరు కేంద్రంగా తొలి డిజిటల్ బ్యాంకింగ్ శాఖను ప్రారంభించింది?
ఎ) బ్యాంక్ ఆఫ్ ఇండియా బి) కర్ణాటక బ్యాంక్
సి) కెనరా బ్యాంక్ డి) ఇండియన్ బ్యాంక్

22. కాంబోడియాలోని ఆంగ్‌కోర్‌వాట్ వంటి సాంస్కృతిక కేంద్రాల పరిరక్షణకు చేసిన కృషికి 2017లో ‘రామన్ మెగసెసె’ అవార్డు పొందింది?
ఎ) గిత్సె షణ్ముగం(శ్రీలంక)
బి) టోనిటో(సింగపూర్)
సి) లిలియ లె డిమ(ఫిలిప్పీన్స్)
డి) యొషియాకి ఇషిజావ(జపాన్)

23. యాక్సిస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తిరిగి నియామకమైనవారు?



ఎ) పి.ఎస్.జయకుమార్
బి) దీనబంధు మహాపాత్ర
సి) జైకుమార్ నర్గ్
డి) శిఖాశర్మ

24. తీర ప్రాంత ప్రజలు, వర్గాలకు అన్ని రకాల సమాచారం, సలహాలు అందించడానికి కేంద్రం ప్రారంభించిన సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టు?
ఎ) సేతు సముద్రం బి) సాగరవాసి
సి) సాగరిక డి) సాగర సహాయ్

25. సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ట్రాక్‌ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) మహారాష్ట్ర
సి) ఆంధ్రప్రదేశ్ డి) త్రిపుర

26. ఇటీవల మండే స్వభావం గల ఐస్(మిథేన్ హైడ్రేట్) నుంచి విజయవంతంగా సహజ వాయువును వేరు చేసిన దేశం?
ఎ) జపాన్ బి) కెనడా సి) రష్యా డి) చైనా

27. పనామా పత్రాల లీకేజీ నేపథ్యంలో పదవి కోల్పోయిన పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఏ పార్టీకి చెందినవాడు?
ఎ) పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ
బి) తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్
సి) పాకిస్థాన్ ముస్లిం లీగ్
డి) అవామి నేషనల్ పార్టీ

28. 2017 జూలై 27న ట్రాన్స్ జెండర్లు మిలటరీలో పనిచేయడానికి అనర్హులుగా ప్రకటించిన దేశం?
ఎ) ఫ్రాన్స్ బి) నైజీరియా
సి) అమెరికా డి) బొలీవియా

29. దేశ అత్యున్నత న్యాయమూర్తులను ఏ ఇతర సంస్థలతో సంప్రదించకుండానే నియమించే అధికారం అధ్యక్షుడికి అప్పగిస్తూ రాజ్యాంగాన్ని సవరించిన దేశం?
ఎ) బొలీవియా బి) జింబాబ్వే
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

30. ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ద్రవ్యనిధి సంస్థల నుంచి పూర్తిగా విముక్తి పొందినట్లు ప్రకటించిన దేశం?
ఎ) కొలంబియా బి) సోమాలియా
సి) సిరియా డి) బొలీవియా

31. 2017 జూలై 27న ‘సిమోర్గ్’ అనే ఉపగ్రహ ఆధారిత రాకెట్‌ను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన దేశం?
ఎ) ఉత్తర కొరియా బి) ఇరాన్
సి) పాలస్తీన డి) ఇజ్రాయెల్

32. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2017 ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 వరకు ఏ వ్యాధుల కోసం ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది?
ఎ) తట్టు, రూబెల్లా బి) తట్టు, హెపటైటిస్
సి) రుబెల్లా, పోలియో డి) తట్టు, టెటానస్

33. హంగేరియన్ ఫార్ములా వన్ గ్రాండ్‌ప్రి-2017 విజేత?
ఎ) లూయిస్ హామిల్టన్ బి) రైకోనిన్
సి) సెబాస్టియన్ వెటెల్ డి) బొట్టాస్

34. ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనను ఇటీవల ప్రారంభించిన దేశం?
ఎ) ఇండియా బి) చైనా సి) స్విట్జర్లాండ్ డి) జర్మనీ

35. ఇటీవల చైనాలోని ఫుజియల్ ప్రావిన్స్‌లో విధ్వంసం సృష్టించిన టైఫూన్?
ఎ) హైటాంగ్ బి) నొమురా
సి) తుయుయు డి) ఇయాంగ్

36. ‘ఫోర్బ్స్’ ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానంలో ఎవరిది?



ఎ) బిల్‌గేట్స్(మైక్రోసాఫ్ట్)
బి) జెఫ్ బెజోస్ (అమెజాన్)
సి) వారన్ బఫెట్ (వాల్‌మార్ట్)
డి) అజీం ప్రేమ్‌జీ(విప్రో)

37. ఆహార పదార్థాలు, పానియాల్లో ద్రవ నైట్రోజన్ కలపడంపై నిషేధం విధించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) హర్యానా
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

38. ప్రపంచంలోనే 100 శాతం ‘గ్రీన్ రైల్వే’గా ఇటీవల గుర్తింపు పొందినది?
ఎ) చెన్నై మెట్రో రైల్వే
బి) బెంగళూరు మెట్రో రైల్వే
సి) కోల్‌కత మెట్రో రైల్వే డి) ఢిల్లీ మెట్రో రైల్వే

39. 2017 జూలై 27, 28 తేదీల్లో బ్రిక్స్ దేశాల జాతీయ భద్రత సలహాదారుల సమావేశాన్ని నిర్వహించిన నగరం?
ఎ) సోచి(రష్యా) బి) ఫోర్టలెజా(బ్రెజిల్)
సి) బీజింగ్(చైనా) డి) డర్బన్(దక్షిణాఫ్రికా)

40. ‘హంబంటోటా’ పోర్టులో 70 శాతం వాటాను ఏ దేశానికి విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయించింది?
ఎ) ఫిలిప్పీన్ బి) ఇండియా సి) జపాన్ డి) చైనా

సమాధానాలు

1) సి	7) సి	13) ఎ	20) బి	27) సి	34) సి
2) డి	8) ఎ	14) డి	21) సి	28) సి	35) ఎ
3) బి	9) డి	15) బి	22) డి	29) బి	36) బి
4) సి	10) ఎ	16) డి	23) డి	30) డి	37) బి
5) డి	11) సి	17) బి	24) బి	31) బి	38) డి
6) సి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) సి
		19) బి	26) డి	33) సి	40) డి

ఉద్యోగాలు

ఇండియన్ నేవీ

కేరళ ఎజిమలాలోని ఇండియన్ నేవీ- ఎగ్జిక్యూటివ్& టెక్నికల్ బ్రాంచ్‌ల్లో షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్స్, నేవల్ ఆర్మమెంట్ ఇన్‌స్పెక్టరేట్ కేడర్‌లో పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకోసం ఇంజనీర్స్ నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులకు సంబంధించిన కోర్సు 2018 జూన్ నుంచి ప్రారంభమవుతుంది.

ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ హైడ్రోగ్రఫీ

టెక్నికల్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ నేవల్ ఆర్కిటెక్చర్

వయసు: అభ్యర్థులు 1993 జూలై 2 నుంచి 1999 జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి.

అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఇంటిగ్రేటెడ్ కోర్సులు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. చివరి ఏడాది చదువుతున్నవారు కూడా అర్హులే

ఎంపిక: అకడమిక్ మెరిట్, సర్వీస్ సెలెక్షన్ బోర్డ్(ఎస్ఎస్‌బి) ఇంటర్వ్యూ ద్వారా

ఇంటర్వ్యూ కేంద్రాలు: బెంగళూరు/ భోపాల్/ కోయంబత్తూరు, విశాఖపట్నం

ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 5 నుంచి

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25

వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in

జిటిబిహెచ్

న్యూఢిల్లీలోని గురు తేజ్ బహదూర్ హాస్పిటల్ (జిటిబిహెచ్)- **జూనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 176(జనరల్ వర్గానికి 90, ఎస్సీలకు 26, ఎస్టీలకు 13, ఒబిసిలకు 47 పోస్టులను కేటాయించారు)

అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఢిల్లీ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి. దరఖాస్తు తేదీకి రెండేళ్ల ముందు ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు అనర్హులు.

వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించరాదు

ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా

ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు

ఎంపికైన అభ్యర్థుల లిస్టు విడుదల: ఆగస్టు 19న

దరఖాస్తు ఫీజు: రూ.500

దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 8

చిరునామా: Medical Director, GTB Hospital, Delhi

వెబ్‌సైట్: http://www.delhi.gov.in

రాజ్యసభ సెక్రటేరియెట్

రాజ్యసభ సెక్రటేరియెట్ - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 115

పోస్టులు - ఖాళీలు: పార్లమెంటరీ ఇంటర్‌ప్రిటర్ (ఇంగ్లీష్ / తెలుగు 1, ఒడియా 1), అసిస్టెంట్ లెజిస్లేటివ్ / కమిటీ / ప్రోటోకాల్/ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ 20, స్టెనోగ్రాఫర్ (ఇంగ్లీష్) 11, సెక్యూరిటీ అసిస్టెంట్(గ్రేడ్ 2) 21, సెక్రటేరియెట్ అసిస్టెంట్ (ఇంగ్లీష్ 30, హిందీ 7, ఉర్దు 2), ట్రాన్స్‌లేటర్ 19, ప్రూఫ్ రీడర్ 3)

అర్హత: డిగ్రీ/ సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నిమిషానికి 40 ఇంగ్లీష్/ హిందీ పదాల టైపింగ్.

వయసు: పోస్టును అనుసరించి దరఖాస్తు నాటికి 18 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.

ప్రొబెషన్: రెండేళ్లు

ఎంపిక: ప్రిలిమినరీ & మెయిన్ ఎగ్జామ్స్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ద్వారా

ప్రిలిమినరీ ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం

దరఖాస్తు ఫీజు: రూ.300


ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 18


వెబ్‌సైట్: www.rajyasabha.nic.in

What is the ratio between the speed..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) Study the following line graph carefully and answer the given question. The first line graph shows the total distance travelled by 5 different trains on Monday, while the second graph shows the corresponding time taken to cover that distance.





1. If the average speed of Train L on Monday and Tuesday is 75 km/hr, while the time of travelling is same on both the days, then find the total distance travelled by Train L on Tuesday.
(1) 290 km (2) 240 km (3) 280 km (4) 250 km
(5) None of these

2. What is the ratio between the speed of Train M and Train O on Monday ?
(1) 4 : 5 (2) 3 : 4 (3) 2 : 3 (4) 3 : 5
(5) None of these

3. The speed of the slowest Train is **approximately** what percent of the speed of fastest Train on Monday?
(1) 48% (2) 54% (3) 60% (4) 64%
(5) None of these

4. If the speed of Train M is decreased by 25% on Tuesday and of Train L increases by 20% on Tuesday, then speed of Train M on Tuesday is **approximetely** what percentage of speed of Train L on Tuesday ?
(1) 62% (2) 64% (3) 68% (4) 66%
(5) None of these

5. If the distance travelled by Train O is increased by $11\frac{1}{9}$% km on Tuesday, while the time of travelling of Train O on Tuesday is 4 hrs, then find the speed of Train O on Tuesday.
(1) 72 km/hr (2) 90 km/hr
(3) 112.5 km/hr (4) 100 km/hr
(5) None of these

6. Sohan bought a Mobile and a Laptop for ₹ 78,000. He sold the Mobile at a gain of 25% and the Laptop at a loss of 15% and thereby gaining 5% on the whole transaction, then find the cost price of Mobile.
(1) ₹ 39,000 (2) ₹ 34,000 (3) ₹ 30,000
(4) ₹ 38,000 (5) None of these

7. A and B started a business with the investments in the ratio of 5 : 3 respectively. After 6 months from the start of the business, C joined them and the respective ratio between the investments of B and C is 2 : 3. If the annual profit earned by them is ₹ 12,300, what is the difference between B's share and C's share in the profit ?
(1) ₹ 900 (2) ₹ 800 (3) ₹ 600 (4) ₹ 400 (5) ₹ 700

8. A group of 30 men, working 4 hours a day can do a piece of work in 10 days. Find the number of days in which another group of 45 men working 8 hrs a day can do twice the work. Assume that 2 men of the first group do as much work in 2 hours as 4 men of the second group do in 1 hr.
(1) $6\frac{1}{3}$ days (2) $6\frac{2}{3}$ days (3) $5\frac{5}{6}$ days
(4) $3\frac{1}{6}$ days (5) None of these

9. Javed borrowed some money at the rate of 7% per annum for the first three years, 9% per annum for the next six years and 10% per annum for the period beyond nine years. If the total interest paid by him at the end of fifteen years is ₹ 4050, how much money did he borrow?(if simple interest be reckoned)
(1) ₹ 2800 (2) ₹ 3600 (3) ₹ 3000 (4) ₹ 3500
(5) None of these

10. The average marks of 100 students were found to be 40. Later on it was discovered that a score of 53 was misread as 83. Find the correct average corresponding to the correct score.



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

(1) 38.7 (2) 39 (3) 39.7 (4) 41
(5) None of these

Direction (11-15) : In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $a > b$ (2) $a \geq b$
(3) $a < b$ (4) $a \leq b$
(5) $a = b$ or the relationship can't be established

11. I. $a(a + 7) -30$ II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$

12. I. $6a^2 -32a + 42 = 0$
II. $6b^2 +25b + 21 = 0$

13. I. $5a^{15}\left(a^{-12}\right) = 640$ II. $\frac{1}{24}b^{13} = \frac{1}{192}b^{15}$

14. I. $20a^2 - 108a + 144 = 0$
II. $25b^2 - 90b + 72 = 0$

15. I. $9a^2 + 81a + 162 = 0$
II. $7b^2 - 7b - 84 = 0$

Hints & Solutions

(1-5) :

1. (3) speed of Train L on Monday
$= \frac{245}{3.5} = 70$ km /hr
∴ speed of Train L on Tuesday
$= 2 \times 75 - 70 = 80$ km/hr
∴ Required distance travelled by Train L on tuesday
$= 80 \times 3.5 = 280$ km

2. (1) Required ratio
$= \frac{180}{2.5} : \frac{405}{4.5} = 72 : 90 = 4 : 5$

3. (2) Speed of Train L $= \frac{245}{3.5}$
$= 70$ km/hr
Speed of Train M $= \frac{180}{2.5}$
$= 72$ km/hr
Speed of Train N $= \frac{285}{5}$
$= 57$ km/hr
Speed of Train O $= \frac{405}{4.5}$
$= 90$ km/hr
Speed of Train P $= \frac{315}{3}$
$= 105$ km/hr
Required % $= \left(\frac{57}{105} \times 100\right)$%
$= 54.28\% \approx 54\%$

4. (2) Speed of Train M on Monday
$= 72$ km/hr
Speed of Train M on Tuesday
$= 72 \times \frac{75}{100} = 54$ km/hr
Speed of Train L on Monday
$= 70$ km/hr
Speed of Train L on Tuesday
$= 70 \times \frac{120}{100} = 84$ km/hr
Required% $= \left(\frac{54}{89} \times 100\right)$%
$= 64.28\% \approx 64\%$

5. (3) Distance travelled by Train O on Tuesday
$= 405 \times \frac{1000}{9 \times 100} = 450$ km
Required Speed
$= \frac{450}{4} = 112.5$ km/hr

6. (1) By Alligation method
Mobile + 25% Laptop – 15%
+5%
[5–(–15)] = 20% [25 –5)] = 20%
Required ratio = 1 : 1
C.P of mobile $= \frac{78000}{2} \times 1$
= ₹ 39,000

7. (1) A : B = 5 : 3 = 10 : 6
B : C = 2 : 3 = 6 : 9
A : B : C = 10 : 6 : 9
Ratio of profit
= 10 × 12 : 6 × 12 : 9 × 6
= 20 : 12 : 9
Required difference $= \frac{12300}{41} \times 3$
= ₹ 900

8. (2) Let in first group a man can do x unit in 1 hr and in second group a man can do y unit in 1 hr.
ATQ,
$2 \times x \times 2 = 4 \times y \times 1$
$\Rightarrow x = y$
$2 \times 30 \times 4 \times 10 = 45 \times 8 \times d$
(Here d = days)
$d = \frac{2 \times 30 \times 4 \times 10}{45 \times 8}$
$= 6\frac{2}{3}$ day

9. (3) Let the borrowed sum be ₹ x.
ATQ, $\frac{x \times 7 \times 3}{100} + \frac{5 \times 9 \times 6}{100} + \frac{5 \times 10 \times 6}{100}$
= 4050
$\Rightarrow 0.21x + 0.54x + 0.60x = 4050$
$\Rightarrow x = \frac{4050}{1.35}$ = ₹ 3,000

10. (3) Average marks of 100 students = 40
Total marks = 40 × 100 = 4000
Required correct average
$= \frac{4000 - (83 - 53)}{100} = \frac{3970}{100} = 39.7$

(11-15):

11. (3) I. $a(a + 7) = 30$
$\Rightarrow a^2 + 7a - 30 = 0$
$\Rightarrow a^2 + 10a - 3a - 30 = 0$
$\Rightarrow a(a + 10) - 3(a + 10) = 0$
$\Rightarrow (a - 3)(a + 10) = 0$
$\Rightarrow a = 3, -10$
II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
$\Rightarrow b = \frac{20}{6} = \frac{10}{3}$
Clearly, $a < b$

12. (1) I. $6a^2 - 32a + 42 = 0$
$\Rightarrow 6a^2 - 18a - 14a + 42 = 0$
$\Rightarrow 6a(a - 3) - 14(a - 3) = 0$
$\Rightarrow (6a - 14)(a - 3) = 0$
$\Rightarrow a = \frac{14}{6}, 3$
II. $6b^2 + 25b + 21 = 0$
$\Rightarrow 6b^2 + 18b + 7b + 21 = 0$
$\Rightarrow 6b(b + 3) + 7(b + 3) = 0$
$\Rightarrow (6b + 7)(b + 3) = 0$
$\Rightarrow b = \frac{-7}{6}, -3$ clearly $a > b$

13. (4) I. $5a^{15}(a^{-12}) = 640$
$\Rightarrow a^{15} \times a^{-12} = \frac{640}{5}$
$\Rightarrow a^3 = 128 \Rightarrow a = 4\sqrt{2}$
II. $\frac{1}{24}b^{13} = \frac{1}{142}b^{15}$
$\Rightarrow \frac{b^{15}}{b^{13}} = \frac{192}{24} \Rightarrow b^2 = 8$
$\Rightarrow b = +2\sqrt{2}, -2\sqrt{2}$
Clearly, $a > b$

14. (2) I. $20a^2 - 108a + 144 = 0$
$\Rightarrow 5a^2 - 27a + 36 = 0$
$\Rightarrow 5a^2 - 15a - 12a + 36 = 0$
$\Rightarrow 5a(a - 3) - 12(a - 3) = 0$
$\Rightarrow (5a - 12)(a - 3) = 0$
$\Rightarrow a = \frac{12}{5}, 3$
II. $25b^2 - 90b + 72 = 0$
$\Rightarrow 25b^2 - 60b - 30b + 72 = 0$
$\Rightarrow 5b(5b - 12) - 6(5b - 12) = 0$
$\Rightarrow (5b - 6)(5b - 12) = 0$
$\Rightarrow b = \frac{6}{5}, \frac{12}{5}$
Clearly $= a \geq b$

15. (4) I. $9a^2 + 81a + 162 = 0$
$\Rightarrow 9a^2 + 54a + 27a + 162 = 0$
$\Rightarrow 9a(a + 6) + 27(a + b) = 0$
$\Rightarrow (9a + 27)(a + 6) = 0$
$\Rightarrow a = -\frac{27}{9}, -6 = -3, -6$
II. $7b^2 - 7b - 84 = 0$
$\Rightarrow b^2 - b - 12 = 0$
$\Rightarrow b^2 - 4b + 3b - 12 = 0$
$\Rightarrow b(b - 4) + 3(b - 4) = 0$
$\Rightarrow (b + 3)(b - 4) = 0$
$\Rightarrow b = -3, 4$
Clearly, $a \leq b$

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: పీజీ డిప్లొమా(క్లౌడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ)
కాల వ్యవధి: 24 వారాలు
కోర్సుల ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
కోర్సు: జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా
విభాగం: బిగ్ డేటా అనలిటిక్స్
కాల వ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగాలు: ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1/ ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్/ జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్
కాల వ్యవధి: 12 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

కాకతీయ విశ్వవిద్యాలయం

వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్యా కేంద్రం- **డిగ్రీ కోర్సుల్లో** ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: బిఏ/ బికాం(జనరల్/ కంప్యూటర్స్)
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు డైరెక్ట్ అడ్మిషన్ ఉంటుంది. ఎటువంటి విద్యార్హత లేని అభ్యర్థులు యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది.
వయసు: 18 ఏళ్లు నిండి ఉండాలి
యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష: సెప్టెంబరు 10
దరఖాస్తు ఫీజు: రూ.200
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి దగ్గరలోని స్టడీ సెంటర్‌లో సమర్పించాలి.
దరఖాస్తు చేరడానికి ఆఖరు తేదీ: సెప్టెంబరు 1
వెబ్‌సైట్: www.sdlceku.co.in

ఐఐఎఫ్‌టి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టి)- ఎంబీఏ (ఇంటర్నేషనల్ బిజినెస్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
క్యాంపస్‌లు: న్యూఢిల్లీ, కోల్‌కతా, కాకినాడ (ఆంధ్రప్రదేశ్)
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో మూడేళ్ల డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఆఖరు ఏడాది చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, రైటింగ్ స్కిల్ అసెస్‌మెంట్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. విదేశీ అభ్యర్థులకు జిమ్యాట్ స్కోరు, ఇంటర్వ్యూ ద్వారా ప్రవేశం కల్పిస్తారు.
రాత పరీక్ష: నవంబరు 26న
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
విదేశీ విద్యార్థులు జిమ్యాట్ స్కోరు సబ్మిట్ చేసేందుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 15
వెబ్‌సైట్: www.iift.edu

ఉద్యోగాలు

ఎన్ఐఇపిఐడి

నెల్లూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చ్యువల్ డిజెబిలిటీస్(ఎన్ఐఇపిఐడి)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ ప్రొఫెసర్స్(మెడికల్ పిఎంఆర్/ స్పెషల్ ఎడ్యుకేషన్), ప్రోస్థటిస్ట్& ఆర్థోటిస్ట్, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, అకౌంటెంట్, ఓరియంటేషన్& మొబైల్ ఇన్‌స్ట్రక్టర్
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.niepid.nic.in

తీరు మారకుంటే చర్యలు తప్పవు

జియ్యమ్మవలస: విధి నిర్వహణలో తీరు మారకుంటే చర్యలు తప్పవని మండల ఐకేపీ క్లస్టర్ కో ఆర్డినేటర్లకు వెలుగు ఏపీడీ కె.సావిత్రి హెచ్చరించారు. బుధవారం ఆమె మండల కేంద్రంలో ఉన్న వెలుగు కార్యాలయంలో సిబ్బందితో మాట్లాడారు. హార్టీకల్చర్, ఎవెన్యూప్లాంటేషన్, గడ్డి పెంపకం, బ్యాంకు రుణాలు ఇప్పించడంపై సమీక్షించారు. ఇందులో కొందరు సీసీలు పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనితీరు మార్చుకోకుంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసరావు, ఏపీఎం వి.మోహన్, సీసీలు పాల్గొన్నారు.

తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ రక్షణ

గొట్టివలస (గరుగుబిల్లి): బిడ్డకు తల్లిపాలతోనే సంపూర్ణ రక్షణ ఉంటుందని పార్వతీపురం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎన్.గౌరమ్మ అన్నారు. బుధవారం రావివలసలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డకు ముర్రు పాలు తాగించడం కారణంగా రోగ నిరోధకక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు బాలింతలు, గర్భిణిల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రక్తహీనతకు గురికాకుండా పోషక పదార్థాలను అందిస్తున్నామన్నారు. గర్భిణిలు ప్రసవం అయ్యేంతవరకూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిసర గ్రామాలకు చెందిన వారు పాల్గొన్నారు.



రావివలసలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

బాలింత మృతిపై దర్యాప్తు చేయాలి

కురుపాం రూరల్: సకాలంలో వైద్యం అందక గత నెల 22వ తేదీన మరణించిన గర్భిణి తోయిక అనసూయ కుటుంబాన్ని కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి బుధవారం పరామర్శించారు. మృతురాలి భర్త కృష్ణమూర్తి సంఘటనను ఎమ్మెల్యేకు వివరించారు. బాలింత మృతిపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి నిర్లక్ష్యానికి కారణమైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. గతంలో దండుసూరలో పుగాకు శారద అనే గర్భిణి మృతిపై గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే వెంట వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర నాయకుడు పరీక్షిత్ రాజు, జడ్పీటీసి సభ్యురాలు శెట్టి పద్మావతి పాల్గొన్నారు.



తోయిక కృష్ణమూర్తిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

వ్యర్థాలబారి నుంచి రక్షించాలి

గరుగుబిల్లి: కోళ్ల వ్యర్థాలబారి నుంచి రక్షించాలని రావుపల్లి ఎస్సీ కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం మండల అభివృద్ధి కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ ఎంపీడీవో జి.పార్వతికి వినతిపత్రం అందించారు. ఎస్సీ కాలనీకి సమీపంలో చికెన్ కేంద్రాలు, కోళ్ల ఫారాలు పెట్టి వ్యర్థాలతో కాలనీ ప్రాంతంలో కలుషితం చేస్తున్నారని పేర్కొన్నారు. దీని కారణంగా కాలనీ వాసులు వాంతులు, విరోచనాలు, జ్వరాల బారిన పడుతున్నారన్నారు. దుకాణాలు నిర్వహించవద్దని నోటీసులు అందించినా నేటికీ స్పందన లేదన్నారు. దుకాణాలు, కోళ్ల ఫారాలు ఈ ప్రాంతంలో ఉంచకూడదని ఎంపీడీవో, ఎస్ఐ, సర్పంచ్ తెలియపర్చినా పట్టించుకోవడం లేదన్నారు. సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. దీనిపై స్పందించిన ఎంపీడీవో గ్రామాన్ని పరిశీలించి అసౌకర్యం కల్పిస్తున్న వ్యాపారులపై చర్యలు చేపడతామని తెలిపారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్సీ కాలనీవాసులు

ఐటీడీఏ పీవో తీరు దారుణం

చినమేరంగి (జియ్యమ్మవలస): గిరిజనుల సమస్యలు చెప్పాలని వెళుతున్న నాయకులపై ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి డాక్టర్ లక్ష్మీశ దారుణంగా వ్యవహరిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కోలక లక్ష్మణమూర్తి ఆరోపించారు. ఈ మేరకు న్యాయం చెయ్యాలని కూరుతూ గిరిజన సంఘం నాయకులు కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణిని కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లాలో గిరిజనులు ముఖ్యంగా విద్య, వైద్యం, రహదారులు వంటి సౌకర్యాల లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వసతిగృహాలు, పాఠశాలలు, కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేవన్నారు. గిరిజన నిరోద్యోగులకు ఉపాధి అవకాశాలు లేక రోడ్డున పడుతున్నారన్నారు. పార్వతీపురం వైకేఎం కాలనీ వైటీసీలో శిక్షణ పొందుతున్న యువతులపై మేనేజర్ అసభ్యకరంగా ప్రవర్తించిన విషయం విద్యార్థులు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తెలిపారు. అంతేకాకుండా రోజంతా ఐటీడీఏ ముందు ధర్నా చేసి ఒక యువతి సొమ్మసిల్లి పడిపోయినా కనీసం పీవో పట్టించుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. తిరిగి వైటీసీ మేనేజర్‌ను రక్షించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గురు, శుక్రవారాల్లో విశాఖ ఏజెన్సీలో పర్యటిస్తున్న శాసనసభా పక్ష గిరిజన సంక్షేమ కమిటీ ముందు ఐటీడీఏ పీవో విషయం ప్రస్తావించి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీరామ్మూర్తి, జిల్లా రైతు సంఘం కన్వీనర్ ఆర్‌వీఎస్ కుమార్, జిల్లా గిరిజన సమాఖ్య గౌరవధ్యక్షుడు ఆర్.అర్జునదొర, డి.సతారాం, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పి.రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శ్రీపుష్పవాణికి గిరిజన నాయకుల వినతిపత్రం



ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న గిరిజన నాయకులు

బ్రహ్మకుమారీల రక్షాబంధన్ వేడుకలు

శృంగవరపుకోట : ఎస్.కోటలో బుధవారం బ్రహ్మకుమారీలు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీలు శశికళ, శ్రీలత, శైలజ, నారాయణరావు ప్రజాప్రతినిధులు, అధికారులకు రక్షా బంధనాలు కట్టారు. వీరు రాఖీలు కట్టిన వారిలో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, రాష్ట్ర తెలుగుమహిళ అధ్యక్షురాలు శోభా హైమా వతి, ఎంపీపీ రెడ్డి వెంకన్న, జడ్పీటీసీ సభ్యురాలు సుకూరు రామ లక్ష్మి ఉన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛభారత్

శృంగవరపుకోట : పుణ్యగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో బుధవారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. కళాశాల ప్రి న్సిపాల్ డాక్టర్ టీవీస్ రామనూజం. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కృష్ణకుమార్ ఆధ్వర్యంలో తరగతి గదులను ఉ పాధ్యాయులు, విద్యార్థులు శుభ్రం చేశారు. కార్యక్రమం 15 రోజుల పాటు సాగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

శశికళాదేవి కలల సాకారానికే కళాశాల

● ఎమ్మెల్సీ విజయరామరాజు

చినమేరంగి (జియ్యమ్మవలస): నా ధర్మపత్ని శశికళాదేవి కలల సాకారానికే ఈ కళాశాల ఏర్పాటు చేయడమైందని ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజు అన్నారు. చినమేరంగిలో రూ. 6.5 కోట్లతో నిర్మించిన శ్రీమతి శత్రుచర్ల శశికళాదేవి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నూతన భవనాన్ని విజయరామరాజు ధర్మపత్ని శశికళాదేవి చేతులమీదుగా బుధవారం ప్రారంభోత్సవం చేశారు. తాళ్లడుమ్మ సర్పంచ్ ముప్పర్తి ఝాన్సీలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ ఏవీ విజయసింహ, బోధనా సిబ్బంది శత్రుచర్ల విజయరామరాజు, శశికళాదేవి దంపతులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ విజయరామరాజు మాట్లాడుతూ వెన్నుతట్టి రాజకీయ జీవితంలో మకుటం లేని మహరాజులా తీర్చిదిద్దినది నా ధర్మపత్ని శశికళే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వీటీ జనార్దన్ థాట్రాజ్, ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్‌కుమార్, మాజీ ఏఎంసీ చైర్మన్ డొంకాడ రామకృష్ణ, తెలుగుదేశం నాయకులు నంగిరెడ్డి మధుసూదనరావు, గులిపల్లి సుదర్శనరావు, అక్కేన మధుసూదనరావు, ద్వారపురెడ్డి ధనుంజయరావు, బీఎస్‌జే నాయుడు, అంధవరపు కోటేశ్వరరావు, గరుగుబిల్లి ఎంపీపీ ఉషాసరస్వతి పాల్గొన్నారు.



విజయరామరాజు దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

నిబంధనల మేరకే గృహ లబ్ధిదారుల గుర్తింపు

గొట్టివలస (గరుగుబిల్లి): నిబంధనల మేరకే అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్టు ఎంపీడీవో జి.పార్వతి చెప్పారు. బుధవారం గొట్టివలసలో గృహ నిర్మాణ లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత జన్మభూమిలో గృహాలు మంజూరు చేయాలని 2,248 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. లబ్ధిదా రుల గుర్తింపునకు నాలుగు బృందాలను ఏర్పాటు చే సినట్టు మండల గృహ నిర్మాణశాఖ ఏఈ దొనక చిరంజీవి తెలిపారు. ఈ నెల 8వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల జాబితాను ఈ నెల 10లోగా ఉన్నతాధికారులకు అందించనున్నట్టు చెప్పారు. ఎంపిక చేసిన వారికి చెందిన రేషన్, ఆధార్, బ్యాంకు నఖళ్లతో పాటు ఫోన్ నెంబర్లను అందించా లన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోను నారాయణ స్వామి, ఆసుపత్రి కమిటీ చైర్మన్ పి.పూ ర్ణచంద్రరావు, బోను ధనుంజయరావు, సిబ్బంది పాల్గొన్నారు.



గొట్టివలసలో గ్రామ సభ దృశ్యం

సగటు వేతనం అందేలా చూడండి

ఉపాధి హామీ వేతనదారులకు సగటు వేతనం అందేలా దృష్టి సారించాలని ఎంపీడీవో అన్నారు. బుధవారం మండల అభివృద్ధి కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పనులను వేగవంతం చేస్తూ వేతనదారుల సంఖ్యను పెంచాలన్నారు. ఓడీఎఫ్ గ్రామాల్లో శత శాతం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొనేలా అవగాహన కల్పించి లక్ష్యాలను పూర్తిచేయాలన్నారు. నీరు-ప్రగతి లక్ష్యాలను అధిగమించాలన్నారు. ఉపాధి హామీ ఏపీవో టి.రామకృష్ణం నాయుడు మాట్లాడుతూ వేతనం అందని వారి ఆధార్, బ్యాంకు ఖాతాలు సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఈసీ వైఆర్‌డీ ప్రసాద్, వెంగల శంకరరావు, వెలుగు ఏపీఎం కె.భారతి, సాంకేతిక, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ముప్పు



వైర్లు కిందకు వేలాడుతున్న ట్రాన్స్‌ఫార్మర్

కొత్తవలస రూరల్: దేశపాత్రునిపాలెంలోని ట్రాన్స్‌ఫార్మర్ వైర్లు భయానకంగా తయారవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులకు సైతం అందేంత ఎత్తులో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని వాపోయారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ప్రమాదభరితంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చాలని వారు కోరుతున్నారు. గతంలో విద్యుత్ తీగలు తగిలి అనేక మంది గాయాల పాలయారని గ్రామస్థులు తెలిపారు.

వృద్ధ మిత్రులకు అండగా ఉంటాం

● ఎస్ఐ పాపాపావు హామీ

చినమేరంగి (జియ్యమ్మవలస): 60 ఏళ్లు దాటిన వృద్ధుల ఫిర్యాదులపై స్పందిస్తూ వారికి అండగా ఉంటామని చినమేరంగి ఎస్ఐ వి.పాపారావు అన్నారు. బుధవారం పోలీస్‌స్టేషన్‌లో వృద్ధ మిత్ర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 60 ఏళ్లు దాటిన వారు మానసికంగా బలహీనంగా ఉంటారన్నారు. వారిని పిల్లలు చూడకపోవడం, హింసించడం, వృద్ధాశ్రమాలకు పంపించేయడం వంటి సంఘటనలు దృష్టికి వస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయంలో కో ఆర్డినేటర్‌గా కానిస్టేబుల్ శ్రీహరిని నియమించామని, ఆయన దృష్టిలో పడిన ప్రతీ సమస్యపై తప్పక విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సత్యంనాయుడు పాల్గొన్నారు.



వృద్ధులనుద్దేశించి మాట్లాడుతున్న ఎస్ఐ పాపారావు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల నుంచి మెయిల్స్, సందేశాలు అందుకుంటారు. పొదుపు పథకాలు, పెట్టుబడులకు ప్రణాళికలు రూపొందిస్తారు. విద్యార్థులకు శుభప్రదం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. గతించిన వ్యక్తులను స్మరించుకుంటారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. వేడుకల్లో పాల్గొంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు ఫలిస్తాయి. కొత్త స్నేహాలు, పరిచయాలు ఆనందం కలిగిస్తాయి.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పరిశ్రమలు, వ్యవసాయరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆస్పత్రులు, హోటల్, ఔషధ రంగా వారు లాభాలు ఆర్జిస్తారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం లభిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. చిన్నారుల విద్యా విషయాలపై దృష్టి సారిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. సాంకేతిక కోర్సుల్లో చేరే వారికి అనుకూల సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): నిత్యావసరాలు, నిర్మాణం, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సహకరం. కుటుంబ వ్యవహారాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఇల్లు సందడిగా ఉంటుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. పెట్టుబడులకు సంబంధించి కీలక సమాచారం సేకరిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, ఉద్యోగాల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. అదనపు సౌకర్యాలు అందుకుంటారు. ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లకు అవకాశం ఉంది. శ్రమకు తగిన ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): లక్ష్య సాధన కోసం కొత్త పథకాలు రూపొందిస్తారు. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఉన్నత విద్యా విషయాల్లో ఒక నిర్ణయానికి వస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం అవరసరమైన నిధులు సర్దుబాటవుతాయి. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో వేడుకల్లో ఉల్లాసంగా గడుపుతారు. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వైద్యం, హోటల్, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మొదటి పేజీ తరువాయి

వి'జల'నగరం

వాన కురిస్తే జలమయమవుతోంది. అనేక ప్రాంతాల్లో నడిచేందుకు కూడా అవకాశం ఉండదు. ప్రయాణికులు.. వివిధ పనులపై పట్టణానికి వచ్చే ప్రజల అవస్థలు చెప్పనలవి కావు. మున్సిపల్ మార్కెట్, మున్సిపల్ కార్యాలయం రోడ్డు, ఉల్లివీధి, బాలాజీ వస్త్ర మార్కెట్, వైఎస్ఆర్ జంక్షన్ దిగువ ప్రాంతం, ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణ ఇలా చాలా ప్రాంతాల్లో నీరు అధికంగా నిల్వ ఉండిపోతోంది. బుధవారం ఇదే పరిస్థితి పునరావృతమైంది. విజయనగరంతో పాటు పార్వతీపురం, ఎస్.కోట, గంట్యాడ, డెంకాడ, గజపతినగరం, నెల్లిమర్ల, రామభద్రాపురం, బొండపల్లి, బొబ్బిలి తదితర మండలాల్లోనూ భారీ వర్షం కురిసింది. దీంతో వరి పొలాల్లో దమ్ములు మాత్రం ఊపందుకోనున్నాయి. విజయనగరం డివిజన్ వ్యాప్తంగా రైతులంతా పొలంబాట పట్టనున్నారు. చెరువులు జలకళను సంతరించుకున్నాయి.

పంటలకు ఊపిరి

జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు ఆకుమడులకు నీరు లేక కొన్నిచోట్ల ఎండిపోయాయి. ఈ వర్షంతో వాటికి పూర్తి స్థాయిలో ఊపిరి ఊదినట్లయ్యింది. మొక్కజొన్న పంటకు కూడా వర్షం ఎంతో మేలు చేసింది. పత్తి, గోగు, కూరగాయలు, చెరకు, అరటి, పంటలకు పూర్తి స్థాయిలో నీరు అందడంతో ఈ పంటలకు మేలు కలగనుంది. చిన్నపాటి గాలులు వీయడంతో బొప్పాయి, అరటి తోటలకు కొంత మేర నష్టం కలిగినట్టు సమాచారం.

విద్యార్థినుల అదృశ్యం

సిబ్బందితో కలసి బృందాలుగా విడిపోయి గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి 11 గంటల వరకూ విద్యార్థినుల ఆచూకీ లభ్యం కాలేదని సీఐ లలిత విలేఖరులకు తెలిపారు. ప్రిన్సిపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. విద్యార్థినులు అదృశ్యమైన వార్త దావానలంలా వ్యాపించడంతో కొత్తవలస మండలంలో కలకలం రేగింది. ఈ ఘటనపై స్థానికుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలోనూ ఇదేవిధంగా కొంతమంది విద్యార్థినులు పాఠశాల నుంచి చెప్పాపెట్టకుండా పరారై.... తరువాత బంధువుల ఇళ్ళ వద్ద ప్రత్యక్షమైన సంఘటనలు ఉన్నాయి.

పేదల నెత్తిన 'బండ'

మార్చి 2018 వరకు లేదా తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు (ఏది ముందు అయితే అది) ఈ పెంపు కొనసాగుతుందన్నారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పేద, మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక భారం కానుంది. జిల్లా ప్రజలపై నెలకు రూ.19.20 లక్షల భారం పడనుంది. ప్రతి నెలా నాలుగు రూపాయలు చొప్పున పెంచుతుంటామని చెప్పడంతో ప్రతి నెలా ఈ భారం రెట్టింపయ్యే అవకాశం ఉంది. తొమ్మిది నెలల తరువాత పెరిగిన ధరతో గ్యాస్‌పై పూర్తిగా రాయితీ పోనుంది. ఆ తర్వాత జిల్లా ప్రజలపై నెలకు రూ.2.19 కోట్ల భారం పడుతుంది. ఈ ప్రకటనపై జిల్లా ప్రజలు ఇప్పటికే మండిపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు సిలిండర్‌పై రూ.45.50 రాయితీ ఇస్తోంది. దాదాపు ఒక కుటుంబం నెలకు ఒక సిలిండర్ వాడుతుంది. రాయితీ లేకుండా సిలిండర్ ధర రూ.523.50 పైసలు ఉంది. రాయితీపై రూ.478 తీసుకుంటున్నారు. డెలివరీ బాయ్ గ్యాస్ సిలిండర్‌ను ఇంటికి తీసుకొచ్చినప్పుడు సిలిండర్ ధరను పూర్తిగా అందజేస్తున్నప్పటికీ గ్యాస్ ఏజెన్సీకి అనుసంధానమైన బ్యాంకు ఖాతాలో రాయితీ సొమ్ము పడేది. ఇదిలాఉండగా కేంద్ర ప్రభుత్వం నెలకు నాలుగు రూపాయలు చొప్పున గ్యాస్ ధర పెంచేందుకు నిర్ణయం తీసుకుంది. దీనిని జిల్లావాసులు తీవ్రంగా నిరసిస్తున్నారు. హెచ్‌పీసీఎల్, బీసీసీల్, ఇండియన్ ఆయిల్ కంపెనీలకు సంబంధించి జిల్లాలో 4.82 లక్షల గ్యాస్ కనెక్షన్‌లు వున్నాయి. వీరంతా ప్రతినెలా సగటున ఒక గ్యాస్ సిలండర్ వినియోగిస్తుంటారు. సోమవారం సిలండర్ (14.2 కిలోలు) ధర రూ.524 వుంది. ఈమొత్తాన్ని గ్యాస్ సిలండర్ డెలవరీ బాయ్‌కు అందిస్తే అందులో రూ.45 సబ్సిడీ కింద వినియోగదారుని బ్యాంకు ఖాతాకు జమవుతుంది. తాజా నిర్ణయం కారణంగా ప్రతి నెల రూ.4 చొప్పున పెరుగుతుంది. ఇలా తొమ్మిది నెలల పాటు నాలుగు రూపాయిల చొప్పున పెరగుతుంది. ఆ రకంగా సబ్సిడీని పూర్తిగా ఎత్తివేస్తుంది. ఈ నిర్ణయం సంపన్న వర్గాలపై పెద్దగా ప్రభావం చూపకపోయినా నిరుపేద, మధ్య తరగతి ప్రజలపై కొంత ప్రభావం చూపుతుంది. సాధారణ గ్యాస్ కనెక్షన్లలో దాదాపు 60 శాతం పేద, మధ్య తరగతి ప్రజలు వాడుతున్నారు. దీపం, సీఎస్ఆర్ కలెక్షన్లన్నీ దారిద్ర్యరేఖకు దిగువన వున్న ప్రజలకు అందించారు. జిల్లాలో ఈ కనెక్షన్‌లన్నీ పేద వర్గాలు ఉపయోగిస్తున్నవే. కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయం వారికి భారం కానుంది. ఈ ప్రకటనపై ప్రజా సంఘాలు ఆందోళనకు సిద్ధపడుతున్నాయి.

బస్సులో బాంబు పేలుడుపై దర్యాప్తు

అనంతగిరి రూరల్(విశాఖపట్నం): ఎస్.కోటకు చెందిన ఆర్టీసీ బస్సులో బాంబు పేలిన ఘటనపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. పాడేరు డీఎస్పీ మహేంద్ర నేతృత్వంలో బుధవారం ఉదయం బాంబ్ స్క్వాడ్, క్లూస్‌టీమ్, సీఐటీ ప్రతినిధులు సంఘటనా స్థలంతో పాటు అనంతగిరి పోలీస్ స్టేషన్ వద్ద నిలిపివుంచిన బస్సులో బాంబు అవశేషాలను సేకరించారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా బాంబు పెట్టారా, లేక రాళ్లు పేల్చే పేలుడు పదార్థాలు బస్సులో తరలిస్తుండగా ప్రమాదవశాత్తూ పేలుడు సంభవించిందా అన్న దానిపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. అయితే బాంబ్ స్క్వాడ్ సేకరించిన వాటిలో బైండింగు వైరు, చిన్నపాటి బ్యాటరీ లభించడంతో పేలింది నాటు బాంబేనని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. అసలు బాంబును బస్సులో తీసుకువెళుతున్నది ఎవరు?, అనుకోకుండా పేలిందా లేక ఉద్దేశపూర్వకంగానే పేల్చారా, పేలిస్తే ఏ లక్ష్యంతో...అనే వివరాలు పోలీసులు సేకరిస్తున్నారు. ఇందుకు కాస్త సమయం పడుతుందని డీఎస్పీ మహేంద్ర అన్నారు. అయితే బస్సులో బాంబు పేలుడు ఘటన మండల వాసుల్లో ఆందోళన రేకెత్తించింది. సంఘటనపై పోలీసులను తహశీల్దార్ జయప్రకాశ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసు దర్యాప్తులో డీఎస్పీతో పాటు అరకులోయ సీఐ వెంకునాయుడు, అనంతగిరి పోలీసులతో పాటు బాంబు స్క్వాడ్ హెచ్‌సీ కేఎస్ఎస్ కుమార్, పీసీ సత్యనారాయణ, క్లూస్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.



టేకు దుంగలు స్వాధీనం

అనంతగిరి: మండలంలోని డముకు సమీపంలోని మేడపర్తి నుంచి కారులో తరలిస్తున్న 16 టేకు దుంగలను చిలకలగెడ్డ ఫారెస్ట్ ఠాణా వద్ద అటవీ శాఖాధికారులు మంగళవారం రాత్రి పట్టుకున్నారు. గేటు వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో ఓ కారు గేటుకు సమీపం వరకు వచ్చి అధికారులను చూసి వెనక్కి తిప్పి పారిపోయేందుకు ప్రయత్నించగా వారు వాహనాన్ని వెంబడించి మేడపర్తి వద్ద పట్టుకున్నారు. ఈ మేరకు కారుతో పాటు 16 టేకు దుంగలు స్వాధీ నం చేసుకొని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకు న్నారు. కారు విజయనగరం జిల్లా ఎస్.కోటకు చెందిన ఓ విలేఖరి (ఆంధ్రజ్యోతికాదు)దిగా అధికారులు చెబుతున్నారు. కాగా కలప అక్రమ రవాణా ఓ సెక్షన్ అధికారి అండతో సాగుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఆ అదికారి బదిలీ అయినా డిప్యుటేషన్ పేరుతోచిలకలగెడ్డ ఠాణా వద్దే ఉంటూ అక్రమ రవాణాకు ప్రోత్సహిస్తున్నారు.

వేలంలోనూ మాన్సాస్‌కు అన్యాయం?

● మెడికల్ కళాశాలకు అవసరమైన నిధుల కోసం భూముల అమ్మకం
● 'ఈ వేలం' ద్వారా వుడా విక్రయం ● తక్కువ ధర వచ్చిందని ఆరోపణలు

(ఆంధ్రజ్యోతి-విశాఖపట్నం)

మహారాజా అలక్ నారాయణ్ సొసైటీ అఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ (మాన్సాస్)కు చెందిన వందలాది ఎకరాల భూములకు సంబంధించిన రికార్డుల ట్యాంపరింగ్ వ్యవహారం తాజాగా వెలుగులోకి రాగా, గతంలో నిర్వహించిన వేలంలోనూ అవకతవకలు జరిగినట్టు తెలుస్తోంది. వైద్య కళాశాలకు అవసరమైన నిధుల కోసం మాన్సాస్ భూములను విక్రయించాలని నిర్ణయించింది. విశాఖతోపాటు విజయనగరంలోనూ కొన్ని భూములు విక్రయించేందుకు ఏర్పాట్లు చేసి, ఆ బాధ్యతను వుడాకు అప్పగించింది. గత ఏడాది ఈ ప్రక్రియను పూర్తి చేశారు. ఇందుకోసం మొత్తం ఏడు ప్లాట్లుగా విభజించి భీమునిపట్నం మండలం చిప్పాడలో ఐదు ప్లాట్లు, ఆనందపురం మండలం బాకూరుపాలెంలో రెండు ప్లాట్లను వేలం ద్వారా విక్రయించారు. చిప్పాడలో 82.85 ఎకరాలు, బాకూరుపాలెంలో 31.13 ఎకరాలు...మొత్తం 113.98 ఎకరాలు 'ఈ వేలం' ద్వారా విక్రయించి రూ.53,5989300 కోట్లను సమీకరించారు. ఇందులో అత్యధికంగా చిప్పాడలోని ప్లాట్ నంబర్ ఐదులో ఎకరా రూ.కోటి ఒక లక్షకు విక్రయించగా, అదే చిప్పాడలోని ప్లాట్ నంబర్ వన్‌లో అత్యల్పంగా రూ.40.30 లక్షలకు వెళ్లింది. ఈ క్రమంలో మాన్సాస్ ట్రస్ట్‌కు రూ.కోట్లలో నష్టం వాటిల్లిందనే ప్రచారం జరిగింది. అలాగే విజయనగరంలోని రామారాయుడు రోడ్డు మార్గంలో 1400 గజాల స్థలాన్ని విక్రయించారని, అందులోనూ సుమారు రూ.మూడు కోట్ల మేరకు తక్కువకే భూమిని కట్టబెట్టారనే విమర్శలున్నాయి. కమర్షియల్‌గా విలువైన ఆ భూమి మరింత ఎక్కువ ధరకు విక్రయించే అవకాశం వున్నా రూ.4.2 కోట్లకు విక్రయించారు. చిప్పాడ ప్లాట్ వన్‌లో 29.5 ఎకరాలకు ఎకరా రూ.40.30 లక్షలకు విక్రయించగా రూ.11.88 కోట్ల ఆదాయం లభించింది. ప్లాట్ నంబర్ 2లో 14 ఎకరాలు..40.40 లక్షలు చొప్పున విక్రయించగా రూ.5.65 కోట్ల ఆదాయం లభించింది. అలాగే ప్లాట్ నంబర్‌ల 3లో 13.76 ఎకరాలకు.. ఎకరా రూ.40.50 లక్షలు చొప్పున రూ.5.57 కోట్లు ఆదాయం వచ్చింది. ప్లాట్ నంబర్ 4లో 14 ఎకరాలకు ఎకరా రూ.40.50 లక్షలు చొప్పున విక్రయించగా, రూ.5.67 కోట్లు లభించాయి.

చికెన్ ధరలు

	బాయిలర్	వెన్‌కాబ్
రిటైల్‌ధర	65	60
విత్‌స్కిన్	100	102
స్కిన్‌లెస్	110	120

కోడి గుడ్డు (నెక్)

విశాఖపట్నం	రూ.360
విజయనగరం	రూ.364
శ్రీకాకుళం	రూ.364

దారి కనుక్కోండి



ఔనా!

బంగారం నిల్వలు ఎక్కువగా ఉన్న దేశాల్లో భారతదేశ స్థానం 11.




చెప్పగలరా?

సూదిలో ఉన్నా కానీ దూదిలో లేను
చరణంలో ఉన్నా కానీ మరణంలో లేను
నరంలో ఉన్నా కానీ వరంలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?



నవ్వుల్ నవ్వుల్




వీరేందర్ : నేను ఏడాదికోసారి కచ్చితంగా రక్తదానం చేస్తాను రా!
మిస్టర్ మేధావి : దానికి అంత గొప్పగా చెప్పుకుంటున్నావా? నేనైతే ప్రతిరోజూ చేస్తాను ఏమనుకున్నావో!
వీరేందర్ : అలా ఎలా చేస్తావు రా?
మిస్టర్ మేధావి : నేను చేసేది దోమలకు రా!
వీరేందర్ : !!!!!!!!!!

ప్రతి వంద మందిలో..

ప్రపంచంలో ప్రతి విషయమూ వింతే. మనుషుల రంగు నుంచి తినే తిండి దాకా అన్నింటి గురించి అందరికీ ఆసక్తే. ప్రపంచంలో ఎన్ని ప్రాంతాల్లో విద్యుత్ వెలుగులు ఉన్నాయి? ఎంతమంది కాలేజీ విద్యను అభ్యసిస్తున్నారు? కంప్యూటర్లు ఎంతమంది కలిగి ఉన్నారు?

ప్రపంచాన్ని ఓ గ్రామంగా ఊహించుకుంటే..
అందులో ఉన్నది ఓ వంద మంది అయితే..




లైంగికత

మహిళలు - 52
పురుషులు - 48



మేని ఛాయ (స్కిన్ కలర్)

తెలుపు - 30
తెలుపు రంగు కాకుండా - 70



కంప్యూటర్

సిస్టమ్ కలిగి ఉన్నవాళ్లు - 7
లేని వాళ్లు - 93



జాతీయత

ఆసియన్స్ - 61
యూరోపియన్స్ - 12
ఆఫ్రికన్స్ - 13
ఉత్తర/ దక్షిణ అమెరికన్స్ - 13
ఆస్ట్రేలియా, పసిఫిక్ ఐలాండ్స్ వాసులు - 1



విద్య

కాలేజీ విద్య అభ్యసిస్తున్న వారు - 1
హైస్కూలింగ్‌తో ఫుల్‌స్టాప్ పెట్టినవాళ్లు - 99

హెచ్ఐవీ

(హ్యూమన్ ఇమ్యునో డిఫిషియన్సీ వైరస్)

సోకిన వాళ్లు - 1
హెచ్ఐవీ లేనివాళ్లు - 99




ఆహారం

స్థూలకాయం(ఓవర్ వెయిట్) - 15
ఎప్పుడూ సంపూర్ణంగా తినేంత ఆహారం ఉన్నోళ్లు - 30
తినడానికి కరత ఉండేవాళ్లు, కొన్ని సమయాల్లో అసలు ఆహారం దొరక్కపోయేవాళ్లు - 50
పోషకాహారం లోపంతో ఉన్న వాళ్లు - 20
ఆకలితో అలమటించి మరణించే వారు - 1



స్వేచ్ఛ

స్వాతంత్ర్యంగా ఉన్నోళ్లు - 52
స్వేచ్ఛగా మాట్లాడలేని వాళ్లు - 48
(చిత్రవధ, జైలు శిక్ష, మరణ శిక్ష వంటి కారణాలతో వీళ్లు సరిగా మాట్లాడలేరు)



అక్షరాస్యత

అక్షరాస్యులు - 86
నిరక్షరాస్యులు - 14



విద్యుత్

విద్యుత్ ఉన్న ప్రాంతాలు - 76
కరెంటు లేని ప్రాంతాలు - 24



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. గంభాభూ ▸ ....
2. లఆస్యం ▸ ....
3. మాదంప్ర ▸ ....

మీకుతెలుసా?

రోజూ మనదేశంలో తిరిగే రైళ్ల సంఖ్య దాదాపుగా 12,000



జవాబులు

చెప్పగలరా? : సూచన జంతర్ మంతర్ : 1. భూభాగం 2. ఆలస్యం 3. ప్రమాదం

పదాలు కనుక్కోండి


M	B	C	R	I	B	V	S	K	U	F	R	D
V	O	U	P	E	G	E	Z	K	L	U	A	K
E	N	T	Z	M	L	A	L	W	R	T	N	O
J	E	E	R	V	W	T	A	I	T	F	J	N
A	S	L	C	E	G	R	T	N	M	O	G	M
M	I	G	R	V	C	Y	A	A	W	S	Q	I
K	E	Y	P	I	K	N	P	X	R	N	R	Z
E	L	G	G	I	G	L	U	E	Z	U	Q	A
R	A	A	J	E	K	J	P	O	I	G	Q	U
U	B	J	R	U	N	A	Y	O	B	G	E	Q
C	O	P	A	C	I	F	I	E	R	R	L	A
H	R	L	I	D	G	M	Y	F	W	E	M	W
Y	B	A	B	O	T	T	L	E	J	E	D	G

BABY	CUTE	PREGNANT
BOTTLE	DIAPERS	PACIFIER
BOUNCER	GIGGLE	RATTLE
BOY	GIRL	SMILE
CRAWL	LABOR	SNUGGLE
CRIB	ONESIE	SOFT

రంగులు వేయండి



బొమ్మ గీయండి



జిల్లాలో 1.25 లక్షల మరుగుదొడ్లు

336 గ్రామ పంచాయతీల్లో నిర్మాణం
అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు
కలెక్టర్ వివేక్ యాదవ్



సీతానగరంలో మాట్లాడుతున్న కలెక్టర్ వివేక్ యాదవ్

పార్వతీపురం:జిల్లాలో అక్టోబర్ 2 గాంధీ జయంతి నాటికి 1.25 లక్షల మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ చెప్పారు. ఐటీడీఏ గిరిమిత్ర సమావేశ మందిరంలో బుధవారం పార్వతీపురం మండలంలో ఓడీఎఫ్ గ్రామాల్లో రెండు విడతల్లో నిర్మాణమైన మరుగుదొడ్లపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కె.కృష్ణారావు మరుగుదొడ్ల నిర్మాణాలపై కలెక్టర్‌కు క్లుప్తంగా వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ విలేఖరులతో మాట్లాడుతూ..జిల్లాలో 336 పంచాయతీల్లో స్వచ్ఛభారత్ మిషన్ కింద మరుగుదొడ్ల నిర్మాణాలకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు. దీనికి సంబంధించి ప్రణాళికలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈనెల 10 నాటికి మరుగుదొడ్ల నిర్మాణాలకు సంబంధించి మార్కింగ్, ఫిట్టింగ్, శ్రీనిధి రుణాలు మంజూరు ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు.

కొమరాడ, కురుపాంల్లో దర్యాప్తు

మరుగుదొడ్లకు అడ్వాన్సులు తీసుకుని నిర్మాణాలు పూర్తి చేయని గుత్తేదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ రెండు మండలాల్లో జరిగిన అవకతవకలపై 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన కథనాలను ప్రస్తావించారు. అక్రమార్కులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయా మండలాల్లో మరుగుదొడ్ల నిర్మాణాల అక్రమాలపై దర్యాప్తునకు ప్రత్యేకాధికారులను నియమించామని కలెక్టర్ అన్నారు. రెండు విడతలుగా చేపట్టిన నిర్మాణాల్లో కొన్ని పొరపాట్లు చోటు చేసుకున్నాయని, అటువంటి పరిస్థితి మూడోవిడతలో లేకుండా పక్కాగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

కౌలు రైతుకు రుణాలు...

జిల్లాలో ప్రతీ కౌలు రైతుకు నిబంధనల ప్రకారం రుణాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ హామీ ఇచ్చారు. రెవెన్యూ, వ్యవసాయశాఖల ద్వారా కూడా కౌలు రైతులకు రుణ అర్హత పత్రాలను అందిస్తున్నామని, బ్యాంకులు కూడా అధికార యంత్రాంగానికి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ, జడ్పీ సీఈవో అనిత, ఆర్డీవో బి.సుదర్శనదొర, ఏపీవో ప్రభాకరరావు, ఈఈ కుమార్ పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాల్లో నాణ్యత తప్పనిసరి

సీతానగరం: మరుగుదొడ్ల నిర్మాణాల్లో నాణ్యత ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ వివేక్ యాదవ్ ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆయన మరుగుదొడ్ల నిర్మాణాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు విడతల్లో చేపట్టిన నిర్మాణాల్లో నాసిరకంగా పనులు జరగడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. మరుగుదొడ్లు, ఎన్టీఆర్ గృహ నిర్మాణాలకు నదీ పరివాహక ప్రాంతాల్లో అదనపు ఇసుక రీచ్‌లను గుర్తించి ప్రతిపాదనలు పంపాలని తహసీల్దార్‌ని ఆదేశించారు. సమావేశంలో జడ్పీ సీఈవో అనిత, పార్వతీపురం ఆర్డీవో సుదర్శనదొర, మండల స్పెషలాఫీసర్ రామచంద్రరావు, సీతానగరం, తహసీల్దార్ అప్పారావు బొబ్బిలి ఎంపీడీవోలు శంకరరావు, త్రినాథరావు ఉన్నారు

వివిధ మండలాల్లో కలెక్టరు వివేక్‌యాదవ్ పర్యటన నేడు

విజయనగరం (ఆంధ్రజ్యోతి):జిల్లా కలెక్టరు వివేక్‌యాదవ్ జిల్లాలోని వివిధ మండలాల్లో గురువారం పర్యటించనున్నారు. ఈమేరకు బొండపల్లి, గజపతినగరం, దత్తిరాజేరు మండలాల్లో పర్యటించి.. ఆయా మండలకేంద్రాల్లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల లక్ష్యాలపై అధికారులకు దిశా నిర్దేశం చేయనున్నారు. అనంతరం దత్తిరాజేరు మండలంలో పంటల పరిస్థితిని పరిశీలించనున్నారు. పర్యటనలో భాగంగా తొలుత బొండపల్లి మండలం చేరుకుంటారు. అనంతరం గజపతినగరం, దత్తిరాజేరు మండలాల్లో పర్యటించి అధికారులతో సమావేశం కానున్నారు

లక్ష్యం కోసం చదవండి!

- ●మార్కులు, ర్యాంకుల కోసం కాదు
- ● సివిల్స్ మూడో ర్యాంకర్ గోపాలకృష్ణ



గోపాలకృష్ణను సన్మానిస్తున్న దృశ్యం

గజపతినగరం రూరల్: ప్రతీ విద్యార్థి లక్ష్యం కోసం చదవాలి. మార్కులు, ర్యాంకుల కోసం కాదని సివిల్స్ మూడో ర్యాంకర్ రోణంకి గోపాలకృష్ణ అన్నారు. స్థానిక మార్కెట్‌యార్డులో బుధవారం మధ్యాహ్నం పోలీస్ సర్కిల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రేరణ సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సివిల్స్ ర్యాంకర్ గోపాలకృష్ణ, ఎస్పీ పాలరాజు విచ్చేసి విద్యార్థులకు పలు సూచనలిచ్చారు. తొలుత గోపాలకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుపై మనసు లగ్నం చేయాలన్నారు. సృష్టిలో అత్యంతవిలువైనది కాలమేనని అటువంటి కాలాన్ని వృథా చేయకుండా ముందుకు సాగాలని హితవు పలికారు. ప్రతీ ఒక్కరిలో శక్తిసామర్థ్యాలో ఒకేలా ఉంటాయనీ.. వాటిని వినియోగించే తీరుబట్టి మంచి, చెడు ఫలితాలు ఉంటాయని వివరించారు. ఉన్నత ఆలోచనల వైపు విద్యార్థులు అడుగులు వేయాలని ఆకాంక్షించారు. మహా వృక్షం సైతం చిన్న విత్తు నుంచే ఆవిష్కృత మవుతుందని గుర్తుచేశారు.

చదువు చీకటిని తొలగిస్తుంది..

చదువు మనలో చీకటిని తొలగిస్తుందని జిల్లా ఎస్పీ బి.పాలరాజ్ అన్నారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని లక్ష్యసాధన కోసం శ్రమించాలని సూచించారు. మిమ్మల్ని మీరు ప్రశ్నించుకుని లోపాలను గుర్తించి.. వాటిని అధిగమించేం దుకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణకు పోలీస్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డీఎస్పీ సౌమ్యలత, గజపతినగరం ఎస్.ఐ, పి.వరప్రసాద్ మానాపురం, టి.బూర్జివలస బొంపల్లి ఎస్ఐలు, వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



హాజరైన విద్యార్థినులు

ప్రకృతి వ్యవసాయంతో అధిక ప్రయోజనాలు

బ్రిటీష్ ఏషియన్ ట్రస్టు సభ్యుడు అపరజిత్ అగర్వాల్



పంటను పరిశీలిస్తున్న అగర్వాల్

తోటపల్లి (గరుగుబిల్లి) : పెట్టుబడులు తక్కువగా ఉండే.. ప్రకృతి వ్యవసాయంతో అధిక ప్రయోజనాలు పొందవచ్చునని బ్రిటీష్ ఏషియన్ ట్రస్టు సభ్యుడు అపరజిత్ అగర్వాల్ అన్నారు. గరుగుబిల్లి, కురుపాం మండలాల్లో జట్టు స్వచ్ఛంద సంస్థ అమలు పరుస్తున్న సేంద్రియ, అన్నపూర్ణ పంటలు నమూనాలను బుధవారం ఆయన నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ ప్రాంతంలో ఆరోగ్యకరమైన పంటలు సాగుకు కృషి చేస్తున్న జట్టు స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ డొల్లు పారినాయుడును అభినందించారు. అధికంగా రసాయనిక ఎరువుల వినియోగం ఉండే ప్రస్తుత తరుణంలో సేంద్రియ విధానాలతో పంటలు సాగు చేయడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అన్నపూర్ణ పంటలు, ప్రకృతి వ్యవసాయంలో ఆర్థికంగా ఉండటంతో పాటు ఆహార భద్రత ఉంటుందన్న నిదర్శనం ఈ ప్రాంతాల్లో రుజువైందన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి సాగుకు కృషి చేయడంపై ప్రశంసించారు. ఈ సందర్భంగా పంటల సాగు ప్రయోజనాలపై రైతుల నుంచి వివరాలు సేకరించారు. ఏ సమయంలో ఏయే రకమైన పంటలు నిర్వహిస్తున్నారు.. ఎంత మేర వ్యయం అవుతుంది.. ఏ మేర లాభాలు వస్తున్నాయన్న దానిపై సమాచారాన్ని సేకరించారు. అన్నపూర్ణ పంటలు నమూనాలు ఈ ప్రాంతం నుంచి దేశస్థాయికి వెళ్లాయని, వీటిని పరిశీలించి పలు ప్రాంతాల్లో అమలుకు ఈ పరిశీలనలు చేస్తున్నామన్నారు. పూర్తిస్థాయిలో సాగుకు అవసరమైన సహకారం సంస్థ అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రకృతి వ్యవసాయ ఏవో హేమసుందర్, జట్టు సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ డొల్లు పారినాయుడు, ఎంకేఎస్‌పీ ప్రాజెక్టు కోఆర్డినేటర్ మార్కొండ నూకంనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పెరుమాళి పీహెచ్‌సీలో 'వనం-మనం'

తెర్లాం: పెరుమాళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం వనం-మనం కార్యక్రమం జరిగింది. ఆసుపత్రి ఆవరణలో పండ్ల మొక్కలు, పూలమొక్కలు నాటారు. డాక్టర్ పి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. నాటిన మొక్కల సంరక్షించే బాధ్యతను ఆరోగ్య వైద్య సిబ్బందికి ఆయన అప్పగించారు.



'పట్టణ ప్రజల దాహార్తి తీరుస్తాం..'



రాష్ట్ర కమిటీ సభ్యులతో సమావేశమైన చైర్‌పర్సన్ అచ్యుతవల్లి

బొబ్బిలి: బొబ్బిలి పురపాలక సంఘంలోని ప్రజల దాహార్తిని తీర్చేందుకు కృషి చేస్తున్నామని మున్సి పల్ చైర్‌పర్సన్ తూ ముల అచ్యుతవల్లి అ న్నారు. సీతానగరం సమీపం సువర్ణముఖి నుంచి బొబ్బిలి పట్టణా నికి వేయనున్న పైప్ లైన్‌ను బుధవారం ఆమె స్టేట్ కమిటీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రూ. 94 కోట్లతో సీతానగరం సువర్ణముఖి నది నుంచి బొబ్బిలి పట్టణానికి తాగునీరు అందిం చేందుకు ప్రతిపాదనలు పంపించామన్నారు. ఈ ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం వద్ద ఉన్నాయని వివరించారు. దీన్ని పరిశీలించేందుకు స్టేట్ కమిటీ సభ్యులతో పాటు ఎస్‌ఈ కె.శ్రీనివాసరావు, రామచంద్రరావు, పబ్లిక్ హెల్త్ ఈఈ గణపతిరావు వచ్చి పరిశీలించారన్నారు. తాము గతంలో మాజీ కేంద్రమంత్రి వెంకయ్యనాయుడును ఢిల్లీలో కలిసి దీనిపై వినతిపత్రం అందజేశామన్నారు. దానికి స్పందించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర కమిటీని పం పించిందని వివరించారు. మరో రెండు, మూడు రోజుల్లో పట్టణానికి కేంద్ర కమిటీ రానుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే మరో 30 ఏళ్ల వరకు పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య ఉం డదని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్ తప్పక పూర్తవ తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ చోడిగంజి రమేష్‌నాయుడు, కమిషనర్ శంకరరావు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు

రామభద్రపురం: ఎన్టీఆర్ గృహకల్ప ఇళ్ల మంజూరుకు సంబంధించిన లబ్ధి దారుల ఎంపిక బుధవారం నుంచి 9 వరకు గ్రామసభలు నిర్వహించనున్నట్లు గృహనిర్మాణ శాఖ ఏఈ పలగర అప్పయ్య తెలిపారు. స్థానిక హౌసింగ్ కార్యాల యంలో బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. గ్రామసభల నిర్వహణ త్రిసభ్య కమిటీ సభ్యులు కార్యదర్శులతో నిర్వహిస్తామన్నారు. దరఖాస్తులు చేసుకున్న వారిలో అర్హులను గుర్తించి తదుపరి జన్మభూమి కమిటీల ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేపడతామన్నారు. ఈమేరకు బుధవారం ఇట్లామామిడిపల్లి, ఆరికతోట, కొట్టక్కిలో గ్రామసభలను తహసీల్దార్, ఎంపీడీవో, వ్యవసాయాధికారి బృందంతో నిర్వహించారు.

తెర్లాం: ఎన్టీఆర్ ఇళ్ల నిర్మాణాల లబ్ధిదారుల ఎంపికపై మండలస్థాయి అధికారులు బుధవారం పాములవలస, నెమలాం, కాగాం, పూడువలస గ్రామాల్లో గ్రామసభలు జరిపించారు. తహసీల్దార్ కె.సుభాష్‌బాబు, ఎంపీడీవో ఎ.భానుమూర్తి, హౌసింగ్ ఏఈ దొర, సంయుక్తంగా గ్రామసభలు నిర్వహించి వివరాలు సేకరించారు. కొత్తగా మంజూరైన ఎన్టీఆర్ గృహనిర్మాణాలు కూడా ఏయే దశల్లో ఉన్నాయనే అంశాలపై దృష్టిసారించారు.

టీడీపీ బూత్ కమిటీల ఎన్నికలు ఏకగ్రీవం



మాట్లాడుతున్న ఎంపీపీ అప్పికొండ

రామభద్రపురం: స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధ వారం మండలస్థాయి బూత్ కమిటీల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఎంపీపీ అప్పికొండ శ్రీరాములు నాయుడు అధ్యక్ష తన నిర్వహించిన బూత్ కమిటీ ఎన్నికల్లో మండల పార్టీ అధ్యక్షుడు కర్రోతు తిరు పతిరావు, కార్యదర్శి త్రినాథ రావు పాల్గొన్నారు. జిల్లా తెలుగు యు వత అధ్యక్షుడు కరణం భాస్కరరావు, టీఎన్‌టీయూ అధ్యక్షుడు మమ్ముల తిరు పతిరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో సక్రమంగా
పౌష్టికాహారం అందించండి

బొబ్బిలి: పట్టణంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు, బాలింతలకు, చిన్నా రులకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందిం చాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తూముల అచ్యుతవల్లి సూచించారు. బుధవారం ఆమె పట్టణంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు పౌష్టికా హారం అందించడంలో ముందుండాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని ఎప్ప టికప్పుడు అర్హులైన వారందరికి అందించేలా అంగన్‌వాడీ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. అంగన్‌వాడీ కార్యకర్తలు అవకతవ కలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవ ని హెచ్చరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ చోడిగంజి రమేష్‌నాయుడు, కమిషనర్ శం కరరావుతోపాటు అధికారులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం

బొబ్బిలి: పుస్తక పఠనంతోనే మానవాళికి విజ్ఞానం పెంపొందుతుందని ట్రాఫిక్ ఎస్ఐ ధూళి శేఖర్ అన్నారు. బుధవారం పట్టణం లో ఏర్పాటు చేసిన విశాలాంధ్ర బుక్‌స్టాల్స్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ.. ఎంతోమంది మహా నుభావులు రచించిన పుస్తకాలు చదవడం వల్ల మానవాళికి విజ్ఞానం పెరగడమే కా కుండా సమాజంపై ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం, సీపీఐ నా యకులు మునకాల శ్రీనివాసరావు,కోట అప్ప న్న, తదితరులు పాల్గొన్నారు.

'వృద్ధులు.. విలువ కట్టలేని ఆస్తులు'

బొబ్బిలి: సమాజంలో వృద్ధులను చాలామంది చు లకనగా చూస్తున్నారని వారు సమాజానికి విలువ కట్టలేని ఆస్తులు అని బొబ్బిలి సీఐ వై.రవి అ న్నారు.స్థానిక పోలీసుస్టేషన్‌లో బుధవారం వృద్ధమిత్ర కార్యక్రమంలో భాగంగా పలువురు వృద్ధులతో ఆయన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ.. భారతీయ సమాజంలో విలు వలు, సంప్రదాయాలు, సంరక్షణకు పెట్టింది పేరు అ ని కొనియాడారు. కార్యక్రమంలో కర్రి సత్యనారాయణ, రౌతు రామ్మూర్తినాయుడు, చుక్క మహందాత నా యుడు, నేరేళ్ల విశ్వేశ్వరరావు,వంతరాం శ్రీరామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సామర్థ్యం పరిశీలన

రామభద్రపురం: మండలంలో దివ్యాంగులకు విద్య, వైద్య సదుపాయాలు అందజేస్తున్న భవిత కేంద్రాన్ని రాష్ట్ర సహిత విద్య సమన్వయకర్త కృ ష్ణారావు, ఎస్ఎస్ఏ ఏఎంవో వెంకటరమణ ఆకస్మికంగా బుధవారం తనిఖీ చేశారు. భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి సామర్థ్యాలను పరిశీలించి సం తృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో తిరుమలప్రసాద్, సీఆర్‌పీలు నిర్మల, రవి, సురేష్, రామారావు, వెంకటేష్, ఐఈ ఆర్‌టీలు ఈశ్వర రావు, అచ్యుతరావు పాల్గొన్నారు.

మూగజీవాల మరణాలతో ఆందోళన

రామభద్రపురం: రొంపల్లి పంచాయతీల్లో గత వారం రోజులుగా ఆరు మూగజీవాలు మరణించడంతో రైత న్నలు ఆందోళనకు గురవుతున్నారు. పశు వైద్యా ధికారి ధీనకుమార్ మొబైల్ వాహనంలో పర్యటించిన సేవలు అందిస్తున్నా మూగజీవాల మరణాలు ఆగడం లేదు. తాజాగా బుధవారం గెడ్డసీతారాంకు చెందిన ఎద్దు మృతి చెందింది. దీంతో ఎంపీపీ అప్పికొండ శ్రీరాములు నాయుడు, పశువైద్య బృందంతో కలిసి గ్రామానికి వెళ్లి పరిశీలించారు. ఇది అంతుచిక్కని వ్యాధి అని వైద్యా ధికారులు అంటున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాధిక, మురళీమోహన్‌తో పాటు పలువురు పాడిరైతులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

రామభద్రపురం: ప్రకృతి వ్యవసాయంతో రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చునని వ్యవసాయాధికారి అనురాధపండా వివరించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బుధవారం కోటశిర్లాం, మామిడివలస పంచాయతీల పరిధిలోని రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలిచ్చారు.కార్యక్రమంలో ఎంపీఈవోలు, ఏఈవోలు పాల్గొన్నారు.

దమ్ములో జిప్సం వాడండి

బొబ్బిలి రూరల్: దమ్ములో జిప్సం వాడితే.. కలుపు ఉండదని వ్యవసాయ అధికారి ఎం.శ్యాంసుందరరావు వివరించారు. జగన్నాథపురంలో బుధవారం ఆయన పొలం పిలుస్తోంది కార్యక్రమం నర్వహించారు. ఈ సందర్భంగా వరి నాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వరినాట్లు వరుస క్రమంలో వేస్తే.. వరి దుబ్బు పెరిగి పిలకలు అధికంగా వస్తాయన్నారు. కార్యక్రమంలో ఏఈవో బి.జోగినాయుడు, గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

మొక్కజొన్నలో తెగుళ్ల నివారణకు చర్యలు

తెర్లాం: వెలగవలసలో బుధవారం నిర్వహించాన పొలం బడి కార్యక్రమంలో మొక్కజొన్నలో తెగుళ్ల నివారణ చర్యలను మండల వ్యవసాయాధికారి బొత్స శ్రీనివాస రావు వివరించారు. ఈ సందర్భంగా మొక్క జొన్న పంటకు పరిశీలించి సస్యరక్షణపై రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో విస్తరణాధికారులు తమ్మినాయుడు, ఇందిర, ఎంపీ ఈవో అరుంధతి ఉన్నారు.

'ఎన్టీఆర్ గృహకల్ప'ను వేగవంతం చేయండి



కలెక్టర్‌కు సమస్యలపై వివరిస్తున్న చైర్‌పర్సన్

బొబ్బిలి: ఎన్టీఆర్ గృహకల్ప నిర్మాణాలు వేగవం తం చేయాలి. దీనికి తగిన నిధులు ఇచ్చేందుకు ప్ర భుత్వం సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్ తెలిపారు. బొబ్బిలి పట్టణంలోని 17వ వార్డులో బుధ వారం గృహనిర్మాణ పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ప్రభుత్వ నిబంధనల మేరకు గృహనిర్మాణాలు జరగాలని ఆదేశించారు. పట్టణ టౌన్ ప్లానింగ్ అధి కారులకు తగిన సూచనలిచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ తూముల అచ్యుతవల్లి, వైస్ చైర్మన్ చోడిగంజి రమేష్‌నాయుడు కలెక్టర్ వివేక్ యాదవ్‌ను కలిసి గృహనిర్మాణంలో ఇబ్బందులను వి వరించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ శం కరరావు, జిల్లా హౌసింగ్ పీడీ తదితరులు ఉన్నారు.

పంట రుణాలు ఇవ్వండి

బొబ్బిలి రూరల్: కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వాలని కౌలు రైతుల మం డల కమిటీ అధ్యక్షుడు రాంబార్కి కృష్ణ డిమాండ్ చేశారు. స్థానిక తహా సల్దార్ కార్యాలయంలో ఆయన బుధవారం డీటీ కె.అప్పలరాజుకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సత్యం, సాంబమూర్తి, రెడ్డి వేణు ఉన్నారు.

ఏఎన్‌ఎంకు షోకాజ్ నోటీసు

తెర్లాం: పెరుమాళి ప్రాథమిక ఉపకేంద్రం మొదటి ఏఎన్‌ఎం ఎం.మంగమ్మ విధులు సక్రమంగా నిర్వహించడం లేదని షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ పి.నాగేశ్వరరావు ప్రకటించారు. బుధవారం పెరుమాళి సబ్‌సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. ఏఎన్‌ఎం విధుల నిర్వాహణలో జరపాల్సిన 14 రిజిస్టర్లు సక్రమంగా లేదన్నారు. కనీసం టీబీ పేషంట్‌కు ఇచ్చే ఇంజక్షన్ పేరు తెలి యకపోవడం శోచనీయమన్నారు.

గ్యాస్ సమాచారం

బొబ్బిలి శ్రీవెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ పరి ధిలో 1న బుక్ చేసుకున్న బొబ్బిలి రూరల్, బాడంగి, మక్కువ, తెర్లాం, సీతానగరం, రామభద్రపురం, బలిజిపేట మండలాల వినియోగదారులకు 2న బుక్ చేసుకున్న బొ బ్బిలి పట్టణ వినియోగదారులకు నేడు గ్యా స్ సరఫరా చేస్తారు.

బొబ్బిలిలో సినిమాలు

సాయిగణపతి	- వాసుకీ
శ్రీవాసవి	- నిన్ను కోరి
వెంకటకృష్ణ	- ఫిదా
వెంకటేష్	- డర్టీ ప్రేమ
శ్రీలక్ష్మి	- గౌతమ్‌నంద

గ్యాస్ ధర పెంపుపై నిరసన

బొబ్బిలి: గ్యాస్ ధర పెంపునకు నిరసనగా సీ పీఎం బుధవారం సాయంత్రం కోర్టు జంక్షన్‌లో ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా సీపీఎం డివిజన్ కార్యదర్శి రెడ్డి వేణు మాట్లాడుతూ... తాము ఎన్నికల్లో గెలిస్తే గ్యాస్‌ధరతో పాటు నిత్యావసర ధరలు తగ్గి స్తామని చెప్పిన మోదీ ఇప్పుడు గ్యాస్‌పై ఉన్న రా యితీని ఎత్తివేస్తానని చెప్పడం దారుణమన్నారు. ఎ న్నికల ముందు ఒక మాట ఎన్నికల తరువాత మ రొక మాట చెప్పి గ్యాస్ వినియోగదారులకు ఇబ్బం దులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఆపార్టీ నా యకులు వి.ఇందిర, పి.శంకరరావు, బలశ శ్రీను, వి.శే షగిరి పాల్గొన్నారు. ● సీపీఐ ఆధ్వర్యంలో గ్యాస్‌పై రాయితీ ఎత్తివేయడాన్ని నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన మార్కెట్ సెంటర్‌లో బుధవారం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ ప్ర ధాన కార్యదర్శి మునకాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం గ్యాస్‌పై రాయితీ ఎత్తివేసే నిర్ణ యాన్ని సీపీఐ వ్యతిరేకిస్తోందన్నారు. కార్యక్రమం లో అశోక్, పండు ఎన్‌వీఆర్ మూర్తి, తవుడు, శ్రీను, ఇబ్ర హం, వాసుదేవరావు, కిశోర్, అప్పన్న పాల్గొన్నారు.

బొబ్బిలిలో భారీ వర్షం

బొబ్బిలి: బొబ్బిలి పట్టణంలో బుధవారం భారీగా వర్షం కురిసింది. మధ్యాహ్నం 12.40 గంటల నుంచి 1.40 గంటల వరకు గంటసేపు వరకు కుండపోత వర్షం పడడంతో ప్రజలు సేదతీరారు. వ్యవసాయ పనులకు సమా యత్తమవుతున్న రైతులకు ఈ వర్షం ఉపకరిస్తుందని రైతులు అంటున్నారు.



విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

గరివిడి: గరివిడి పట్టణంలోరామేశ్వర కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో బుధవారం జిల్లా ఆర్యవైశ్య సంఘం విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలను పంపిణీ చేసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ వైస్ చైర్మన్ బలగం కృష్ణమూర్తి పాల్గొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బలగం వెంకట్రావు, సర్పంచ్ బమ్మిడి కృష్ణమ్మ, ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు జె.సత్యారావు, వీవీఎస్ఎస్ఎన్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సేవలు వినియోగించుకోండి



ర్యాలీని ప్రారంభిస్తున్న ఎంపీపీ

గరివిడి: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను లబ్ధిదారులు వినియోగించుకోవాలని ఎంపీపీ పైల సింహాచలం సూచించారు. కాపుశంభాంలో బుధవారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్య సమాజమే లక్ష్యంగా ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు అందజేస్తున్న విషయం గుర్తుచేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పైల బలరాం, సూపర్‌వైజర్ శారద, అంగన్‌వాడీ కార్యకర్తలు కృష్ణవేణి, అన్నపూర్ణ, సర్పంచ్ పైడియ్య పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంపై విచారణ నేడు

చీపురుపల్లి రూరల్: గుణిదాం అంగన్‌వాడీ కేంద్రం పనితీరుపై గురువారం విచారణ జరగనుంది. గ్రామానికి చెందిన కృష్ణ, సూరప్పడు గత నెల 24,25 తేదీల్లో ఇక్కడి అంగన్‌వాడీ పనితీరు వేర్వేరు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో సైతం వీరు వినతిపత్రం అందజేశారు. ఈమేరకు పది క్వింటాళ్ల సరుకులు మాయమయ్యాయనీ.. కార్యకర్త సక్రమంగా సేవలందించడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో మంగళవారం గ్రామంలో సీడీపీవో ఎస్తేరు రాణి విచారణ నిర్వహించారు. సరుకులు, రికార్డులు పరిశీలించారు. ఫిర్యాదు ఆధారంగా గోదాములో ఉన్న సరుకుల నిల్వలు రికార్డుల్లోని వివరాల ప్రకారం ఉన్నాయా లేదా అన్న విషయాన్ని పరిశీలించారు. ఆమె విచారణలో అన్నీ సక్రమంగా ఉన్నట్టు తేలింది. అయితే.. ఫిర్యాదుదారులు గ్రామంలో లేకపోవడంతో గురువారం మరోసారి విచారణ నిర్వహించడానికి పీవో గురువారం రానున్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం



శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

చీపురుపల్లి: మెగాస్టార్ చిరంజీవి జన్మదినం పురస్కరించుకుని మెగా ఫ్యాన్స్, వైశ్య యూత్ ఆధ్వర్యంలో బుధవారం సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. పట్టణంలోని కస్పావీధిలో వైశ్యవర్తక సంఘం భవనంలో ఏర్పాటు చేసినశిబిరాన్ని ఎస్ఐ కాంతి కుమార్ ప్రారంభించారు. ఈ శిబిరంలో మొత్తం 40 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సేవా సంస్థలు, సినీ హీరో అభిమానులు ఇలాంటి రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం శుభ పరిణామమన్నారు. కార్యక్రమంలో జిల్లా చిరంజీవి ఫ్యాన్స్ అధ్యక్షుడు మా ధవ, సభ్యులు బాలు, కృష్ణారావు, రామ్‌కీ, కింతలి మధు వైశ్యవర్తక సంఘం అధ్యక్షుడు తంగుడు రామక్రిష్ణ, వైద్యులు టి.నీలకంఠేశ్వరరావు, అన్ని కళాశాలల విద్యార్థులు, వైశ్య యూత్ పాల్గొన్నారు.

అన్నిరంగాల్లో అభివృద్ధే లక్ష్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మృణాళిని

గరివిడి: అన్నిరంగాల్లో గ్రామీణప్రాంతాలను అభివృద్ధి పరచడమే టీడీపీ ప్రభుత్వం లక్ష్యం అని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి మృణాళిని అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో అన్నపూర్ణాదేవి అధ్యక్షతన అభివృద్ధి పనులపై సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు. అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇప్పటికే పలు గ్రామాలకు మంజూరైన సీసీ రోడ్లు, కల్వర్టులు, అంగన్‌వాడీ భవనాలు, చెక్‌డ్యాంల నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. మండలంలో 152 సీసీ రోడ్ల నిర్మాణాలకు రూ. 4.32 కోట్లు నిధులను మంజూరు చేస్తే.. ఇప్పటి వరకు 64 రోడ్లు మాత్రమే పూర్తయ్యాయన్నారు. తొమ్మిది అంగన్‌వాడీ భవనాలు మంజూరైతే.. మూడు పూర్తవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. చెక్‌డ్యాంల నిర్మాణాల పరిస్థితి దారుణంగా ఉండటంతో ఆక్షేపించారు. దీనిపై పలువురు సర్పంచ్‌లు ఎంపీటీసీ సభ్యులు మాట్లాడుతూ... నిర్మాణ వ్యయాలు పెరగడంతో పనులు చేసేందుకు ఎవరూ ముందుకు రావడంలేదన్నారు. చెక్‌డ్యాంల నిర్మాణానికి లక్ష ఇరవైవేల రూపాయలు ఖర్చు అయితే రూ.70వేలు మాత్రమే బిల్లులు వస్తున్నాయన్నారు. సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం సిమెంట్ బస్తా రూ.250 చొప్పున పూర్తిస్థాయిలో సరఫరా చేయలేక పోతుందని వ్యాపారుల నుంచి బస్తా రూ.350కు కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు. అలాగే ఇసుక సైతం శ్రీకాకుళం జిల్లా సంకిలి నుంచి తీసుకు రావాల్సి ఉండటంతో ఆర్థికభారం పెరుగుతోందన్నారు. అంగన్‌వాడీ భవనాలు బిల్లులు సకాలంలో అందడం లేదని సభ్యులు ఫిర్యాదు చేశారు. ఇందుకు స్పందించిన ఎమ్మె ల్యే.. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ జలసిరిలో 374 వ్యవసాయ బోర్లు మం జూరు కాగా.. 50 బోర్లు మాత్రమే వేసిన విషయం ఎమ్మెల్యే ప్రస్తావించారు. దీనిపై కె. పాలవలస సర్పంచ్ మీసాల విశ్వేశ్వరరావు మాట్లాడుతూ... వేస్తున్న బోర్లకు వ్యవసాయ కనెక్షన్‌లు ఇవ్వడంలో తీవ్రమైన జాప్యం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బలగం కృష్ణమూర్తి, ఎంపీపీ పైల సింహాచలం, వైస్ ఎంపీపీ బలగం వెంకట్రావు, మాజీ ఎంపిపి పైల బలరాం, ఆర్ఈసీఎస్ వైస్ చైర్మన్ సురేష్ కుమార్, యడ్ల అప్పారావు ఉన్నారు.

'ప్రజలను నట్టేట ముంచిన ఘనత చంద్రబాబుదే'



మాట్లాడుతున్న చిన్నశ్రీను

గుర్ల: చంద్రబాబు ప్రజలను మోసగించి గద్దెనెక్కారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చకుండా ప్రజలను నట్టేట ముంచిన ఘనత ఆయనకే దక్కుతుందని వైసీపీ జిల్లా అధ్యక్షుడు బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు) విమర్శించారు. గుర్లలో బుధవారం చిరంజీవి మాస్టార్ తోటలో వైసీపీ బూత్ కమిటీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టీడీపీ ప్రజలు విశ్వాసం కోల్పోయారనీ.. ఈ సమయం లో వైసీపీ కార్యకర్తలు వారి వైఫల్యాలను ఎండ గట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం ప్రతీ కార్యకర్త గ్రామాల్లో సైనికుల్లా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రపాలక మండలి సభ్యుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) మాట్లాడుతూ.. రైతులకు మేలు చేసే ప్రభుత్వం వై.ఎస్.రాజశేఖర్ ప్రభుత్వమేనన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి ఘనత బొత్స సత్యనారాయణకే దక్కుతుందన్నారు. సీనియర్ నాయకుడు, వైసీపీ నేత పెనుమత్స సాంబశివరాజు మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో గ్రామస్థాయి నుంచి డిల్లీ స్థాయి వరకు వైసీపీ జెండా రెపరెపలాడాలన్నారు. రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు మాట్లాడుతూ.. బడుగు, బలహీనవర్గాలకు తీవ్ర అన్యాయం చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. సాలూరు ఎమ్మెల్యే పీడిక రాజన్నదొర మాట్లాడుతూ.. పేద ప్రజలకు న్యాయం కోసం జగన్‌ను ముఖ్యమంత్రి కావాలన్నారు. కార్యక్రమంలో నెల్లిమర్ల , గరివిడి ,గుర్ల, చీపురుపల్లి, నాయకులు కె.వి.సూర్యనారాయణరాజు, శీర అప్పలనాయుడు, వరద ఈశ్వరరావు, బెల్లాన బంగారునాయుడు, పొట్నూరు సన్యాశినాయుడు, కెంగువ మధుసూదనరావు, తోటతిరుపతిరావు, నెల్లిమర్ల మండల నేతలు చనుమల్లు వెంకటరమణ, అంబళ్ల శ్రీరాములు నాయుడు, మత్స సత్యనారాయణ, గరివిడినేతలు, మీసాల విశ్వేశ్వరావు, పొన్నాడ వెంకటరమణ ఉన్నారు.

'సక్రమంగా పనిచేయని టీచర్లను సస్పెండ్ చేస్తాం'

గుర్ల : ఉపాధ్యాయులు సక్రమంగా పనిచేయాలి. లేకుంటే సస్పెండ్ చేస్తామని ఎంఈవో భానుప్రకాష్ హెచ్చరించారు. బుధవారం గుజ్జంగివలస పాఠశాలలో ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రికార్డులు తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం పరిశీలించారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవం

మెరకముడిదాం: బైరిపురంలోలో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాలు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాసర్పంచ్ కెంగువ ధనుంజయ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందజేయాలని.. కేంద్రాలు పనితీరు మెరుగుపర్చుకోవాలని సూచించారు. తల్లిపాల ఆవశ్యకతను తెలియజేయాలని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో గ్రామంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు ఆర్.సుజాత తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో అంగన్‌వాడీ కార్యకర్తలు

చినుకు పడితే చిత్తడే...



అధ్వానంగా బజారు వీధి రోడ్డు

చీపురుపల్లి: పట్టణంలోని పలుప్రాంతాల్లో చినుకు పడితే.. అడుగు తీసి అడుగేయలేని పరిస్థితులు ఉన్నాయి. సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టకపోవడమే ఇందుకు కారణం. గతంలో సీసీ రోడ్లు నిర్మించినప్పటికీ అవి పాడవడంతో గతకులుగా మారాయి. అందులో వర్షం నీరు చేరి రాకపోకలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నాయి. పట్టణంలోని సంతాన లక్ష్మి కోవెల నుంచి బజారు వీధిలోకి వెళ్లే రోడ్డు వరకు, కస్పావీధి, విజయాకాలనీ ఏరియాల్లో సిమెంట్ రోడ్లు నిర్మించాలని పలువురు కోరుతున్నా. పట్టించుకునే నాథులే కరువయ్యారు. బజారు వీధిలో రోడ్డు ఏర్పాటుకు రూ.10 లక్షలు ప్రత్యేక నిధులు కూడా ఏడాదిన్నర క్రితం మంజూరైనా పనుల్లో ఎలాంటి పురోగతిలేదు. ఈ రోడ్డు ఏర్పాటుకు గత ఏడాది నవంబరు 23న ఎంతో ఆర్భాటంగా అప్పటి మంత్రి, ఎమ్మెల్యే కిమిడి మృణాళిని శంకుస్థాపన చేశారు. అయినా.. నేటికీ పనులు ప్రారంభించలేదు. ఆసుపత్రికి వచ్చే రోడ్డు గతకులుగా మారడంతో రోగులు అవస్థలు పడుతున్నారు. వర్షం పడితే ఈ రోడ్డు చిత్తడిగా మారుతున్నాయి.

చీపురుపల్లిలో సినిమాలు

అనురాగ్	- వైశాఖం
అమోగ్	- శమంతకమణి
వంశీ	- నినున్న కోరి
విష్ణు	- ఫిదా
నటరాజ్	- బాహుబలి - 2

ఇసుక ట్రాక్టర్లు సీజ్


పట్టుబడిన ట్రాక్టర్లు

గజపతినగరం రూరల్: సీతారామపురంలోని చంపావతి వంతెన నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్నట్లు ఎనిమిది ట్రాక్టర్లను మంగళవారం అర్థరాత్రి స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్ఐ పి. వరప్రసాద్ తెలిపారు. ఈ దాడుల్లో ఎల్. ఆదినారాయణ, డి. కె. నాయుడు, గవర శ్రీను, నడుపూరి ఈశ్వరరావు, యరగాన శ్రీరాం, కె. రాము, యరగాన శ్రీనివాసరావు, పి. బూషణరావులకు చెందిన ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.
02జిపిఎం21:పోటోరైటప్ స్దాదీనం చేసుకున్న ఇసుకట్రాక్టర్లు

చైనా వస్తువులు బహిష్కరించండి


కరపత్రాలు విడుదల చేస్తున్న జాగరణ మంచ్ ప్రతినిధులు

గజపతినగరం రూరల్: దేశ రక్షణార్థం చైనా వస్తువులు బహిష్కరించాలని స్వదేశీ జాగరణ మంచ్ నియోజక వర్గ నాయకులు చల్లా రాము పిలునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని ఎస్‌బీఐ ఎదుట చైనా వస్తువుల విక్రయాలకు వ్యతిరేకంగా ముద్రించిన కరపత్రాలను విడుదలచేశారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారులు, ప్రజలు చైనా వస్తువుల అమ్మకాలు కానీ, కొనుగోలు చేయరాదన్నారు. దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. చైనా వస్తువులు బహిష్కరించి స్వదేశీ వస్తువులు కొనుగోలు చేయడంతో దేశాభివృద్ధితోపాటు నిరుద్యోగ సమస్య తీరుతుందన్నారు. కార్యక్రమంలో యు.ఎస్.ఎస్. వర్మ, ప్రకాశరావు, సాయిరాం పాల్గొన్నారు.

కాలేయ సమస్యలపై మెడికల్ క్యాంపు


రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

గజపతినగరం రూరల్: లీవర్ సంబంధిత సమస్యలపై అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను ప్రతి నెలా మొదటి బుధవారం నిర్వహిస్తున్నట్లు విజయనగరంలోని చేతన గ్యాస్ట్రో అండ్ లివర్ ఆసుపత్రి వైద్య నిపుణుడు ఐ.నరేష్ కుమార్ అన్నారు. స్థానిక లయన్స్‌క్లబ్, శ్రీనివాస ఆసుపత్రి సంయుక్తంగా బుధవారం శ్రీనివాస ఆసుపత్రి ఆవరణలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. కొంతమంది రోగులకు సుమారు 12వేల రూపాయల ఖర్చయ్యే వైద్య పరీక్షలు, మందులను ఈ శిబిరాల ద్వారా ఉచితంగా రోగులకు అందిస్తున్నట్లు నరేష్ తెలిపారు. వైద్యులు బి. యస్. ఆర్ మూర్తి, నాగనరేంద్ర, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జి. జగదీష్ పాల్గొన్నారు.

జాప్యంలేకుండా మరుగుదొడ్ల బిల్లులు


లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీడీవో కృష్ణవేణి

మరుపల్లి, (గజపతినగరంరూరల్): వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు చెల్లించాలని ఎంపీడీవో కృష్ణవేణి అన్నారు. బుధవారం మరుపల్లి, మదుపాడ గ్రామాల్లో ఆమె మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె గ్రామంలో ఇంతవరకు నిర్మాణాలు చేపట్టిన మరుగుదొడ్లకు సంబంధించి బిల్లులు ఎంతమందికి రావల్సి ఉందని ఆరా తీశారు.

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ


బ్యాగులు పంపిణీ చేస్తున్న ఎస్ఐ భాస్కరరావు

మెంటాడ : ఆండ్ర ఆశ్రమ గిరిజన పాఠశాలలో బుధవారం ఆండ్ర ఎస్ఐ భాస్కరరావు విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులంతా బాగా చదివి వృద్ధిలోకి రావాలన్నారు. పాఠశాలను దత్తత తీసుకున్నట్లు చెప్పారు. విద్యార్థులకు విద్య, దస్తులు, ఆరోగ్యం తదితర అంశాలపై తన వంతుగా సహకరిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సంధ్యారాణి ,పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

ఫలితమివ్వని 'బడిబాట'

● ఏకోపాధ్యాయ పాఠశాలల్లో పెరగని విద్యార్థుల సంఖ్య
● పిల్లలను చేర్పించడంలో ఉపాధ్యాయుల విఫలం


తిమిటేరు పాఠశాలలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు

దత్తిరాజేరు: ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిద్దాలన్న ప్రభుత్వ ఆశయం నెరవేడంలేదు. పాఠశాలలు పునః ప్రారంభం నుంచి విద్యార్థులను బడిబాట పట్టించుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఆ దిశలో కొందరు ఉపాధ్యాయులు విఫలం అయ్యారని తెలుస్తోంది. ఇందుకు నిదర్శనంగా ఏకోపాధ్యాయ పాఠశాలలు నిలుస్తాయి. ఇటీవల 'ఆంధ్రజ్యోతి' మండలంలోని ఏకోపాధ్యాయ పాఠశాలలను పరిశీలించింది. పా ఠశాలల్లో విద్యా


చినవంగర ఏకోపాధ్యాయ పాఠశాలలో బోధన

ర్థులకు తగినంతమంది ఉపాధ్యాయులు ఉన్నారు. మ రికొన్నిచోట్ల విద్యార్థుల సంఖ్య తక్కువగా కనిపించింది. అలాగే, ఉపాధ్యాయుల సకాలంలో హాజరుకాకపోవడం తదితర అంశాలు చోటుచేసుకుంటున్నాయి. మండలంలో 35 పంచాయతీల్లో 48 ప్రాథమిక పాఠశాలలున్నాయి. అందులో మజ్జిపేట, ముద్దానపేట, చినవంగర, పాపాయ్యవలస, దత్తివెంకటాపురం, బోజరాజుపురం, పెదమానాపురం బీసా కాలనీ, లింగరాజుపురం, తిమిటేరు. వింధ్యవాసి, దత్తి ఎస్‌సీ కాలనీలలోని పాఠశాలల్లో ఏకోపాధ్యాయులు ఉన్నారు. వీటిలో మొత్తంలో 132 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. సోమవారం పెదమానాపురం బీసీ కాలనీలో నలుగురు విద్యార్థులు మాత్రమే హాజరయ్యారు. ఉదయం 9.30గంటలకు సమయంలో ఉన్న ఒక్క-ఉపాధ్యాయుడు రాలేదు, చినవంగరలో నలుగురు విద్యార్థులు ఉన్నారు. ఉపాధ్యాయుడు హాజరు కాలేదు.

తిమిటేరులో ముగ్గురు విద్యార్థులతో ఉపాధ్యాయురాలు పాఠాలు బోధిస్తున్నారు. ఇక్కడ కొత్తగా నిర్మించిన మరుగుదొడ్లు సరైన నిర్వహణలేక కంపు కొడుతున్నాయి.

ఉపాధ్యాయులపై బదిలీల ప్రభావం
- ఎంఈవో వెంకటరమణ, దత్తిరాజేరు

బడిబాట కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అవగాహన కల్పించాం. సోమవారం పెదమానాపురం, చి నవంగర ఉపాధ్యాయులు బదిలీల కౌన్సెలింగ్‌కు వెళ్లారు. పెదమానాపురం బీసీ కాలనీకీ స్కూల్‌కు సీఆర్పీ విధుల విడుదలకు ప్రతిపాదించారు. బదిలీల ప్రక్రియ కావడంతో కొంతమంది తక్కువగా ఉన్నారు.

మరుగుదొడ్లు పూర్తికాకుంటే చర్యలు

● ప్రత్యేక అధికారి ఆశాదేవి


మాట్లాడుతున్న ఆశాదేవి

గజపతినగరం రూరల్: ఓడీఎఫ్ గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు ఈనెల 15వ తేదీలోగా పూర్తి చేయకుంటే చర్యలు తప్పవని మండల ప్రత్యేక అధికారి ఆషాదేవి అన్నారు. బుధ వారం ఎంపీడీవో కార్యాలయంలో మండల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం లక్ష్యాలను అధిగమించే దిశగా అధికారుల చర్యలు తీసుకోవాలన్నారు. పనులను వేగవంతం చేసి బిల్లులు సకాలంలో అందించాలని కోరారు. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగు పరచాలని ఆదేశించారు. వ్యాధులు ప్రబల కుండా గ్రామాల్లో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండా చూడాలని ఆయాశాఖ అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణవేణి, ఈవోపీఆర్డీ జనార్దనరావు పాల్గొన్నారు.

వరినాట్లపై శిక్షణ

మెంటాడ: కొంపంగిలో సర్పంచ్ సారిక సురేష్, మహంతి రాము పొలంలో వరుసలలో వరినాట్లు వేయించారు. నాట్లు వేయడంపై రైతు మహిళా కూలీలకు శిక్షణ ఇచ్చి అవగాహన మండల వ్యవసాయాధికారి ఎల్.రాజశేఖర్ కల్పించారు. వరినారును కొనలు తుంచి నాటినట్టయితే కాండం తొలిచే పురుగును గుడ్డు దశలో అరికట్టవచ్చన్నారు. ి బడేవలసలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఏఈవో సౌజన్య, ఎంపీఈవో శ్రీకాంత్, పలువురు రైతులు పాల్గొన్నారు.

కౌలురైతులపై శీతకన్ను


తహసీల్దార్‌కు అర్జీ ఇస్తున్న రైతులు

మక్కువ, (సాలూరు రూరల్): కౌలు రైతుల సమస్యలపై ప్రభుత్వం శీతకన్ను వేస్తోందని సంఘం జిల్లా అధ్యక్షుడు కొల్లి గంగునాయుడు అన్నారు. బుధవారం ఆయన ఆధ్వర్యంలో కౌలు రైతులు మక్కువ తహసీల్దార్ రామారావుకు వినతిపత్రమిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో 27 వేల మందికిపైగా వరకు కౌలు రైతులున్నారన్నారు. వారందరికి రుణ అర్హత కార్డులు మంజూరు చేయలేదన్నారు. మక్కువ మండలంలోనే మూడు వేల మంది వరకు కౌలురైతులున్నారన్నారు. దీంతో బ్యాంకుల్లో రుణాలందక వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారన్నారు. రుణమాఫీ వర్తించలేదన్నారు.

బిడ్డకు తల్లి పాలు శ్రేయస్కరం

● ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విద్యావతి



బొండపల్లిలో ర్యాలీ చేస్తున్న అంగన్‌వాడీలు, మాట్లాడుతున్న సూపర్ వైజర్ విద్యావతి

మదుపాడ, (గజపతినగరం రూరల్): తల్లి పాలు శిశువుకు ఎంతో శ్రేయస్కరమని అంగన్‌వాడీ ప్రాజెక్టు సూపర్ వైజర్ ఎస్. విద్యావతి అన్నారు. బుధవారం మండలంలోని మదుపాడలో ప్రపంచతల్లి పాలవారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. తల్లి పాలతో బిడ్డలకు రోగ నిరోధక శక్తి పెరుగుతోందన్నారు. బిడ్డ ఆరోగ్యంగా ఉం డాలంటే రెండేళ్ల వరకు అందించాలన్నారు. విద్యావంతులు తల్లి పాలతో కలిగే ప్రయోజనాలు వివరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ ఛైర్మన్ లెంకబంగారునాయుడు, గ్రామ సర్పంచ్ కడగల బంగారునాయుడు పాల్గొన్నారు.

బొండపల్లి: తల్లిపాలతో శిశువులో రోగనిరోధక శక్తి పెంపొందుతుందని జడ్పీటీసీ బండారు బాలాజీ అన్నారు. బుధవారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి పాలులో అన్ని రకాల పోషక విలువలు సమపాళ్లలో ఉంటాయన్నారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జి. గాయత్రిదేవి ఆధ్వర్యంలో వీధుల్లో తల్లిపాలు ప్రాముఖ్యత తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. గొట్లాంలో సర్పంచ్ మీసాల సరోజిని ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆత్మ కమిటీ అధ్యక్షుడు కోరాడకృష తల్లి పాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జె. సూర్యనారాయణమ్మ, సర్పంచ్ వర్రి సత్యవేణి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

7న రామతీర్థం ఆలయం మూసివేత

నెల్లిమర్ల: పాక్షిక చంద్ర గ్రహణం సంభవించనున్న దృష్ట్యా ఈనెల 7వతేదీ సోమవారం రామతీర్థంలోని రామ స్వామి వారి ఆలయాన్ని మూసి వేయనున్నట్టు దేవస్థానం ఇన్‌చార్జి ఈవో ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఆలయం మూసివేసి ఉంటుందని, 8న మహా సంప్రోక్షణ అనంతరం ఉదయం పది గంటలకు దేవస్థానం తిరిగి తెరుస్తామని, అప్పటి నుంచి నిత్య పూజలు నిర్వహిస్తామని వివరించారు. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

తల్లిదండ్రులకు అవగాహన కల్పించండి


రికార్డులు పరిశీలిస్తున్న ఎంఈవో రమణమూర్తి

రామచంద్రపేట(భోగాపురం): విద్యార్థులను నిరంతరం పాఠశాలకు పంపించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఎంఈవో ఎం.రమణమూర్తి అన్నారు. రామచంద్రపేట ప్రాథమిక పాఠశాలను ఆయన బుధవారం పరిశీలించారు. విద్యార్థులు గైర్హాజరైతే ఎందుకు హాజరుకాలేకపోయారో తెలుసుకోవాలన్నారు. రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం సక్రమంగా నిర్వహించాలన్నారు.

పశువుల అక్రమ రవాణాను అరికట్టండి


కరపత్రాలను విడుదల చేస్తున్న కమిటీ సభ్యులు, అధికారులు

పూసపాటిరేగ: పశువుల అక్రమ రవాణాను అరికట్టాలని జంతు సంరక్షణ కమిటీ రాష్ట్ర, జిల్లా ఉపాధ్యక్షుడు లోగిశ రామకృష్ణ అధికారులను కోరారు. ఎంపీడీవో కార్యాలయంలో తహసీల్దార్ ఎర్నాయుడు అధ్యక్షతన బుధవారం జంతు సంరక్షణ కమిటీ సమావేశమయింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మండలంలో సంతల నుంచి అనుమతి లేకుండా పశువులు తరలిపోతున్నాయన్నారు. అయినప్పటికీ పోలీసు, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. నిబంధనలు దాటి పశు రవాణా చేస్తే ఉపేక్షించమని తహసీల్దార్ ఎర్నాయుడు అన్నారు. జంతు సంరక్షణ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. అనంతరం జంతు సంరక్షణపై అవగాహన కల్పించే కరపత్రాలు విడుదల చేశారు. ఇన్‌చార్జి ఎంపీడీవో నారాయణరావు, ఎస్‌ఐ కళాధర్, పశువైద్యాధికారి శ్రీకాంత్ తదితరులున్నారు.

హైస్కూల్‌కు వాటర్ క్యాన్ల వితరణ


వాటర్ క్యాన్లు అందజేస్తున్న దృశ్యం

నెల్లిమర్ల: మొయిద ఉన్నత పాఠశాలకు ఏఎన్‌ఎం రమణమ్మ, జీవన్‌కుమార్ ఐదు మినరల్ వాటర్ క్యాన్లను వితరణగా అందజేశారు. బుధవారం ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావుకు వీటిని అందజేసి విద్యార్థులకు సురక్షిత నీటిని అందించే విధంగా చూడాలన్నారు. సర్పంచ్ అట్టాడ కృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు సంచాన సూరిబాబు, పాఠశాల పర్యవేక్షక కమిటీ చైర్మన్ గోవిందరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమయానికి రారు.. సేవలందించరు!

● ఇదీ నెల్లిమర్ల సీహెచ్‌సీ పరిస్థితి ● స్థానికంగా ఉండని వైద్యులు, సిబ్బంది ● రాత్రిపూట ఏఎన్‌ఎంలే వైద్యులు

నెల్లిమర్ల: నెల్లిమర్ల సామాజిక ఆసుపత్రిలో వైద్యం అదుపు తప్పింది. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. వైద్యులు సమయానికి రాకపోవడంతో రోగులు తిరుగు ముఖం పడుతున్నారు. పర్యవేక్షించే అధికారులు లేకపోవడంతో ఇష్టానుసారం విధులు నిర్వర్తిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలి. కానీ 10 గంటల వరకు ఎవరూ కనిపించని పరిస్థితి. ఈ ఆసుపత్రిలో ఆరుగురు వైద్యులు పనిచేస్తున్నప్పటికీ వైద్యం సక్రమంగా అందడంలేదని రోగులు ఆరోపిస్తున్నారు. ప్రధాన నర్సుతో కలిపి ఏడుగురు పనిచేస్తున్నప్పటికీ, ఎవరూ సమయపాలన పాటించడం లేదు. ఉదయం 8 గంటల నుంచే రోగులు ఆసుపత్రిని ఆశ్రయిస్తున్నా.. వారిని పలకరించే వారే కరువవుతున్నారు. ఈ ఆసుపత్రిలో 24 గంటలూ


నెల్లిమర్ల సామాజిక ఆసుపత్రి


ఖాళీగా వైద్యుని కుర్చీ

వైద్యసేవలు అందించాల్సి ఉన్నప్పటికీ రాత్రి సమయంలో ఏఎన్‌ఎంలు మినహా వైద్యులు ఎవరూ అందుబాటులో ఉండటం లేదు. ఈ విషయంపై ఆసుపత్రి అభివృద్ధి సలహా సంఘం సమావేశంలో చర్చకు వచ్చినా వైద్యుల తీరులో మార్పు రాకపోవడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.


ఓపీ కోసం వేచి చూస్తున్న రోగులు

స్థానికంగా ఉండని వైద్యులు, సిబ్బంది

ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది స్థానికంగా ఉండాలన్నది ప్రభుత్వ నిబంధన. కానీ ఎవరూ నెల్లిమర్ల దరిదాపుల్లో ఉండటం లేదు. విజయనగరం, విశాఖపట్నం నుంచి రాకపోకలు సాగిస్తున్నట్లు సమాచారం. దీంతో రాత్రి సమయంలో వైద్యం అందని ద్రాక్షే అవుతోంది. మూడు రోజుల కిందట థామస్‌పేటకు చెందిన డయేరియా రోగి ఉదయం ఏడు గంటల సమయంలో ఆసుపత్రికి వెళ్లగా పది గంటల తర్వాత రావాలని చెప్పిన సిబ్బంది కనీస ప్రాథమిక వైద్యం కూడా అందించలేదని చెబుతున్నారు.

వృద్ధులకు ఇబ్బంది కలిగితే సమాచారమివ్వండి: ఎస్‌ఐ

భోగాపురం: వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని భోగాపురం ఎస్‌ఐ తారకేశ్వరరావు సూచించారు. పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఎస్పీ పాలరాజు ఆదేశాల మేరకు వృద్ధమిత్ర కార్యక్రమంపై వృద్ధులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులపై ఎవైనా ఆర్థిక, వస్తుపరమైన ఇబ్బందులు ఎదురైతే పోలీసులను ఆశ్రయించాలన్నారు. వారికి పోలీసులు అండగా ఉంటారన్నారు. వేధింపులు, నిర్లక్ష్యం, శారీరక, మానసిక, శృంగారపరమైన, ఆర్థిక పరమైన వేధింపులు, ఆరోగ్య సంరక్షణ పేరుతో మోసం, సంరక్షకుల నిర్లక్ష్యం ఎదురైతే వెంటనే స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మరో ఎస్‌ఐ మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.


భోగాపురంలో వృద్ధులకు అవగాహన కలిగిస్తున్న ఎస్‌ఐ తారకేశ్వరరావు

వృద్ధులపై నిర్లక్ష్యం వద్దు

నెలిమర్ల: వృద్ధులపై నిర్లక్ష్యం వహించరాదని నెలిమర్ల ఎస్‌ఐ హెచ్ ఉపేంద్రరావు అన్నారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వృద్ధమిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులపై జరిగే ఆర్థిక, వస్తుపరమైన దోపిడీ మానవహక్కుల ఉల్లంఘన కింద పరిగణించబడతాయన్నారు. వృద్ధాప్యంలో ఉన్నవారి రక్షణ కోసం వృద్ధమిత్ర కార్యక్రమం ప్రవేశ పెట్టారన్నారు. వృద్ధులపై వేధింపులకు దిగితే కఠినమైన చర్యలు తప్పవన్నారు. వృద్ధుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలన్నారు. కుటుంబ అభివృద్ధి కోసం ఎన్నో కష్టాలు పడిన వారు వయసు మళ్లేసరికి కుటుంబ సభ్యులు పట్టించుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వృద్ధాశ్రమాల ఏర్పాటుతో వారికి ఆశ్రయం దొరుకుతుందన్నారు. ఎస్పీ పాలరాజు ఆదేశాల మేరకు వృద్ధమిత్ర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామన్నారు. అనంతరం వృద్ధులకు వృద్ధమిత్ర పుస్తకాలను అందజేశారు.



వృద్ధమిత్ర పుస్తకాలను అందజేస్తున్న ఎస్‌ఐ ఉపేంద్ర

ప్రారంభానికి సిద్ధం... మోడల్ స్కూల్ వసతిగృహం

భోగాపురం: జాతీయరహదారి సమీపంలోని ఏపీ మోడల్‌స్కూల్ వసతి గృహం ప్రారంభానికి సిద్ధమయింది. భోగాపురంలో ఈ పాఠశాలను 2013లో ప్రారంభించారు. ఆగ్ల మాధ్యమంలో విద్యను అందించడంతో పాటు దూరప్రాంతాల వారికి వసతి సౌకర్యం కల్పిస్తామని విస్తృత ప్రచారం చేశారు. దీంతో వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు చేరారు. అయితే వసతి సౌకర్యంఅదిగో ఇదిగో అంటూ వసతి గృహం ప్రారంభించకుండానే నాలుగేళ్లు గడిపేశారు. వసతి గృహం అందుబాటులో లేక, దూరప్రాంతాల నుంచి ఇబ్బందులు పడుతూ పాఠశాలకు హాజరుకాలేక విద్యార్థులు చదువులు కొనసాగిస్తున్నారు. ఎట్టకేలకు వసతిగృహ భవన నిర్మాణం పూర్తికావడంతో విద్యార్థినులకు సాంత్వన చేకూరనుంది. సుమారు 100 మంది బాలికలకు వసతి సౌకర్యం, అవసరమైన మంచాలు, తదితర సౌకర్యాలు ఇప్పటికే సిద్ధం చేశారు. సిబ్బందిని నియమించినట్టు సమాచారం. ఇక వసతిగృహాన్ని ప్రారంభించే దిశగా చర్యలు తీసుకోవడమే తరువాయంటున్నారు. వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు.



సినిమాలు

నెల్లిమర్ల

సాయిసుభద్ర :	ఫిదా
శ్రీనివాస :	ఏజెంట్ భైరవ

పూసపాటిరేగ

శ్రీసాయికృష్ణ :	గౌతమ్‌నంద

భోగాపురం

శ్రీగోపాలకృష్ణ :	గౌతమ్ నంద


వైర్లు కిందకు వేలాడుతున్న ట్రాన్స్‌ఫార్మర్

పొంచి ఉన్న ముప్పు

కొత్తవలస రూరల్:దేశపాత్రునిపాలెంలోని ట్రాన్స్‌ఫార్మర్ వైర్లు భయానకంగా తయారవడంతో స్థానికులు ఆం దోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులకు సైతం అందేంత ఎత్తులో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని వాపోయారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ప్రమాదభరితంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చాలంటూ వారు కోరుతున్నారు.

రామాలయ నిర్మాణం అభినందనీయం

ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

నాయుడుపేట(ఎల్.కోట): కొట్యాడ శివారు నాయుడుపేట గ్రామంలో సీతారామ దేవాలయానికి బుధవారం ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, రాంప్రసాద్ దంపతులు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్థులు ఆలయ నిర్మాణానికి పూనుకోవడం అభినందనీయమన్నారు. అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తానని తెలిపారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కరెడ్ల ఈశ్వరరావు, విశాఖ డెయిరీ డైరెక్టర్ కోళ్ల కాటమయ్య, ఎంపీటీసీ సభ్యులు కొట్యాడ రాముడు, పిన్నింటి సుశీల, గ్రామ పెద్ద మారోతు రామారావు తదితరులు పాల్గొన్నారు.


నాయుడుపేటలో సీతారామాలయానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే దంపతులు

చిన్నిపాలెంలో రేషన్ డిపో ప్రారంభం

కొత్తవలసరూరల్: చిన్నిపాలెంలో ఏర్పాటుచేసిన తాత్కాలిక రేషన్‌డిపోను బుధవారం ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డిపో నిర్వహణతో ప్రజలకు ఇబ్బందులు తొలగుతాయన్నారు.

అనంతరం పలువురు లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేశారు. వృద్ధులు, దివ్యాంగులకు పింఛన్లు అందజేసి వారితో కాసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో సర్పంచ్ పావాడ దాలయ్య, టీ డీపీ మండల శాఖ అధ్యక్షుడు కోళ్ల శ్రీను, ఎంపీటీసీ సభ్యుడు కాశీ, నేతలు కొరుపోలు అప్పారావు, గొంప దుర్గామేష్ తదితరులు పాల్గొన్నారు.


చిన్నిపాలెంలో రేషన్‌డిపోను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

కృష్ణాలయానికి రూ.5వేల విరాళం

చిన్నిపాలెంలో నిర్మిస్తున్న శ్రీకృష్ణ ఆలయానికి ఎమ్మెల్యే లలితకుమారి రూ.5వేలు విరాళం బుధవారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పి.దాలయ్య, ఎంపీటీసీ సభ్యుడు కాశీ, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు కె.శ్రీను, కొరుపోలు అప్పారావు పాల్గొన్నారు.


సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్


కొత్తవలసలో సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన

కొత్తవలస : కొత్తవలస పంచాయతీ పరిధిలో సిమెంట్ రోడ్లకు బుధవారం సర్పంచ్ గొరపల్లి అలేఖ్య శంకుస్థాపన చేశారు. రామచంద్రపురం నుంచి చింతపాలెం కళ్లాల వరకు, ఎస్సీ కాలనీలో, గవరపాలెంలో వీటిని నిర్మించనున్నారు. 202 కాలనీలో కొళాయిలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొంతల వెంకటరావు, మాజీ ఎంపీపీ గొరపల్లి జయప్రకాష్, వార్డు సభ్యులు పొలమరశెట్టి శ్రీను, బోని కుమారి, విన్నకోట వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

ఓవర్‌లోడ్ ఆటోలను వదిలిపెట్టం : సీఐ

కొత్తవలస : ఓవర్‌లోడ్‌తో ఆటోలను నడిపితే వదిలిపెట్టమని సీఐ బి.లలిత స్పష్టం చేశారు. మూడు రోజులుగా సుమారు 30 ఆటోలపై ఈ కేసులు నమోదు చేశామన్నారు. ఆటోడ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించి కష్టాలు తెచ్చుకోవద్దని సూచించారు.

ఘనంగా పింగళి జయంతి


విద్యార్థికి బహుమతి అందజేస్తున్న హెచ్ఎం

సోంపురం(వేపాడ) : సోంపురం జడ్పీ పాఠశాలలో బుధవారం జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఎం.శంకరరావు ఆధ్వర్యంలో సిబ్బంది, విద్యార్థులు పింగళి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ పింగళి గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడే గాక ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త, బహుభాషా కోవిదుడని కొనియాడారు. అనంతరం పింగళి జీవిత చరిత్రపై విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రవిశంకర్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

44 పాఠశాలలకు క్రీడా పరికరాల పంపిణీ

లక్కవరపుకోట: ఎల్.కోట మండలంలోని 44 పాఠశాలలకు క్రీడా పరికరాలను ఎంఈవో సీహెచ్ కూర్మారావు బుధవారం ఎమ్మార్సీ భవనంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యత పెంచేందుకు ఏడు రకాల క్రీడా పరికరాలను ప్రభుత్వం అందజేసిందన్నారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని క్రీడల్లో రాణించాలని సూచించారు.

బ్రహ్మకుమారీల రక్షాబంధన్ వేడుకలు

శృంగవరపుకోట : ఎస్.కోటలో బుధవారం బ్రహ్మకుమారీలు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీలు శశికళ, శ్రీలత, శైలజ, నారాయణరావు ప్రజాప్రతినిధులు, అధికారులకు రక్షా బంధనాలు కట్టారు. వీరు రాఖీలు కట్టిన వారిలో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, రాష్ట్ర తెలుగుమహిళ అధ్యక్షురాలు శోభా హైమావతి, ఎంపీపీ రెడ్డి వెంకన్న, జడ్పీటీసీ సభ్యురాలు సుకూరు రామలక్ష్మి ఉన్నారు.


ఎంపీపీ రెడ్డి వెంకన్నకు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీలు

తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యం

వియ్యంపేట(కొత్తవలస రూరల్): వియ్యంపేట పీహెచ్‌సీ పరిధిలోని తుమ్మికాపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతపై తల్లులకు వైద్య సిబ్బంది బుధవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఎల్.సత్యారావు మాట్లాడుతూ పుట్టిన బిడ్డ ఆరోగ్యానికి తల్లిపాలే శ్రేయస్కరమని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌వీ జ్యోతిపుష్ప, అంగన్‌వాడీ కార్యకర్తలు జి.నారాయణమ్మ, బి.నారాయణమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.


తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తున్న వైద్య సిబ్బంది


కొట్టాం గ్రామంలో ఎండిపోతున్న నారుమళ్లలోకి నీరు చేరడంతో ఆనందపడుతున్న రైతన్న

నారుకు ఊపిరి పోసిన వరుణుడు

శృంగవరపుకోట రూరల్ : వరుణదేవా..నారుమళ్లకు ఊపిరి పోశావా అంటూ రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. కొద్దిరోజులుగా తీవ్రంగా కాస్తున్న ఎండలకు నారుమళ్లు చాలాచోట్ల ఎండిపోయాయి. వర్షం పడకపోతే ఇక చనిపోతాయన్న ఆవేదనలోకి అన్నదాత చేరుకున్నాడు. అయితే బుధవారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు మండలంలోని అన్ని ప్రాంతాల్లో వర్షం కురవడంతో పొలాల్లోకి నీరు చేరింది. దీంతో వరుణదేవుడు తన నారుమళ్లను రక్షించాడన్న ఆనందం రైతుల కళ్లల్లో కనిపించింది. ఈ వర్షంతో కొద్దిరోజులుగా ఉక్కపోత అనుభవిస్తున్న ప్రజలు ఉపశమనం పొందారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛభారత్

శృంగవరపుకోట : పుణ్యగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎస్ రామనూజం. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కృష్ణకుమార్ ఆధ్వర్యంలో తరగతి గదులను ఉపాధ్యాయులు, విద్యార్థులు శుభ్రం చేశారు. కార్యక్రమం 15 రోజుల పాటు సాగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.


పరిసరాలు శుభ్రం చేస్తున్న విద్యార్థులు

శశికళాదేవి కలల సాకారానికే కళాశాల

● ఎమ్మెల్సీ విజయరామరాజు

చినమేరంగి (జియ్యమ్మవలస): నా ధర్మపత్ని శశికళాదేవి కలల సాకారానికే కళాశాల ఏర్పాటు చేయడమైందని ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజు అన్నారు. చినమేరంగిలో రూ.6.5 కోట్లతో నిర్మించిన శత్రుచర్ల శశికళాదేవి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నూతన భవనాన్ని విజయరామరాజు ధర్మపత్ని శశికళాదేవి బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ విజయ రామరాజు మాట్లాడుతూ రాజకీయ జీవితంలో మకుటం లేని మహరాజులా తీర్చిదిద్దినది శశికళే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వీటీ జనార్దన్ థాట్రాజ్, ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్‌కుమార్, మాజీ ఏఎంసీ చైర్మన్ డొంకాడ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


విజయరామరాజు దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

మూడు రోజుల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం

వేపాడ : వేపాడ మండలంలోని పలు గ్రామాలకు 3, 4, 5 తేదీల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ ఎ.హుస్సేన్ తెలిపారు. ఎల్.కోట 11 కేవీ ఫీడర్ పరిధిలో లైన్ క్లియరెన్స్ పనులు చేస్తుండడమే ఇందుకు కారణమన్నారు. పాటూరు, బొద్దాం, కొత్తబొద్దాం, ఓబలయ్యపాలెం, ముకుందపురం, గొల్జాం, కళ్లంపూడి గ్రామాలకు ఈ మూడు రోజులూ ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని చెప్పారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు మార్లాపల్లిలో రెవెన్యూ సదస్సు

లక్కవరపుకోట:మార్లాపల్లి గ్రామంలో గురు, శుక్రవారాల్లో రైతు సేవలో రెవెన్యూ శాఖ సదస్సులు నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ జె.రాములమ్మ బుధవారం తెలిపారు. ఈ సదస్సులను రైతులు వినియోగించుకుని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

వృద్ధులకు అండగా ఉంటాం

చినమేరంగి (జియ్యమ్మవలస): వృద్ధులకు అండగా ఉంటామని చినమేరంగి ఎస్ఐ వి.పాపారావు అన్నారు. బుధవారం పోలీస్‌స్టేషన్‌లో వృద్ధ మిత్ర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సత్యంనాయుడు పాల్గొన్నారు.

సినిమాలు

శృంగవరపుకోట

శ్రీశ్రీనివాస------------గౌతమ్‌నంద
శ్రీవెంకటేశ్వర ------------------ఫిదా

కొత్తవలస

శ్రీజయ----------------------ఫిదా
శ్రీరాజా----------------గౌతమ్‌నంద
శ్రీలక్ష్మీనరసింహ-------------వాసుకి

జామి

జ్యోతి------------------గౌతమ్‌నంద

వృద్ధులకు ఆసరాగా నిలవాలి: ఎస్ఐ


నెలిపర్తిలో వృద్ధులతో పోలీసులు

సాలూరు రూరల్: వృద్ధులు, తల్లిదండ్రులకు పిల్లలు ఆసరాగా ఉండాలని సాలూరు రూరల్ ఎస్.ఐ బి. గణేష్ పిలుపునిచ్చారు. బుధవారం నెలిపర్తిలో వృద్ధమిత్ర మండల కన్వీనర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వృద్ధులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వృద్ధాప్యంలో పిల్లలు తోడుగా ఉండాలన్నారు. వృద్ధమిత్ర కో ఆర్డినేటర్ కృష్ణమూర్తి వృద్ధులను ఏ విధంగా చూసుకోవాలో వివరించారు.

పేదలందరికీ పక్కా ఇళ్లు

- ఎమ్మెల్సీ సంధ్యారాణి
- అఖిలపక్ష సమావేశంలో అభిప్రాయాల సేకరణ

సాలూరు: పేదలందరికీ పక్కాఇళ్లు కట్టించి ఇవ్వడమే ధ్యేయంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎమ్మెల్సీ గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. బుధవారం మున్సిపల్ కౌన్సిల్ హాలులో ఛైర్పర్సన్ గొర్లె విజయకుమారి అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టంలో ఇళ్ల స్థలాలు లేని పేదలకు గతంలో టీడీపీ ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసిందన్నారు. అదే స్థలంలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలివ్వడంతో వివాదం మొదలైందన్నారు. పట్టాలు పొందినవారు కోర్టునుఆశ్రయించారన్నారు. ఛైర్పర్సన్ మాట్లాడుతూ స్థలం లేనివారికి జీప్లస్టు విధానం లో ఇళ్లు కట్టించి ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అందులోభాగంగా పట్టణంలోని బంటి స్టేడియంలో 1440 ఇళ్లు నిర్మించి పేదలకు ఇవ్వనుందన్నారు. గతంలో పట్టాలు పొందినవారంతా


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సంధ్యారాణి

సామరస్యపూర్వకంగా సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ఛైర్పర్సన్ మాట్లాడుతూ బంటి స్టేడియం స్థలంపై వేసిన కేసులు ఉపసంహరించుకోవాలన్నారు. అర్హులందరికీ ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేస్తోందన్నారు. గతంలో పట్టాలు పొందినవారందరికీ న్యాయం చేయాలని సీపీఎం, సీపీఐ నేతలు జి. శ్రీనివాస్, సిద్దాబత్తుల రామచంద్రరావు కోరారు. పట్టాలు రద్దు చేసి తమకు అన్యాయం చేస్తారేమో అని పేదలు ఆందోళన చెందుతున్నారన్నారు. వారికి ప్రభుత్వం హామీ ఇస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తంచేశారు. పట్టాలు పొందినవారంతా తమకు పత్రాలు సమర్పిస్తే విచారణ జరిపి వారికి ఇళ్ల మంజూరు చేస్తామని తహసీల్దార్ పి. జనార్దనరావు, కమిషనర్ ఎంఎం నాయుడు అన్నారు. పేదల ఇళ్లకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు విడుదలచేసిందని జన్మభూమి కమిటీ సభ్యులు జి. మాధవరావు, ఎన్. చిట్టి అన్నారు. పేదల సమస్యలను కౌన్సిల్ సభ్యులు అధికార్లు, నేతల దృష్టికి తీసుకెళ్లారు. ఈసమావేశంలో ప్రత్యేకాధికారి లక్ష్మీనాయుడు, బీజేపీ నాయకుడు ఆర్. లక్ష్మణరావు, జె. సీతారాం, హౌసింగ్ డీఈ వాసుదేవరావు, టౌన్ ప్లానింగ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటితేనే మండపాలకు అనుమతి

- మున్సిపల్ కమిషనర్ నాయుడు


కమిషనర్ నాయుడు

సాలూరు: వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే కమిటీ సభ్యులు 50 మొక్కలను నాటితేనే మండపాల ఏర్పాటుకు అనుమతి ఇస్తామని మున్సిపల్ కమిషనర్ ఎంఎం నాయుడు అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, ఉత్సవ కమిటీ సభ్యులు తప్పనిసరిగా 50 మొక్కలు నాటి వాటికి ట్రీగార్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ వివరాలు సమర్పించిన వారికి మాత్రమే మండపాల ఏర్పాటుకు అనుమతి ఇస్తామన్నారు. వినాయక విగ్రహాలు మట్టితో, సహజ రంగులతో తయారు చేసినవి ప్రతిష్ఠించాలని కోరారు. మండప పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు.

కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వం



గాంధీజీ విగ్రహానికి వినతి పత్రమిస్తున్న సీపీఎం నేతలు

సాలూరు: పేదలపై భారం వేసి కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వాలు కొమ్ముకాస్తున్నాయని సీపీఎం డివిజన్ కార్యదర్శి జి. శ్రీనివాస్, నేత కోరాడ ఈశ్వరరావు విమర్శించారు. కేంద్రం వంటగ్యాస్పై రాయితీని ఎత్తివేతకు వ్యతిరేకంగా బుధవారం స్థానిక తహసీల్దార్ ఆఫీసు ఆవరణలో ఉన్న గాంధీజీ విగ్రహానికి సీపీ ఎం నేతలు వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వారు మాట్లాడుతూ, పెట్రోల్, డీజిల్ ఆయిల్ ధరలను నియంత్రించలేని ప్రభుత్వం ప్రస్తుతం వంటగ్యాస్ రాయితీని కూడా ఎత్తివేసేందుకు కుట్రపన్నిందన్నారు. నెలనెలా వంటగ్యాస్ ధరలను పెంచుతూరాయితీ రద్దు చేస్తోందన్నారు.

ఇదేం భోజనం.. :ఎంపీడీవో ఆగ్రహం


కేసలిలో మధ్యాహ్న భోజనం రుచి చూస్తున్న ఎంపీడీవో వెంకటరావు

పాచిపెంట: కేసలి లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో జి.వెంకటరావు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రుచికరంగా లేకపోవడంతోపాటు పొగ వాసన రావడంతో ఉపాధ్యాయులతో తినిపించారు. విద్యార్థులకు గుడ్డు ఉడకపెట్టి ఇస్తే ఎలా తింటారని, కూరగా వండిపెట్టాలని ఆదేశించారు. హాజరు శాతం పెంచాలని సూచించారు. మధ్యాహ్న భోజన నిర్వాహకుల పని తీరు మార్చుకోవాలని హెచ్చరించారు.

వృద్ధులకు అండగా పోలీసులు: సీఐ


మాట్లాడుతున్న సీఐ సంజీవరావు

సాలూరు: వృద్ధులకు పోలీసుశాఖ అండగా ఉంటుందని సీఐ జి. సంజీవరావు అన్నారు. బుధవారం డబ్బివీధి మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో వృద్ధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.అనంతరం సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ యూనియన్ సెక్రటరీ జె. సీతారాం మాట్లాడుతూ వృద్ధులకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. పట్టణ ఎస్ఐలు పి. వారీ, జ్ఞానప్రసాద్, పోలీసులున్నారు.

పథకాల వివరాలు తెలపరా?

- ఏవోపై సభ్యుల ధ్వజం
- వాడీవేడిగా మండల సమావేశం

సాలూరు రూరల్: మండల వ్యవసాయాధికారి వెంకటయ్య పనితీరుపై మండల సభ్యులు ధ్వజమెత్తారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ బోను ఈశ్వరమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా రాయితీపై ట్రాక్టర్లు ఎన్ని వచ్చాయి.. ఎవరెవరికి ఇచ్చారో తెలపాలని ఏవోను తోణాం, మావుడి, జిల్లేడువలస సర్పంచ్లు మువ్వల ఆదియ్య, పీడిక సుదర్శనదొర, సీదరపు అప్పారావు ప్రశ్నించారు. పథకాల వివరాలు తమకు తెలియడం లేదన్నారు. కార్యాలయానికి వెళ్లి అడిగితే చెబుతున్నారన్నారు. పంచాయతీ ప్రధాన కేంద్రంలో పలు కార్యక్రమాలు నిర్వహించి వెళ్లిపోతున్నారన్నారు. మిగిలిన గ్రామాల రైతుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఏవో వెంకటయ్య వీటిపై వివరణ ఇచ్చారు. పాఠశాల ల్లో బోర్లు తీస్తున్నా ఆ విషయం సర్పంచ్లకు తెలియజేయకపోవడమేమిటని తోణాం సర్పంచ్ మువ్వల ఆదియ్య, జిల్లేడువలస సర్పంచ్ సీదరపు అప్పారావు ఎంఈవోను ప్రశ్నించారు. స్వచ్ఛభారత్ పేరిట బోర్లు, మోటార్లు వేస్తున్న కనీసం సర్పంచ్లకు సమాచారమివ్వకపోవడం దారుణమన్నారు. మండలంలో ఎన్ని


ఏవోను ప్రశ్నిస్తున్న సర్పంచ్లు

బోర్లు తీస్తున్నారు? తదితర అంశాలపై వారు ప్రశ్నించారు. వీటిపై ఎంఈవో బవిరెడ్డి గణపతి వివరణనిచ్చారు.ట్రాన్స్కో ఏఈ సమావేశాలకు రాకపోవడం పై కొత్తవలస సర్పంచ్ ఆముజూరు రూపవతి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరెవరికి ఇళ్లు మంజూరు చేశారో ఏ పంచాయతీకి ఎన్ని ఇళ్లు ఇచ్చారో తదితర వివరాలివ్వడం లేదని హౌసింగ్ ఏఈని మావుడి సర్పంచ్ పీడిక సుదర్శనదొర ప్రశ్నించారు. తమ పంచాయతీకి సంబంధించి ఏ విషయం తెలియజేయలేదని అసంతృప్తిని వ్యక్తం చేశారు. హౌసింగ్ ఏఈ సత్యనారాయణ వివరణనిచ్చారు. మండల ప్రత్యేకాధికారి ఎస్కేఎస్ నంద్, ఎంపీడీవో ఉషారాణి వివిధ శాఖల అధికారులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు హాజరయ్యారు.

తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్యం

పాచిపెంట: తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్యమని ఎంపీపీ ఇజ్జాడ సింహాచలమ్మ తెలిపారు. బుధవారం కొటికిపెంటలో తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. సీడీపీవో డి.ఉమాభారతి ఆధ్వర్యంలో సీమంత కార్యక్రమాలు చేశారు. సూపర్వైజర్లు ఎస్.చిట్టెమ్మ, కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రం పరిశీలన

కోన, (సాలూరు రూరల్): మక్కువ మండలం కోనలో అంగన్వాడీ కేంద్రాన్ని బుధవారం ఎంపీడీవో బి. రామారావు పరిశీలించారు. కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. కేంద్రం నిర్వహణ మెరుగ్గా ఉండాలని ఆదేశించారు. చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు


కోనలో అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో రామారావు

పౌష్టికాహారం సక్రమంగా అందించాలన్నారు. తల్లివారోత్సవాలను సక్రమంగా నిర్వహించాలన్నారు. గ్రామంలో ఇళ్ల నిర్మాణం తదితర అంశాలను పలువురు లబ్దిదారులతో చర్చించారు.

జలసిరి బోర్లు పరిశీలన


బోరు పరిశీలిస్తున్న ఏపీవో

శంబర, (సాలూరు రూరల్): మక్కువ మండలం శంబరలో తీళ్ల పోలినాయుడు రైతు పొలంలో వేసిన జలసిరి బోరు పనితీరు పరిశీలించారు. ఉపాధి పథకంలో మంజూరైన ఈ బోరుకు గతంలో రైతులు రూ. 25 వేల చొప్పున డీడీ చెల్లించారు. ఇటీవల పలువురికి బోర్లు ఏర్పాటు చేశారు. కొన్ని చోట్ల మొరాయిస్తున్నట్టు ఫిర్యాదులు రావడంతో ఆయన పరిశీలించారు. ఎస్. పెద్దవలసలో బోర్లను ఆయన పరిశీలించారు.

బార్ కౌన్సిల్ అధ్యక్షుడిగా తీళ్ల

సాలూరు: జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ కౌన్సిల్ అధ్యక్షుడిగా తీళ్ల జగన్నాథరావు బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా తీళ్ల మురళీకృష్ణ, కార్యదర్శిగా వడ్డాది షణ్ముఖ ముత్యాలు, ప్రధాన కార్యదర్శిగా మత్స చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

గ్యాస్ సమాచారం

శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ పరిధిలో గత నెల 25న గ్యాస్ బుక్ చేసుకున్న సాలూరు పట్టణం, శివరాంపురం, రొంపల్లి, బాగువలస, మక్కువ వినియోగదారులకు నేడు గ్యాస్ సరఫరా చేస్తారు.

సినిమాలు

సాలూరు

లక్ష్మి..	గౌతమ్నంద
శ్రీలక్ష్మి..	జయదేవ్
శ్రీరామ ..	దువ్వాడ జగన్నాథం
వెంకటేశ్వర..	వాసుకి
సూర్యమహల్ ...	నిన్నుకోరి

ప్రీ స్కూల్స్‌కి వ్యతిరేకంగా ధర్నా

విజయనగరం టౌన్: విజయనగరం పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాలు విలీనం చేస్తూ ప్రీ స్కూల్స్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ మున్సిపల్ కార్యాలయం వద్ద బుధవారం అంగన్‌వాడీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నా చేశారు. ఈ ధర్నానుద్దేశించి అంగన్‌వాడీ యూనియన్ నాయకులు టీవీ రమణ, బి.పైడిరాజులు మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాల విలీన ప్రక్రియను వెంటనే ఆపాలన్నారు. దీనివల్ల ప్రయోజనం కన్నా, నష్టమే ఎక్కువని చెప్పారు. మూడు అంగన్‌వాడీ కేంద్రాలను ఒకటిగా చేయడం వల్ల విద్యార్థుల సంఖ్య తగ్గుతుందన్నారు. భవిష్యత్‌లో అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులను తగ్గించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఉందని దీన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.



పింగళి వెంకయ్య జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా పింగళి వెంకయ్య జయంతి

దాసన్నపేట: వినాయక్‌నగర్ జొన్నగుడ్డి ప్రాథమిక పాఠశాలలో బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య 140వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్సీమోర్చా అధ్యక్షుడు పాండ్రంకి సంతోష్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారతదేశం శాంతి, సౌభ్రాతృత్వానికి అగ్రగామిగా నిలిచేలా, భిన్నత్వంలో ఏకత్వం ఉట్టిపడేలా జాతీయ జెండాను పింగళి వెంకయ్య రూపొందించారని కొనియాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పింగళి కీలకపాత్ర పోషించారని తెలిపారు. అటువంటి మహనీయుని ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని, ఆయన జీవిత చరిత్రను విద్యార్థులు చదవాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎస్.అచ్చిరెడ్డి, షాంగ్ షకీల్, సత్యవతి, శంకర్, హెచ్‌ఎం భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా వాహనాల పార్కింగ్

విజయనగరం రూరల్: జిల్లా కేంద్రంలోని రవాణాశాఖ కార్యాలయంలో నో పార్కింగ్ బోర్డు వద్దే వాహనచోదకులు ద్విచక్ర వాహనాలు నిలుపుదల చేస్తున్నారు. నాలుగు నెలల కిందట రవాణా శాఖాధికారులు కార్యాలయం ఆవరణలో ఈ బోర్డులు పెట్టారు. వాహనాలను అడ్డదిడ్డంగా ఉంచడం వల్ల కార్యాలయం పనిమీద వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం నుంచి కార్యాలయం వెలుపల వాహనాలు పెట్టేలా చర్యలు చేపడతామని ఇన్‌చార్జి ఆర్టీవో కనకరాజు తెలిపారు.

శిథిలావస్థలో ఎత్తుబ్రిడ్జి రక్షణగోడ

విజయనగరం రూరల్: ద్వారపూడి ఎత్తుబ్రిడ్జి రక్షణగోడ శిథిలావస్థకు చేరింది. నెల రోజుల కిందట గజపతినగరం నుంచి వస్తున్న లారీ రక్షణ గోడను ఢీకొంది. గోడ కొంతమేర కూలిపోయింది. విరిగిన చోట ఎటువంటి గోడ నిర్మాణం చేపట్టలేదు. రాత్రివేళ వాహనచోదకులు బిక్కుబిక్కుమంటూ బ్రిడ్జిపై నుంచి వెళుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఆర్‌అండ్‌బీ అధికారులు రక్షణ గోడను నిర్మించి ప్రమాదాలు అరికట్టాల్సివుంది.

తల్లిపాలు అమృతం

విజయనగరం రూరల్: తల్లి పాలు అమృతంతో సమానమని ఐదవ సెక్టార్ సూపర్‌వైజర్ సుభాషిణి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వీటీ అగ్రహారంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుభాషిణి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన అరగంటలోపే తల్లిపాలు పట్టాలన్నారు. తల్లిపాలలో స్పెక్టమ్ అనే పదార్థం ఉండటం వల్ల శిశువులకు రోగనిరోధక శక్తి లభిస్తుందని చెప్పారు. బాలింతలు ఆరు మాసాల వరకూ బిడ్డకు పాలు ఇవ్వాలన్నారు. తల్లిపాల ఆవశ్యకతపై గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కార్యకర్తలు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

ముంపు సమస్యకు...
పరిష్కారమేదీ?



మున్సిపల్ కార్యాలయం ఎదుట నిలిచిన వరద నీరు

- చినుకుపడితే రహదారులు జలమయం
- పూడుకుపోయిన ప్రధాన కాలువలు
- మొక్కుబడిగా పనులతో అవస్థలు
- దృష్టి సారించని యంత్రాంగం, పాలకవర్గం

విజయనగరం టౌన్: విజయనగరం మున్సిపాలిటీలో ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారానికి యంత్రాంగంతో పాటు పాలకవర్గం ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. కేవలం మొక్కుబడిగానే పనులు చేపట్టి చేతులు దులిపేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. లక్షలు వృథా అవుతున్నాయో తప్ప లక్ష్యం నెరవేరడం లేదు. చినుకుపడితే విజయనగరం మున్సిపల్ కార్యాలయం, షాపింగ్ కాంప్లెక్స్‌తో పాటు ప్రధాన రహదారులు, మార్కెట్‌తో పాటు లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయి.

ముంపులో మున్సిపల్ కార్యాలయం

విజయనగరం పట్టణంలో బుధవారం రెండు గంటల పాటు కురిసిన వర్షానికి మున్సిపల్ కార్యాలయంతో పాటు, షాపింగు కాంప్లెక్స్ వద్ద భారీగా నీరు నిల్వ ఉండిపోయింది. దీంతో అటువైపు రాకపోకలు నిలిచిపోయాయి. అడుగులోతులో నీరు ఉండడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. చేపలు, కూరగాయల మార్కెట్‌లో నీరు నిలిచిపోయింది. దీంతో వ్యాపారులు ఇబ్బందులు పడ్డారు. మున్సిపల్ కార్యాలయం, షాపింగ్ కాంప్లెక్స్‌ల వద్ద ముంపు సమస్య ఏర్పడడానికి ప్రధాన కారణం.. అక్కడ వ్యాపారాలు చేసేవారు వ్యర్థాలన్నీ పెద్ద కాలువల్లో వేసేయడమే. వారానికి ఒకసారైనా ఆ కాలువలను మున్సిపాలిటీ పూడికలు తీస్తే పరిస్థితి కొంతమేరకైనా చక్కదిద్దవచ్చు. ముంపు సమస్య వచ్చినపుడే అధికారులు కాలువల్లో పూడిక తొలగిస్తారు. ఆ తర్వాత పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందించి ముంపు సమస్యకు తాత్కాలికంగా కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



జలమయమైన కూరగాయల మార్కెట్

పట్టణంలోని సాయిబాబా ఆలయం నుంచి న్యూపూర్ణ జంక్షన్ నుంచి మున్సిపల్ కార్యాలయం రోడ్డును, గంటస్తంభం నుంచి పాతబస్టాండ్‌కు వెళ్లే రోడ్డును ఎత్తు చేశారు. దీనివల్ల వర్షంనీరు ఎక్కడికక్కడే నిల్వ ఉండకుండా వెళ్తుతుందని మున్సిపల్ అధికారులు భావించి పనులు చేపట్టిన ఫలితం మాత్రం రాలేదు. సాయిబాబా ఆలయం నుంచి న్యూపూర్ణ థియేటర్‌కు ఆనుకుని మున్సిపల్ కార్యాలయం ముందు నుంచి వచ్చే పెద్ద కాలువల్లోంచి నీరు ఆయా కాలువల సామర్థ్యం కంటే ఎక్కువగా వస్తుంటుంది. ఈ కాలువను వెడల్పు చేసినట్టయితే వర్షం నీరు దిగువకు వెళ్లే అవకాశం ఉంది.

రోడ్డు ఎత్తు చేసినా..

అలాగే గంటస్తంభం నుంచి పాత బస్టాండ్‌కు వచ్చే రోడ్డులోని ప్రధాన కాలువల్లో పూడికతీత ఎప్పటికప్పుడు తీయకపోవడం ముంపునకు ఒక కారణమవుతోంది. అలాగే గంటస్తంభం నుంచి కన్యకాపరమేశ్వరీ ఆలయం వరకూ రోడ్డు విస్తరణ సందర్భంగా కొంత మేర కాలువలు విస్తరించవచ్చునని మున్సిపల్ యంత్రాంగం నిర్ణయించింది. విస్తరణ పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఈ పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయో తెలియని పరిస్థితి.

కళాకారులకు స్ఫూర్తి ప్రదాత బళ్లారి

- రంగస్థల నటుడు శంకరరావు

దాసన్నపేట: రంగస్థల నటులు, కళాకారులకు బళ్లారి రాఘవ స్ఫూర్తి ప్రదాతని నటుడు కురుమెళ్ల శంకరరావు అన్నారు. బళ్లారి రాఘవ జయంతిని పురస్కరించుకుని ఎలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలో పలు స్వచ్ఛంద సంస్థలు బుధవారం శంకరరావును ఘనంగా సత్కరించారు. తొలుత రాఘవ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ 1972లో రంగస్థల ప్రదర్శనలు ఇచ్చారన్నారు. అరణ్యపర్వం నాటకానికి దర్శకత్వం వహించడమే గాకుండా దేశవ్యాప్తంగా 150 సార్లు ప్రదర్శన ఇచ్చారని చెప్పారు. ఉత్తమ దర్శకునిగా పలు అవార్డులు పొందారని చెప్పారు. రంగస్థల కళాకారులను ప్రోత్సాహాన్ని ఇచ్చేలా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఉషోదయా టాకర్స్ క్లబ్ ప్రతినిధులు రూ.500 ఆర్థికసాయాన్ని శంకరరావుకు అందించారు. కార్యక్రమంలో ఎలయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్, ఉషోదయా టాకర్స్ క్లబ్ వ్యవస్థాపకుడు నాలుగెస్సుల రాజు, వాకర్స్‌క్లబ్ గవర్నర్ కింతలి ఎర్నాయుడు, శ్రీరామమూర్తి, ఈపు విజయ్‌కుమార్, ఎస్.ఎస్.నాయుడు, కేవీ రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



శంకరరావును సన్మానిస్తున్న సంస్థ ప్రతినిధులు

సినిమా గైడ్

విజయనగరం

ఆదిత్య	: ఏజెంట్ భైరవ
శ్రీకృష్ణ	: బాహుబలి-2
న్యూపూర్ణ	: గౌతమ్‌నంద
రంజని	: ఫిదా
శివరంజని	: నిన్ను కోరి
హిమగిరి	: గౌతమ్‌నంద
సప్తగిరి	: వైశాఖం
లీలామహల్	: మాయామాల్
ఎన్‌సీఎస్	: వాసుకి

ఎన్‌సీఎస్ ఐనాక్స్

స్క్రీన్-1, స్క్రీన్-2, స్క్రీన్-3

నిన్నుకోరి, శమంతకమణి, జగ్గా జాసూస్, వార్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ఏప్స్, పటేల్‌సార్, గౌతమ్‌నంద

అధికారుల ఫోన్ నంబర్లు

మున్సిపల్ కమిషనర్	9849905791
మున్సిపల్ ఇంజనీరు	9849906481
టౌన్ ప్లానింగ్ అధికారి	9849908119
మున్సిపల్ హెల్త్‌ఆఫీసర్	9849907018
టౌన్ సర్వేయర్	9849906486
మున్సిపల్ మేనేజరు	9849906951
మున్సిపల్ హెల్త్‌ఆఫీసర్	9849907018
మెప్మా పీడీ	9701385770

ఆదివాసీ హక్కులు ఉల్లంఘిస్తున్న ప్రభుత్వం

- గిరిజన ఐక్యవేదిక కన్వీనర్ వెంకటరావు

రింగురోడ్డు: రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ, గిరిజనుల హక్కులను అణచివేస్తోందని గిరిజన ఐక్యవేదిక కన్వీనర్ అలుగు వెంకటరావు తెలిపారు. గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రభుత్వం ఉల్లంఘిస్తోందన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గిరిజన ఐక్యవేదిక సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర మంత్రివర్గంలో గిరిజనులకు సముచిత స్థానం కల్పించలేదన్నారు. జిల్లాలో గిరిజన భవనం, సలహామండలి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పార్వతీపురం యువజన శిక్షణ కేంద్రంలో విద్యార్థినుల పట్ల మేనేజర్ అసభ్యకరంగా ప్రవర్తించారని, ఆయనపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ప్రభుత్వం తరపున ఘనంగా నిర్వహించాలని, అదేరోజు గిరిజన ఉద్యోగులకు సెలవు ప్రకటించాలని కోరారు. గిరిజనులపై ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం విజయవాడలో గిరిజన సంఘాల ప్రతినిధులు, ప్రజలతో ధర్నా నిర్వహిస్తున్నామని చెప్పారు.

ముమ్మరంగా కాలువల్లో పూడికతీత

విజయనగరం టౌన్: విజయనగరం పట్టణంలో బుధవారం భారీ వర్షం కురిసింది. మున్సిపల్ కార్యాలయం ఎదుట మోకాళ్లోతు నీరు నిలిచిపోయింది. కమిషనర్ కనకమహాలక్ష్మి ఆదేశాల మేరకు మున్సిపల్ శానిటరీ సిబ్బంది రంగంలోకి దిగారు. మున్సిపల్ కార్యాలయం మీదుగా వెళ్లే కాలువతో పాటు, గంటస్తంభం నుంచి మున్సిపల్ షాపుల మధ్య నుంచి వచ్చే కాలువలో పూడికలు తీసి నీరు వెళ్లేలా చూశారు.

సమాచారం

గ్యాస్ ఏజెన్సీ ఫోన్ నంబర్లు

సాయి ఏజెన్సీ	08922-234523
ఎన్‌పీఎస్ఏజెన్సీ	08922- 224177, 233578
ఎన్‌వీఆర్ ఏజెన్సీ	08922-225810
శ్రీనివాసా ఏజెన్సీ	08922-224301, 285288

ఆర్టీసీ సమాచారం

విచారణ కేంద్రం	08922 225333
ఫిర్యాదుల విభాగం	7382923726
అడ్వాన్స్ బుకింగ్	08922 234911
టోల్‌ఫ్రీ నంబరు	1800 200 4599

ఎమర్జెన్సీ సర్వీసెస్

పోలీస్	100
ఫైర్	101
ఆపద సమయాల్లో	108
బాలల సంరక్షణ కోసం	1098
కేంద్రాసుపత్రి అంబులెన్స్	08922 272124
ఘోషాసుపత్రి అంబులెన్స్	8008553401

రైతుబజారు ధరలు

కూరగాయలు	కిలో (రూ)
టమోటా (దేశవాళీ)	42-00
టమోటా(హైబ్రిడ్)	40-00
వంకాయలు	27-00
బీరకాయలు	18-00
బెండకాయలు	17-00
కాకర కాయలు	23-00
క్యాబేజీ	18-00
గోరు చిక్కుడు	22-00
దొండకాయలు	27-00
క్యారెట్	28-00
బీట్‌రూట్	25-00
ఉల్లిపాయలు	11-00
బంగాళదుంపలు	13-00
అల్లం	55-00
పచ్చిమిర్చి	45-00
క్యాప్సికమ్	50-00
కీర దోస	20-00

బంగారం ధరలు

24క్యారెట్లు (10 గ్రాములు)	29,200-00
22 క్యారెట్లు	27,400-00
వెండి కిలో	39,900-00

ఆసుపత్రుల సమాచారం

జిల్లా కేంద్రాసుపత్రి	08922-272400
ఘోషాసుపత్రి	08922-223206
ఐఎస్ఐ ఆసుపత్రి	08922-274001
మిమ్స్ ఆసుపత్రి	08922-244390
తిరుమల నర్సింగ్ హోమ్	08922-225850
జ్యోతి నర్సింగ్ హోమ్	08922-225102
కె.శ్రీనివాస్ కంటి ఆసుపత్రి	08922-223637
వికాస్ ఆసుపత్రి	08922-232626
జ్యోతి నర్సింగ్ హోం	08922-225102
జయశ్రీ నర్సింగ్ హోం	08922-277184
వాత్సల్య ఆసుపత్రి	08922-227131
పుష్పగిరి కంటి ఆసుపత్రి	08922-235049
శ్రీనివాసా ట్రామా క్లినిక్	9704013685
ఇండియన్ డెంటల్ క్లినిక్	8885215765
గోరంట్ల దంత వైద్యశాల	9440193330
కృష్ణా నర్సింగ్ హోం	9666277608
పద్మజ ఆసుపత్రి	9346791123
సాయి ఎముకల ఆసుపత్రి	9440193650

పోలీసు అధికారులు

వన్‌టౌన్ సీఐ	9440795914
టూటౌన్ సీఐ	9440795923
విజయనగరంరూరల్ సీఐ	9440795937
వన్‌టౌన్ ఎస్ఐ-1	9440795921
వన్‌టౌన్ ఎస్ఐ-2	9885860461
టూటౌన్ ఎస్ఐ-1	9440795916
టూటౌన్ ఎస్ఐ-2	9989869420
రూరల్ ఎస్ఐ	9440795917
ట్రాఫిక్ ఎస్ఐ	9440904737
ట్రాఫిక్ ఎస్ఐ	9491404508
ట్రాఫిక్ ఎస్ఐ	7386988155
ఉమెన్ పీఎస్ ఎస్ఐ	9642998834

ప్రమాదకరంగా హోర్డింగులు

- ఇష్టారాజ్యంగా ఏర్పాటు
- వర్షానికి నేలకూలిన బోర్డులు
- విద్యుత్ సరఫరాకు అంతరాయం

విజయనగరం టౌన్: విజయనగరం పట్టణంలో హోర్డింగ్‌లు ప్రమాదకరంగా మారాయి. అధికారుల అనుమతులేకుండా వీటిని ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేస్తున్నారు. ఈదురుగాలులు, వర్షాలకు ఈ బోర్డులు నేలకూలుతూ ప్రమాదకరంగా మారుతున్నాయి. వీటిపై మున్సిపల్ అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. బుధవారం విజయనగరం పట్టణంలో కురిసిన భారీ వర్షానికి పలుచోట్ల హోర్డింగ్‌లు నేలకూలాయి. వీటీ అగ్రహారం వద్ద భారీ హోర్డింగ్ 33 కేవీ విద్యుత్ లైన్లపై తెగి పడింది. దీంతో పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. విషయం తెలుసుకున్న విద్యుత్ అధికారులు వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. హోర్డింగులు పెట్టిన నివాసానికి వెళ్లి వాటిని పెట్టేందుకు అధికారుల అనుమతిపై ఆరా తీశారు. దీనిపై టౌన్ ప్లానింగ్ అధికారులకు అడిగి సమాచారం తెలుసుకోవాలని విద్యుత్ శాఖ ఏడీఈ త్రినాథరావు సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా తోటపాలెం ప్రాంతంలో 11కేవీ విద్యుత్ వైర్లు గాలులకు కలిసిపోయిన కారణంగా అక్కడ విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో తోటపాలెంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఇక కొత్తపేట, ఫూల్‌బాగ్ రోడ్డులోనూ పలువైర్లపై ఫ్లెక్సీలు పడడం, వైర్లు కలిసిపోవడంతో ఆ ప్రాంతంలో కూడా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఇక నైనా మున్సిపల్ అధికారులు స్పందించి అనుమతులేకుండా ఏర్పాటు చేసిన హోర్డింగ్‌లపై దృష్టిసారించాల్సివుంది.



వీటీ అగ్రహారంలో వైర్లపై పడిన ఫ్లెక్సీ

వృద్ధులను ఆదరించండి

- ఏటికే వెలుగు వృద్ధాశ్రమం నిర్వాహకుడు ఖలీల్‌బాబు


వృద్ధులతో మాట్లాడుతున్న సీఐ నరసింహమూర్తి

విజయనగరం(ఆంధ్రజ్యోతి): వృద్ధులకు ఆసరాగా ఉండి ఆదరించాలని ఏటికే వెలుగు వృద్ధాశ్రమం నిర్వాహకుడు ఎండీ ఖలీలుల్లా షరీఫ్ (ఖలీల్‌బాబు) అన్నారు. బుధవారం బాబామెట్టలోని వెలుగు వృద్ధాశ్రమంలో ఏర్పాటు చేసిన వృద్ధమిత్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు వృద్ధులైన తర్వాత అక్కున చేర్చకుండా అనాథల్లా వదిలివేయడం దారుణమన్నారు. వారి సంక్షేమం కోసం వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. కంటికి రెప్పలా చూడాల్సిన వారిని రోడ్డున పడేయడం దారుణమని తెలిపారు. టూటౌన్ సీఐ నరసింహమూర్తి మాట్లాడుతూ వృద్ధుల పట్ల గౌరవ భావం కలిగివుండాలన్నారు. వృద్ధులపై దాడులకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. వృద్ధుల అనుభవాలను పిల్లలు తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమంలోని 70మంది వృద్ధులు, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.


వైద్య సేవలు అందిస్తున్న సాయి ఆసుపత్రి వైద్యులు

39వ వార్డులో వైద్య శిబిరం

విజయనగరం టౌన్: సాయి ఎముకల ఆసుపత్రి ఆధ్వర్యంలో 39వ వార్డులో బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరాన్ని వార్డు కౌన్సిలర్ కెల్ల వరలక్ష్మి ప్రారంభించారు. శిబిరంలో పెద్ద ఎత్తున రోగులకు వైద్యసేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకుడు కెల్ల సూరిబాబు, స్వచ్ఛంద సేవా సంఘ సభ్యులు, సాయి ఎముకల ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డుపైనే డెబ్రిస్

విజయనగరం టౌన్: విజయనగరం పట్టణంలో రోడ్లపై ఎక్కడ పడితే అక్కడే డెబ్రిస్ ను వేసేస్తున్నారు. విజయనగరం పట్టణంలోని ప్రధానరోడ్ల విస్తరణ ప్రక్రియ జరుగుతుండడంతో ఆక్రమణల తొలగింపు పర్వం కొనసాగుతుంది. దీనివల్ల ఎక్కడిపడితే అక్కడ భవన వ్యర్థాలు ఉండిపోతున్నాయి. ముఖ్యంగా కోట జంక్షన్ నుంచి మూడు లాంతర్లు జంక్షన్, అంబటి సత్తర్వు జంక్షన్ నుంచి కొత్తపేట నీళ్లట్యాంకు జంక్షన్, దాసన్నపేట రింగురోడ్డు నుంచి కొత్తపేట నీళ్లట్యాంకు వరకూ ఇలా పలు రోడ్లపై డెబ్రిస్ ఉండడం వల్ల రాత్రి వేళ వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. బుధవారం కురిసిన వర్షం కారణంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఈ భవన వ్యర్థాలు వల్ల ఆయా ప్రాంతాలు బురదమయంగా మారాయి. ఆయా రోడ్లపై ప్రయాణం నరకయాతనగా మారింది. పాదచారులు సైతం ఇబ్బందులు పడ్డారు.

7న రామతీర్థం ఆలయం మూసివేత

నెల్లిమర్ల: పాక్షిక చంద్రగ్రహణం సంభవించనున్న దృష్ట్యా ఈనెల 7వతేదీ సోమవారం రామతీర్థంలోని రామ స్వామి వారి ఆలయాన్ని మూసివేయనున్నట్టు దేవస్థానం ఇన్‌చార్జి ఈవో ప్రసాద్ బుధవారం తెలిపారు. ఆరోజు మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఆలయం మూసివేసి ఉంటుందని, 8న మహా సంప్రోక్షణ అనంతరం ఉదయం పది గంటలకు దేవస్థానం తిరిగి తెరుస్తామన్నారు.

తల్లిదండ్రులకు అవగాహన కల్పించండి

రామభద్రపేట(భోగాపురం): విద్యార్థులను నిరంతరం పాఠశాలకు పంపించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఎంఈవో ఎం.రమణమూర్తి అన్నారు. రామచంద్రపేట ప్రాథమిక పాఠశాలను ఆయన బుధవారం పరిశీలించారు. విద్యార్థులు గైర్హాజరైతే ఎందుకు హాజరుకాలేకపోయారో తెలుసుకోవాలన్నారు. రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం సక్రమంగా నిర్వహించాలన్నారు.

జీవామృతంతో వరికి మేలు

- వ్యవసాయాధికారి శిరీష

వేపాడ: మండలంలోని కుమ్మపల్లి, వీలుపర్తి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రైతులకు మన, ద్రవ జీవామృతం తయారీ, వినియోగంపై అవగాహన కల్పించారు. వ్యవసాయాధికారి శిరీష మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో చేనుకు ఎక్కువ సత్తువనిచ్చే ఎరువును తయారు చేసుకోవచ్చునన్నారు. ఆరోగ్యకరమైన అధికదిగుబడిని సాధించవచ్చునని చెప్పారు. జీవామృతం తయారీకి 10 కేజీల దేశవాళీ ఆవుపేడ, 10 లీటర్ల ఆవుమూత్రం, 2 కేజీల పప్పు దినుసుల పిండి, 2 కేజీల బెల్లం, గుప్పెడు పుట్టమట్టి, 200లీటర్ల నారు అవసరముంటుందన్నారు. జీవామృతం చేనుకు మంచి గత్తంగా ఉపయోగపడుతుందని చెప్పారు. దీన్ని పంట్లతోటలలో మొక్కల మొదళ్ల వద్ద తగినంత వేసుకుంటే ఎదుగుదలకు ఉపకరిస్తుందన్నారు. నీటి ఎద్దడి వల్ల ఎండిపోతున్న వరినారును కాపాడుకునేందుకు జీవామృతంను పిచికారీ చేసి కాపాడుకోవచ్చునని చెప్పారు. రైతులు వ్యవసాయశాఖ సిబ్బంది సూచనలు, సలహాలు పాటించాలని కోరారు.


కుమ్మపల్లిలో జీవామృతం పంటకు స్ప్రేచేస్తున్న రైతు

పశువుల అక్రమ రవాణాను అరికట్టండి

పూసపాటిరేగ: పశువుల అక్రమ రవాణాను అరికట్టాలని జంతు సంరక్షణ కమిటీ రాష్ట్ర, జిల్లా ఉపాధ్యక్షుడు లోగీశ రామకృష్ణ అధికారులను కోరారు. ఎంపీడీవో కార్యాలయంలో తహసీల్దార్ ఎర్నాయుడు అధ్యక్షతన బుధవారం జంతు సంరక్షణ కమిటీ సమావేశమయింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మండలంలో సంతల నుంచి అనుమతి లేకుండా పశువులు తరలిపోతున్నాయన్నారు. అయినప్పటికీ పోలీసు, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. నిబంధనలు దాటి పశు రవాణా చేస్తే ఉపేక్షించమని తహసీల్దార్ ఎర్నాయుడు అన్నారు. జంతు సంరక్షణ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. అనంతరం జంతు సంరక్షణపై అవగాహన కల్పించే కరపత్రాలు విడుదల చేశారు. ఇన్‌చార్జి ఎంపీడీవో నారాయణరావు, ఎస్ఐ కళాధర్, పశువైద్యాధికారి శ్రీకాంత్ తదితరులున్నారు.

వాటర్ క్యాన్ల వితరణ

నెల్లిమర్ల: మొయిద ఉన్నత పాఠశాలకు ఏఎన్ఎం రమణమ్మ,జీవన్‌కుమార్ ఐదు మినరల్ వాటర్ క్యాన్లను వితరణగా అందజేశారు. బుధవారం ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావుకు వీటిని అందజేసి విద్యార్థులకు సురక్షిత నీటిని అందించే విధంగా చూడాలన్నారు. సర్పంచ్ అట్టాడ కృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు సంచాన సూరిబాబు, పాఠశాల పర్యవేక్షక కమిటీ చైర్మన్ గోవిందరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్



పట్టుబడిన ట్రాక్టర్లు

గజపతినగరం రూరల్: సీతారామపురంలోని చంపావతి వంతెన నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్నట్లు ఎనిమిది ట్రాక్టర్లను మంగళవారం అర్ధరాత్రి స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్ఐ పి. వరప్రసాద్ తెలిపారు. ఈ దాడుల్లో ఎల్. ఆదినారాయణ, ది. కె. నాయుడు, గవర శ్రీను, నడుపూరి ఈశ్వరరావు, యరగాన శ్రీరాం, కె. రాము, యరగాన శ్రీనివాసరావు, పి. బూషణరావులకు చెందిన ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.

02జిపిఎం21:పోటోరైటప్ స్దాదీనం చేసుకున్న ఇసుకట్రాక్టర్లు

చైనా వస్తువులు బహిష్కరించండి



కరపత్రాలు విడుదల చేస్తున్న జాగరణ మంచ్ ప్రతినిధులు

గజపతినగరం రూరల్: దేశ రక్షణార్థం చైనా వస్తువులు బహిష్కరించాలని స్వదేశీ జాగరణ మంచ్ నియోజక వర్గ నాయకులు చల్లా రాము పిలునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని ఎస్‌బీఐ ఎదుట చైనా వస్తువుల విక్రయాలకు వ్యతిరేకంగా ముద్రించిన కరపత్రాలను విడుదలచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారులు, ప్రజలు చైనా వస్తువుల అమ్మకాలు కానీ, కొనుగోలు చేయరాదన్నారు. దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. చైనా వస్తువులు బహిష్కరించి స్వదేశీ వస్తువులు కొనుగోలు చేయడంతో దేశాభివృద్ధితోపాటు నిరుద్యోగ సమస్య తీరుతుందన్నారు. కార్యక్రమంలో యు.ఎస్.ఎస్. వర్మ, ప్రకాశరావు, సాయిరాం పాల్గొన్నారు.

కాలేయ సమస్యలపై మెడికల్ క్యాంపు



రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

గజపతినగరం రూరల్: లీవర్ సంబంధిత సమస్యలపై అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను ప్రతి నెలా మొదటి బుధవారం నిర్వహిస్తున్నట్లు విజయనగరంలోని చేతన గ్యాస్ట్రో అండ్ లివర్ ఆసుపత్రి వైద్య నిపుణుడు ఐ.నరేష్ కుమార్ అన్నారు. స్థానిక లయన్స్‌క్లబ్, శ్రీనివాస ఆసుపత్రి సంయుక్తంగా బుధవారం శ్రీనివాస ఆసుపత్రి ఆవరణలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. కొంతమంది రోగులకు సుమారు 12వేల రూపాయల ఖర్చయ్యే వైద్య పరీక్షలు, మందులను ఈ శిబిరాల ద్వారా ఉచితంగా రోగులకు అందిస్తున్నట్లు నరేష్ తెలిపారు. వైద్యులు బి. యస్. ఆర్ మూర్తి, నాగనరేంద్ర, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జి. జగదీష్ పాల్గొన్నారు.

జాప్యంలేకుండా మరుగుదొడ్ల బిల్లులు



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీడీవో కృష్ణవేణి

మరుపల్లి, (గజపతినగరంరూరల్): వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు చెల్లించాలని ఎంపీడీవో కృష్ణవేణి అన్నారు. బుధవారం మరుపల్లి, మదుపాడ గ్రామాల్లో ఆమె మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె గ్రామంలో ఇంతవరకు నిర్మాణాలు చేపట్టిన మరుగుదొడ్లకు సంబంధించి బిల్లులు ఎంతమందికి రావల్సి ఉందని ఆరా తీశారు.

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



బ్యాగులు పంపిణీ చేస్తున్న ఎస్ఐ భాస్కరరావు

మెంటాడ : ఆంద్ర ఆశ్రమ గిరిజన పాఠశాలలో బుధవారం ఆంద్ర ఎస్ఐ భాస్కరరావు విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులంతా బాగా చదివి వృద్ధిలోకి రావాలన్నారు. పాఠశాలను దత్తత తీసుకున్నట్లు చెప్పారు. విద్యార్థులకు విద్య, దస్తులు, ఆరోగ్యం తదితర అంశాలపై తన వంతుగా సహకరిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సంధ్యారాణి ,పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

ఫలితమివ్వని 'బడిబాట'

● ఏకోపాధ్యాయ పాఠశాలల్లో పెరగని విద్యార్థుల సంఖ్య
● పిల్లలను చేర్పించడంలో ఉపాధ్యాయుల విఫలం



తిమిటేరు పాఠశాలలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు

దత్తిరాజేరు: ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిద్దాలన్న ప్రభుత్వ ఆశయం నెరవేడంలేదు. పాఠశాలలు పునః ప్రారంభం నుంచి విద్యార్థులను బడిబాట పట్టించుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఆ దిశలో కొందరు ఉపాధ్యాయులు విఫలం అయ్యారని తెలుస్తోంది. ఇందుకు నిదర్శనంగా ఏకోపాధ్యాయ పాఠశాలలు నిలుస్తాయి. ఇటీవల 'ఆంధ్రజ్యోతి' మండలంలోని ఏకోపాధ్యాయ పాఠశాలలను పరిశీలించింది. పాఠశాలల్లో విద్యార్థులకు తగినంత మంది ఉపాధ్యాయులుఉన్నారు. మరికొన్నిచోట్ల విద్యార్థుల సంఖ్య తక్కువగా కనిపించింది. అలాగే, ఉపాధ్యాయుల సకాలంలో హాజరుకాకపోవడం తదితర అంశాలు చోటుచేసుకుంటున్నాయి. మండలంలో 35 పంచాయతీల్లో 48 ప్రాథమిక పాఠశాలలున్నాయి. అందులో మజ్జిపేట, ముద్దానపేట, చినవంగర, పాపాయ్యవలస, దత్తివెంకటాపురం, బోజరాజుపురం, పెదమానాపురం బీసా కాలనీ, లింగరాజుపురం, తిమిటేరు. వింధ్యవాసి, దత్తి ఎస్సీ కాలనీలలోని పాఠశాలల్లో ఏకోపాధ్యాయులు ఉన్నారు. వీటిలో మొత్తంలో 132 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. సోమవారం పెదమానాపురం బీసీ కాలనీలో నలుగురు విద్యార్థులు మాత్రమే హాజరయ్యారు. ఉదయం 9.30గంటలకు సమయంలో ఉన్న ఒక్క ఉపాధ్యాయుడు రాలేదు, చినవంగరలో నలుగురు విద్యార్థులు ఉన్నారు. ఉపాధ్యాయుడు హాజరుకాలేదు.



చినవంగర ఏకోపాధ్యాయ పాఠశాలలో బోధన

తిమిటేరులో ముగ్గురు విద్యార్థులతో ఉపాధ్యాయురాలు పాఠాలు బోధిస్తున్నారు. ఇక్కడ కొత్తగా నిర్మించిన మరుగుదొడ్లు సరైన నిర్వహణలేక కంపు కొడుతున్నాయి.

ఉపాధ్యాయులపై బదిలీల ప్రభావం

- ఎంఈవో వెంకటరమణ, దత్తిరాజేరు

బడిబాట కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అవగాహన కల్పించాం. సోమవారం పెదమానాపురం, చి నవంగర ఉపాధ్యాయులు బదిలీల కౌన్సెలింగ్‌కు వెళ్లారు. పెదమానాపురం బీసీ కాలనీకీ స్కూల్‌కు సీఆర్పీ విధుల విడుదలకు ప్రతిపాదించారు. బదిలీల ప్రక్రియ కావడంతో కొంతమంది తక్కువగా ఉన్నారు.

మరుగుదొడ్లు పూర్తికాకుంటే చర్యలు

● ప్రత్యేక అధికారి ఆశాదేవి



మాట్లాడుతున్న ఆశాదేవి

గజపతినగరం రూరల్: ఓడీఎఫ్ గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు ఈనెల 15వ తేదీలోగా పూర్తి చేయకుంటే చర్యలు తప్పవని మండల ప్రత్యేక అధికారి ఆషాదేవి అన్నారు. బుధ వారం ఎంపీడీవో కార్యాలయంలో మండల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం లక్ష్యాలను అధిగమించే దిశగా అధికారుల చర్యలు తీసుకోవాలన్నారు. పనులను వేగవంతం చేసి బిల్లులు సకాలంలో అందించాలని కోరారు. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగు పరచాలని ఆదేశించారు. వ్యాధులు ప్రబల కుండా గ్రామాల్లో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండా చూడాలని ఆయాశాఖ అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణవేణి, ఈవోపీఆర్డీ జనార్దనరావు పాల్గొన్నారు.

వరినాట్లపై శిక్షణ

మెంటాడ: కొంపంగిలో సర్పంచ్ సారిక సురేష్, మహంతి రాము పొలంలో వరుసలలో వరినాట్లు వేయించారు. నాట్లు వేయడంపై రైతు మహిళా కూలీలకు శిక్షణ ఇచ్చి అవగాహన మండల వ్యవసాయాధికారి ఎల్.రాజశేఖర్ కల్పించారు. వరినారును కొనలు తుంచి నాటినట్టయితే కాండం తొలిచే పురుగును గుడ్డు దశలో అరికట్టవచ్చన్నారు. ి బడేవలసలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఏఈవో సౌజన్య, ఎంపీఈవో శ్రీకాంత్, పలువురు రైతులు పాల్గొన్నారు.

కౌలురైతులపై శీతకన్ను



తహసీల్దార్‌కు అర్జీ ఇస్తున్నరైతులు

మక్కువ, (సాలూరు రూరల్): కౌలు రైతుల సమస్యలపై ప్రభుత్వం శీతకన్ను వేస్తోందని సంఘం జిల్లా అధ్యక్షుడు కొల్లి గంగునాయుడు అన్నారు. బుధవారం ఆయన ఆధ్వర్యంలో కౌలు రైతులు మక్కువ తహసీల్దార్ రామారావుకు వినతిపత్రమిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో 27 వేల మందికిపైగా వరకు కౌలు రైతులున్నారన్నారు. వారందరికి రుణ అర్హత కార్డులు మంజూరు చేయలేదన్నారు. మక్కువ మండలంలోనే మూడు వేల మంది వరకు కౌలురైతులున్నారన్నారు. దీంతో బ్యాంకుల్లో రుణాలందక వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారన్నారు. రుణమాఫీ వర్తించలేదన్నారు.

బిడ్డకు తల్లి పాలు శ్రేయస్కరం

● ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విద్యావతి




బొండపల్లిలో ర్యాలీ చేస్తున్న అంగన్‌వాడీలు, మాట్లాడుతున్న సూపర్ వైజర్ విద్యావతి

మదుపాడ, (గజపతినగరం రూరల్): తల్లి పాలు శిశువుకు ఎంతో శ్రేయస్కరమని అంగన్‌వాడీ ప్రాజెక్టు సూపర్ వైజర్ ఎస్. విద్యావతి అన్నారు. బుధవారం మండలంలోని మదుపాడలో ప్రపంచతల్లి పాలవారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. తల్లి పాలతో బిడ్డలకు రోగ నిరోధక శక్తి పెరుగుతోందన్నారు. బిడ్డ ఆరోగ్యంగా ఉం డాలంటే రెండేళ్ల వరకు అందించాలన్నారు. విద్యావంతులు తల్లి పాలతో కలిగే ప్రయోజనాలు వివరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ లెంకబంగారునాయుడు, గ్రామ సర్పంచ్ కడగల బంగారునాయుడు పాల్గొన్నారు.

బొండపల్లి: తల్లిపాలతో శిశువులో రోగనిరోధక శక్తి పెంపొందుతుందని జడ్పీటీసీ బండారు బాలాజీ అన్నారు. బుధవారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి పాలులో అన్ని రకాల పోషక విలువలు సమపాళ్లలో ఉంటాయన్నారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జి. గాయత్రిదేవి ఆధ్వర్యంలో వీధుల్లో తల్లిపాలు ప్రాముఖ్యత తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. గొట్లాంలో సర్పంచ్ మీసాల సరోజిని ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆత్మ కమిటీ అధ్యక్షుడు కోరాడకృష తల్లి పాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జె. సూర్యనారాయణమ్మ, సర్పంచ్ వర్రి సత్యవేణి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.